# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవై రెండవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 22

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة


అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

22

بسم اللہ الرحمن الرحیم

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# ఇరవైరెండవ భాగం - వమయ్యఖ్నుత్

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878

ప్రకాశకులు:

## ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు


Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

**22**

بسم الله الرحمن الرحيم

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఇరవైరెండవ భాగం - వమయ్యఖ్నుత్

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878



ప్రకాశకులు:

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

## 31-35 వాక్యాల అనువాదం:

31 మీలో ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతారో, సత్కార్యాలు చేస్తారో, ఆమెకు మేము రెట్టింపు ప్రతిఫలం ఇస్తాము. మేము ఆమెకు గౌరవప్రదమైన ఉపాధిని సిద్ధపరచి ఉంచాము. 32. ఓ ప్రవక్త భార్యలారా! మీరు సాధారణ స్త్రీల వంటి వారుకారు. మీరు అల్లాహ్‌కు భయపడేవారు అయితే, చిన్నస్వరంతో మాట్లాడకండి, ఎందుకంటే దురుద్దేశం గల వ్యక్తి ఎవడైనా వ్యామోహపడవచ్చు. కాబట్టి స్పష్టంగా, సూటిగా మాట్లాడండి. 33. ఇళ్ళల్లోనే ఉండిపోండి. అజ్ఞానకాలంలో మాదిరిగా అలంకరణను ప్రదర్శిస్తూ విచ్చలవిడిగా తిరగకండి. నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి. అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. దైవప్రవక్త కుటుంబం వారైన మీ నుండి కల్మషాన్ని తొలగించాలని, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలని అల్లాహ్ కోరుతున్నాడు. 34. మీ ఇళ్ళల్లో వినిపించబడే అల్లాహ్ వాక్యాలనూ, వివేకంతో కూడుకున్న విషయాలనూ జ్ఞాపకముంచుకోండి. నిస్సందేహంగా అల్లాహ్ అత్యంత సూక్ష్మజ్ఞాని, అన్నీ తెలిసినవాడు. 35. నిశ్చయంగా ముస్లిములూ, విశ్వాసులూ, విధేయులూ, నిజాయితీపరులూ, సహనశీలురూ, అల్లాహ్ ముందు వినమ్రులయ్యేవారూ, దానధర్మాలు చేసేవారూ, ఉపవాసం ఉండేవారూ, తమ మర్మాంగాలను కాపాడుకునేవారూ, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించేవారూ, అయిన స్త్రీ పురుషుల కొరకు అల్లాహ్ క్షమాభిక్షను, గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు.

وَمَنْ يَّقْنُتْ ٢٢ ٥٨٧ الاحزاب ٣٣

وَمَنْ يَّقْنُتْ مِنْكُنَّ لِلّٰهِ وَرَسُوْلِهٖ وَتَعْمَلْ صَالِحًا
نُّؤْتِهَآ اَجْرَهَا مَرَّتَيْنِ ۙ وَاَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيْمًا ۝
يٰنِسَآءَ النَّبِيِّ لَسْتُنَّ كَاَحَدٍ مِّنَ النِّسَآءِ اِنِ اتَّقَيْتُنَّ
فَلَا تَخْضَعْنَ بِالْقَوْلِ فَيَطْمَعَ الَّذِيْ فِيْ قَلْبِهٖ
مَرَضٌ وَّقُلْنَ قَوْلًا مَّعْرُوْفًا ۝ وَقَرْنَ فِيْ بُيُوْتِكُنَّ
وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ الْجَاهِلِيَّةِ الْاُوْلٰى وَاَقِمْنَ الصَّلٰوةَ
وَاٰتِيْنَ الزَّكٰوةَ وَاَطِعْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ اِنَّمَا يُرِيْدُ
اللّٰهُ لِيُذْهِبَ عَنْكُمُ الرِّجْسَ اَهْلَ الْبَيْتِ وَيُطَهِّرَكُمْ
تَطْهِيْرًا ۝ وَاذْكُرْنَ مَا يُتْلٰى فِيْ بُيُوْتِكُنَّ مِنْ
اٰيٰتِ اللّٰهِ وَالْحِكْمَةِ ؕ اِنَّ اللّٰهَ كَانَ لَطِيْفًا خَبِيْرًا ۝
اِنَّ الْمُسْلِمِيْنَ وَالْمُسْلِمٰتِ وَالْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ
وَالْقٰنِتِيْنَ وَالْقٰنِتٰتِ وَالصّٰدِقِيْنَ وَالصّٰدِقٰتِ وَ
الصّٰبِرِيْنَ وَالصّٰبِرٰتِ وَالْخٰشِعِيْنَ وَالْخٰشِعٰتِ وَ
الْمُتَصَدِّقِيْنَ وَالْمُتَصَدِّقٰتِ وَالصَّآئِمِيْنَ وَالصّٰٓئِمٰتِ وَ
الْحٰفِظِيْنَ فُرُوْجَهُمْ وَالْحٰفِظٰتِ وَالذّٰكِرِيْنَ اللّٰهَ كَثِيْرًا
وَّالذّٰكِرٰتِ اَعَدَّ اللّٰهُ لَهُمْ مَّغْفِرَةً وَّاَجْرًا عَظِيْمًا ۝

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో విశ్వాసులు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపాలని గుచ్చి చెప్పడం జరిగింది. ఈ వాక్యాల్లో ప్రవక్త (స) సతీమణులు, ఇతర విశ్వాస స్త్రీలు అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపాలని గుచ్చి చెప్పడం జరిగింది. కపటాచారులకు చెందిన స్త్రీ, పురుషుల కుట్రలకు గురికారాదని హెచ్చరిస్తూ వారు ఇహలోక వాంఛలు కలిగి ఉన్నవారని తీర్మానించడం జరిగింది. ప్రవక్త (స) పరలోకాన్ని ఇహలోకంపై ప్రాధాన్యత ఇచ్చినట్లు, ప్రవక్త (స) సతీమణులు కూడా పరలోకాన్ని ఇహలోకంపై ప్రాధాన్యత ఇవ్వాలి మరియు దాన్ని గురించి ప్రచారం చేయాలి.

**31-35 వాక్యాల వ్యాఖ్యానం:** 31. ప్రవక్త (స) సతీమణులు గొప్ప ఉన్నత స్థానం గలిగి ఉన్నారు. అందువల్ల వారు పాపం చేస్తే రెట్టింపు శిక్ష విధించినట్లు సత్కార్యాల్లోనూ వారికి రెట్టింపు పుణ్యం లభిస్తుంది. 30వ వాక్యంలో వ్యభిచారాన్ని గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యంలో ఆదేశాలు ఇవ్వబడ్డాయి. మాట్లాడినప్పుడు శబ్దం మధురంగా, ఆకర్షణీయంగా ఉండరాదు. అవసరానికి మించి మాట్లాడకూడదు. మరీ చిన్న శబ్దంతో మాట్లాడరాదు. వినేవాళ్ళు రహస్యాలు అనుకుంటారు. మరీ అంత ఎలుగెత్తి కూడా కాదు.

వాక్యంలో ప్రవక్త (స) సతీమణులను ఉద్దేశించడం జరిగింది. ఎందుకంటే ప్రవక్త (స) ఇంటి నుండి సంస్కరణోద్యమం ప్రారంభించాలని. అంతేకాక ప్రవక్త (స) అనుచరులు సమస్యలు, సందేహాలు తెలుసుకునేందుకు ప్రవక్త (స) ఇంటికి వచ్చేవారు. అంటే ఈ ఆదేశం కూడా అందరికీ వర్తిస్తుంది.

ఈ వాక్యం ద్వారా స్త్రీ అసలు స్థానం ఆమె గృహమే అని విశదమవుతుంది. అందువల్లే జిహాద్, సామూహిక నమాజ్ ఆమెపై తప్పనిసరి కాదు. పురుషునితో సమానంగా స్త్రీని నడిపించటానికి ప్రకృతి వ్యతిరేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరైన విధానం ఏమిటంటే స్త్రీల పట్ల హీనంగా, చులకనగా ప్రవర్తించరాదు. పరపురుషుల ముందు తమ అందచందాలను ప్రదర్శించరాదు. దీన్ని అల్లాహ్ (త) అజ్ఞానకాలపు ఆచారంగా వర్ణించడం జరిగింది. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

ఇంటి నుండి బయటికి వెళ్ళే నియమాలు సూచించడం జరిగింది. బయటకు వెళ్ళే అవసరం కలిగితే అలంకరించుకొని లేదా అలంకరణను ప్రదర్శిస్తూ ముఖం, భుజాలు, వృక్షస్థలాలు మొదలైన వాటిని ప్రదర్శిస్తూ ప్రజలను తమ వైపు ఆహ్వానిస్తూ బయటకు వెళ్ళరాదు. మామూలు దుస్తులు ధరించి సువాసన పరిమళాలు పులుముకోకుండా దుప్పట్లు కప్పుకొని బయటకు వెళ్ళాలి. తబర్రుజ్ అంటే తమ అలంకరణలను ప్రదర్శిస్తూ తిరగటం అని అర్థం. ఇస్లాం దీన్ని ఇస్లాంకు కంటే ముందు ఉండే అజ్ఞానంగా గుర్తించింది. ఇస్లాంకి దీనితో ఎటువంటి సంబంధం లేదు. దీనికి ఎంత మంచి పేరు పెట్టుకున్నా చెడు చెడే అవుతుంది. చెడు మంచిగా మారదు. (అహ్‌సనుల్ బయాన్)

అదే విధంగా నమాజును స్థాపించమని, అంటే నమాజును దాని నియమనిబంధనలను దృష్టిలో ఉంచుకొని, వినయవిధేయతలతో దాన్నిసరైన సమయాల్లో స్థాపించాలి. అల్లాహ్ (త) ధన సంపదలు ప్రసాదిస్తే జకాత్ చెల్లించండి. అదే విధంగా అల్లాహ్, ఆయన ప్రవక్తల ఆదేశాలను, నిషిద్ధాలను దృష్టిలో ఉంచుకోవాలి. అంటే దీని ఉద్దేశం కేవలం మిమ్మల్ని పాపాలకు దూరంగా ఉంచడమే. మిమ్మల్ని అన్ని విధాలా పరిశుద్ధపరచటమే మా లక్ష్యం.

ప్రవక్త (స) భార్యలు అహ్లెబైత్‌కి చెందినవారని ఈ వాక్యం సూచిస్తుంది. ఆయిషహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఒక రోజు ఉదయం నల్లవెంట్రుకలతో చేయబడిన ఒక కంబలి కప్పుకొని బయలుదేరారు. హసన్ వచ్చారు. ప్రవక్త (స) వారిని అందులో చేర్చుకున్నారు. ఆ తరువాత హుసైన్ వచ్చారు. వారిని కూడా ప్రవక్త (స) అందులోకి చేర్చుకున్నారు. ఫాతిమ (ర) వచ్చారు. వారినీ చేర్చుకున్నారు. అలీ వచ్చారు. ప్రవక్త (స) వారినీ చేర్చుకున్నారు. ఇంకా ఇలా అన్నారు; "ఓ అహ్లెబైత్ అల్లాహ్ (త) మీ నుండి అపరిశుద్ధాన్ని దూరం చేయగోరుతున్నారు. మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచగోరుతున్నాడు."

ఈ హదీసు ద్వారా ఈ నలుగురు ప్రవక్త (స) కుటుంబానికి చెందినవారని, ఇంకా వారు నలుగురు మాత్రమే అహ్లెబైత్ ఎంతమాత్రం కారని తెలుస్తుంది. అందువల్ల ఈ అభిప్రాయమే సరైనది. అదే విధంగా ప్రవక్త (స) భార్యామణులు అహ్లెబైత్ అని ఖుర్‌ఆన్‌లో సాక్ష్యాధారాలు ఉన్నాయి. హాఫిజ్ ఇబ్నె కసీర్ అభిప్రాయమూ ఇదే. ఇంకా దీని అవతరణకు కారణం కూడా వారే. (తైసీరుర్రహ్మాన్)

ఒకసారి ఉమ్మె సల్మా ప్రవక్త (స)ను ఖుర్‌ఆన్‌లో పురుషుల్లా మా గురించి కూడా ఎందుకు ప్రస్తావించబడదు అని ప్రశ్నించారు. ఒకసారి నేను మా ఇంట్లో కూర్చొని తల దువ్వుకుంటున్నాను. అకస్మాత్తుగా మెంబరుపై ప్రవక్త (స) శబ్దాన్ని విన్నాను. నేను తల దువ్వుకోకుండానే వెంట్రుకలను చుట్టుకున్నాను. నా గది నుండి బయటికి వచ్చి ప్రవక్త (స) మాటలు వినసాగాను. ప్రవక్త (స) అప్పుడు ఈవాక్యాలనే పఠిస్తున్నారు. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం: ప్రవక్త (స)ను స్త్రీలు తమరు పురుషుల గురించే మాట్లాడుతారు స్త్రీల గురించి మాట్లాడరెందుకు అని ప్రశ్నించారు. దానికి ఈ వాక్యాలు అవతరించబడ్డాయి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

## 36-52 వాక్యాల అనువాదం:

36 అల్లాహ్, ఆయన ప్రవక్తా, ఏ విషయంలోనైనా ఒక తీర్పు చేసినప్పుడు, విశ్వాసి అయిన ఏ పురుషునికైనా, విశ్వాసురాలైన ఏ స్త్రీకైనా, తమ ఆ విషయంలో స్వయంగా మళ్లీ ఒక నిర్ణయం తీసుకునే అధికారం లేదు. ఇంకా ఎవడైనా అల్లాహ్‌కు , ఆయన ప్రవక్తకు అవిధేయత చూపితే, అతను స్పష్టంగా వక్రమార్గానికి గురి అయినట్లే. 37. ఓ ప్రవక్తా! అల్లాహ్, నీవు, ఏ వ్యక్తికి మేలు చేశారో ఆ వ్యక్తితో "నీవు నీ భార్యను విడిచిపెట్టకు, అల్లాహ్‌కు భయపడు" అని అంటున్న ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకో. అప్పుడు నీవు అల్లాహ్ బయటపెట్టదలచిన విషయాన్ని నీ మనస్సులో దాచి ఉంచావు. నీవు ప్రజలకు భయపడుతున్నావు. వాస్తవానికి నీవు భయపడటానికి అల్లాహ్‌యే ఎక్కువ హక్కుదారుడు. తరువాత జైద్ ఆమె విషయంలో తనఅవసరాన్ని పూర్తి చేసుకున్నప్పుడు, మేము ఆమె (విడాకులు పొందిన స్త్రీ)తో నీకు వివాహం జరిపించాము, విశ్వాసులకు తమ దత్తపుత్రుల భార్యల విషయంలో, వారు తమ భార్యలకు సంబంధించిన తమ అవసరాన్ని పూర్తి చేసుకున్నప్పుడు, ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు. అల్లాహ్ ఆదేశం అమలులోకి రావలసిందే. 38. అల్లాహ్ తనకు విధించిన ఏ పనినైనా చేయటంలో దైవప్రవక్తకు ఏ ప్రతిబంధకమూలేదు. గతించిన దైవప్రవక్తలందరి విషయంలోనూ అల్లాహ్ యొక్క ఈ సంప్రదాయమే అమలులో ఉండేది. అల్లాహ్ ఆజ్ఞ పూర్తిగా తిరుగులేని తీర్పు. (ఇది అల్లాహ్ సంప్రదాయం). 39 అల్లాహ్ సందేశాలను అందజేసే వారికి, ఆయనకు మాత్రమే భయపడేవారికి, ఒకే దేవునికి తప్ప మరెవరికీ భయపడని వారికి. లెక్క చూడటానికి కేవలం అల్లాహ్‌యే చాలు. 40. (మానవులారా) ముహమ్మద్ మీలోని ఏ పురుష/నికీ తండ్రికారు. కాని ఆయన అల్లాహ్ యొక్క ప్రవక్త, దైవప్రవక్తల పరంపరను సమాప్తం చేసే చివరివారు. అల్లాహ్ సకల విషయాల జ్ఞానం కలవాడు. 41. విశ్వసించిన ఓ మానవులారా! అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించండి. 42 ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండండి. 43 ఆయనే మీపై కరుణచూపేవాడు. ఆయన దూతలు మీ కొరకు కారుణ్యానికై ప్రార్థనలు చేస్తారు, మిమ్మల్ని ఆయన చీకట్లలో నుండి వెలికి తీసి వెలుగులోకి తీసుకురావాలని. విశ్వాసుల పట్ల ఆయన అమితదయ కలవాడు. 44 వారు ఆయనను కలిసేరోజున వారికి శాంతి వచనాలతో స్వాగతం లభిస్తుంది. అల్లాహ్ వారికి ఎంతో గౌరవప్రదమైన ప్రతిఫలాన్ని సమకూర్చి ఉంచాడు. 45 ఓ ప్రవక్తా!

وَمَا كَانَ لِمُؤْمِنٍ وَّلَا مُؤْمِنَةٍ اِذَا قَضَى اللّٰهُ وَرَسُوْلُهٗٓ
اَمْرًا اَنْ يَّكُوْنَ لَهُمُ الْخِيَرَةُ مِنْ اَمْرِهِمْ ؕ وَمَنْ يَّعْصِ
اللّٰهَ وَرَسُوْلَهٗ فَقَدْ ضَلَّ ضَلٰلًا مُّبِيْنًا ۝ وَاِذْ
تَقُوْلُ لِلَّذِيْٓ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِ وَاَنْعَمْتَ عَلَيْهِ اَمْسِكْ
عَلَيْكَ زَوْجَكَ وَاتَّقِ اللّٰهَ وَتُخْفِيْ فِيْ نَفْسِكَ مَا اللّٰهُ
مُبْدِيْهِ وَتَخْشَى النَّاسَ ۚ وَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشٰىهُ ؕ
فَلَمَّا قَضٰى زَيْدٌ مِّنْهَا وَطَرًا زَوَّجْنٰكَهَا لِكَيْ لَا يَكُوْنَ
عَلَى الْمُؤْمِنِيْنَ حَرَجٌ فِيْٓ اَزْوَاجِ اَدْعِيَآئِهِمْ اِذَا قَضَوْا
مِنْهُنَّ وَطَرًا ؕ وَكَانَ اَمْرُ اللّٰهِ مَفْعُوْلًا ۝ مَا كَانَ عَلَى
النَّبِيِّ مِنْ حَرَجٍ فِيْمَا فَرَضَ اللّٰهُ لَهٗ ؕ سُنَّةَ اللّٰهِ
فِي الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلُ ؕ وَكَانَ اَمْرُ اللّٰهِ قَدَرًا
مَّقْدُوْرًا ۝ الَّذِيْنَ يُبَلِّغُوْنَ رِسٰلٰتِ اللّٰهِ وَ
يَخْشَوْنَهٗ وَلَا يَخْشَوْنَ اَحَدًا اِلَّا اللّٰهَ ؕ وَكَفٰى بِاللّٰهِ
حَسِيْبًا ۝ مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ
رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ
عَلِيْمًا ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اذْكُرُوا اللّٰهَ ذِكْرًا
كَثِيْرًا ۝ وَّسَبِّحُوْهُ بُكْرَةً وَّاَصِيْلًا ۝ هُوَ الَّذِيْ
يُصَلِّيْ عَلَيْكُمْ وَمَلٰٓئِكَتُهٗ لِيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ
اِلَى النُّوْرِ ؕ وَكَانَ بِالْمُؤْمِنِيْنَ رَحِيْمًا ۝ تَحِيَّتُهُمْ يَوْمَ
يَلْقَوْنَهٗ سَلٰمٌ ۚ وَاَعَدَّ لَهُمْ اَجْرًا كَرِيْمًا ۝ يٰٓاَيُّهَا

النَّبِيُّ إِنَّا أَرْسَلْنَاكَ شَاهِدًا وَمُبَشِّرًا وَنَذِيرًا ﴿٤٥﴾ وَ
دَاعِيًا إِلَى اللَّهِ بِإِذْنِهِ وَسِرَاجًا مُنِيرًا ﴿٤٦﴾ وَبَشِّرِ
الْمُؤْمِنِينَ بِأَنَّ لَهُمْ مِنَ اللَّهِ فَضْلًا كَبِيرًا ﴿٤٧﴾ وَلَا
تُطِعِ الْكَافِرِينَ وَالْمُنَافِقِينَ وَدَعْ أَذَاهُمْ وَتَوَكَّلْ عَلَى
اللَّهِ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿٤٨﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا
نَكَحْتُمُ الْمُؤْمِنَاتِ ثُمَّ طَلَّقْتُمُوهُنَّ مِنْ قَبْلِ أَنْ
تَمَسُّوهُنَّ فَمَا لَكُمْ عَلَيْهِنَّ مِنْ عِدَّةٍ تَعْتَدُّونَهَا ۖ
فَمَتِّعُوهُنَّ وَسَرِّحُوهُنَّ سَرَاحًا جَمِيلًا ﴿٤٩﴾ يَا أَيُّهَا النَّبِيُّ إِنَّا
أَحْلَلْنَا لَكَ أَزْوَاجَكَ اللَّاتِي آتَيْتَ أُجُورَهُنَّ وَمَا مَلَكَتْ
يَمِينُكَ مِمَّا أَفَاءَ اللَّهُ عَلَيْكَ وَبَنَاتِ عَمِّكَ وَبَنَاتِ عَمَّاتِكَ
وَبَنَاتِ خَالِكَ وَبَنَاتِ خَالَاتِكَ اللَّاتِي هَاجَرْنَ مَعَكَ وَ
امْرَأَةً مُؤْمِنَةً إِنْ وَهَبَتْ نَفْسَهَا لِلنَّبِيِّ إِنْ أَرَادَ النَّبِيُّ
أَنْ يَسْتَنْكِحَهَا خَالِصَةً لَكَ مِنْ دُونِ الْمُؤْمِنِينَ ۗ
قَدْ عَلِمْنَا مَا فَرَضْنَا عَلَيْهِمْ فِي أَزْوَاجِهِمْ وَمَا مَلَكَتْ
أَيْمَانُهُمْ لِكَيْلَا يَكُونَ عَلَيْكَ حَرَجٌ ۗ وَكَانَ اللَّهُ غَفُورًا
رَحِيمًا ﴿٥٠﴾ تُرْجِي مَنْ تَشَاءُ مِنْهُنَّ وَتُؤْوِي إِلَيْكَ مَنْ
تَشَاءُ ۖ وَمَنِ ابْتَغَيْتَ مِمَّنْ عَزَلْتَ فَلَا جُنَاحَ عَلَيْكَ ۚ
ذَٰلِكَ أَدْنَىٰ أَنْ تَقَرَّ أَعْيُنُهُنَّ وَلَا يَحْزَنَّ وَيَرْضَيْنَ
بِمَا آتَيْتَهُنَّ كُلُّهُنَّ ۚ وَاللَّهُ يَعْلَمُ مَا فِي قُلُوبِكُمْ ۚ
وَكَانَ اللَّهُ عَلِيمًا حَلِيمًا ﴿٥١﴾ لَا يَحِلُّ لَكَ النِّسَاءُ مِنْ
بَعْدُ وَلَا أَنْ تَبَدَّلَ بِهِنَّ مِنْ أَزْوَاجٍ وَلَوْ أَعْجَبَكَ
حُسْنُهُنَّ إِلَّا مَا مَلَكَتْ يَمِينُكَ ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ
شَيْءٍ رَقِيبًا ﴿٥٢﴾

మేము నిన్ను సాక్షిగా చేసి, శుభవార్తను ఇచ్చేవానిగా, హెచ్చరికచేసేవానిగా చేసి 46 అల్లాహ్ అనుమతితో ఆయన వైపునకు పిలుపు ఇచ్చేవానిగా చేసి, ప్రకాశించే దీపంగా చేసి పంపాము. (నిన్ను) 47 విశ్వసించిన మానవులకు శుభవార్త ఇవ్వు, వారికి అల్లాహ్ తరఫునుండి గొప్ప అనుగ్రహాలు ఉన్నాయని. 48 అవిశ్వాసుల కపటుల ఒత్తిడికి ఎంతమాత్రం లొంగకు, వారి వేధింపులను లెక్క చేయటకు, అల్లాహ్‌నే నమ్ముకో. మనిషి తన వ్యవహారాలను అప్పగించటానికి అల్లాహ్‌యే చాలు. 49. విశ్వాసులైన మానవులారా! మీరు విశ్వాసినులైన స్త్రీలను వివాహం చేసుకుని, తరువాత వారిని ముట్టుకోక మునుపే విడాకులిస్తే, అప్పుడు మీ తరఫునుండి 'ఇద్దత్[2] ఏదీ వారిపై ఖరారు కాదు; అది పూర్తి అవ్వాలని మీరు కోరలేరు. కనుక వారికి కొంత ధనం ఇచ్చి మంచి పద్ధతిలో సాగనంపండి. 50 ప్రవక్తా! మేము (ఈ క్రింది వారిని) నీకు ధర్మ సమ్మతం చేశాము. నీవు మహర్ చెల్లించిన నీ భార్యలను, అల్లాహ్ ప్రసాదించిన బానిస స్త్రీల నుండి నీ అధీనంలోకి వచ్చిన స్త్రీలను, నీతోపాటు వలస వచ్చిన నీ పినతండ్రి కుమార్తెలను, నీ మేనత్తల కుమార్తెలను, నీ మేనమామల కుమార్తెలను, నీ పినతల్లుల కుమార్తెలను, తనను తాను దైవప్రవక్తకు సమర్పించుకున్న విశ్వాసిని అయిన స్త్రీని, ఒకవేళ దైవప్రవక్త ఆమెను వివాహం చేసుకోదలిస్తే ఈ మినహాయింపు కేవలం నీకేపరిమితం, ఇతర విశ్వాసులకు ఇదిలేదు. సాధారణ విశ్వాసులకు, వారి భార్యల, బానిస స్త్రీల విషయంలో మేము విధించిన పరిమితులు మాకు బాగా తెలుసు. నీకు ఏ విధమైన ఇబ్బందీ కలుగకుండా ఉండాలని. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. 51 నీ భార్యలలో నీకు ఇష్టమైన వారిని నీ నుండి వేరుగా ఉంచేందుకూ, నీకు ఇష్టమైన వారిని నీతో ఉంచుకునేందుకూ, నీకు ఇష్టమైన వారిని వేరుగా ఉంచిన తరువాత నీ వద్దకు పిలిపించుకునేందుకూ నీకు అధికారం ఇవ్వబడుతోంది. ఈ విషయంలో నీపై ఏ దోషమూ లేదు. ఈ విధంగా వారి కళ్లు చల్లదనం పొందుతాయనీ, వారు బాధపడరనీ, నీవు వారికి ఏది ఇచ్చినా వారు సంతోషిస్తారనీ ఎక్కువగా ఆశించవచ్చు. మీ మనస్సులలో ఏముందో అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ సర్వమూ తెలిసినవాడు సంయమనం కలవాడూను. 52 వీరుగాక ఇతర స్త్రీలు నీకు ధర్మసమ్మతం కారు: వారి స్థానంలో మరెవరినీ భార్యలుగా తీసుకువచ్చే అనుమతి కూడ నీకు లేదు, వారి అందచందాలు నీకు ఎంత వచ్చినా సరే. అయితే బానిస స్త్రీల విషయంలో నీకు అనుమతి ఉన్నది. అల్లాహ్ ప్రతి విషయాన్నీ కనిపెడుతూనే ఉంటాడు.

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ముస్లిములు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స)కే విధేయత చూపాలని సూచించబడింది. **ఈ వాక్యాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ముస్లిములు అల్లాహ్, ఆయన ప్రవక్త యొక్క ఆదేశాల్నే పాలించాలని నొక్కి చెప్పడం జరిగింది.** అంటే లాభం ఉన్నా, నష్టం ఉన్నా ఉదాహరణకు జైద్‌ని ప్రవక్త (స) కొడుకుగా భావించేవారు. అజ్ఞానకాలంలో పెంపుడు కొడుకును కన్న కొడుకుగా, అతని తల్లిని సొంత భార్యగా భావించేవారు. కాని ఇప్పుడు అల్లాహ్ (త) పెంపుడు కొడుకు కన్న కొడుకు కాలేడని, అతని తల్లిసొంత భార్య కాలేదని తీర్మానించాడు. అందువల్ల పెంపుడు కొడుకు తన భార్యకు విడాకులు ఇస్తే, ఆమెతో పెంపుడు కొడుకు తండ్రి వివాహం చేసుకోగలడు. ఈ ప్రాచీన దురాచారాన్ని రూపుమాపేందుకే అల్లాహ్(త) ఇలా ఆదేశించాడు.

కపటాకారులు, అవిశ్వాసులు, విగ్రహారాధకులు జరగకూడని అన్యాయం జరిగిందని కల్లోలాన్ని సృష్టించారు. ప్రవక్త (స) తన కోడలితో వివాహం చేసుకున్నారు అని పుకార్లు లేపారు. కొందరు ముస్లిములు ఈ విధంగానే ఆలోచించసాగారు. **అప్పుడు ఈ ఆదేశం అవతరించబడింది. అంటే అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ అనుసరించాలి అంతేగాని కాలం ఎలా ఉంది, ప్రజలు ఏమంటున్నారు? అని ఎంతమాత్రం ఆలోచించకూడదు అని హితబోధ** చేయబడింది.

**36-52. వాక్యాల వ్యాఖ్యానం:** జైద్ బిన్ హారిసాను ప్రవక్త (స) విడుదలచేసి ఆయన్ని దత్తత తీసుకున్నారు. జైద్‌ని అందరూ ప్రవక్త (స) కుమారునిగా పిలిచేవారు. ప్రవక్త (స) తన మేనత్త కూతురైన జైనబ్‌తో అతని వివాహం చేశారు. కాని ఇద్దరి మధ్య విభేదాలు ఉండేవి. ఆ తరువాత అల్లాహ్ ఆదేశానుసారం జైనబ్ పెళ్ళి ప్రవక్త (స)తో జరిగింది. ఆ కాలంలో దత్తపుత్రుడు కూడా కన్న కొడుకుగానే భావించబడేవాడు. అందువల్ల సమాజంలో అదొక మహాపరాధంగా పరిగణించబడింది.

జైద్ (ర) వచ్చి జైనబ్ గురించి ఫిర్యాదు చేసేవారు. వచ్చిన ప్రతిసారి ప్రవక్త (స) ఒకవేళ జైద్ విడాకులు తీసుకుంటే నేనే పెళ్ళి చేసుకోవలసి వస్తుందని అల్లాహ్‌ను ప్రార్థించేవారు.

"ఒకవేళ ప్రవక్త (స) దైవవాణి నుండి ఏదైనా దాచదలిస్తే ఈ వాక్యాన్ని దాచేవారు" అని ఆయిషహ్ (ర) ఉల్లేఖించారు. (తిర్మిజీ)

అనస్ ఉల్లేఖనం ప్రకారం జైనబ్ (ర)ప్రవక్త (స) ఇతర సతీమణులపై గర్వంగా ఉండేవారు. కృతజ్ఞతాపూర్వకంగా మీ పెళ్ళి మీ పెద్దలు చేశారు. నా పెళ్ళి అల్లాహ్ (త) సప్తాకాశాలపై చేశాడు అని అనేవారు. (తిర్మిజీ) (తైసీరుల్ ఖుర్ఆన్)

ఖాతమ్ అంటే ముద్ర అని అర్థం. కార్యంలో చివరి ఘట్టాన్ని కూడా ఖాతమ్ అంటారు. అంటే ప్రవక్త (స) చివరి ప్రవక్త, అంతిమ ప్రవక్త. ఇక ముందు ఎవరైనా నేను దైవప్రవక్తను అంటే అది ఎంత మాత్రం సత్యం కాజాలదు. ముస్లిం సంఘమంతా దీన్ని ధృవీకరించింది. తీర్పు దినానికి ముందు ఈసా (అ) అవతరిస్తారు. కాని ప్రవక్తగా మాత్రం రారు. ప్రవక్త (స)సంఘంలోని ఒక వ్యక్తిగా వస్తారు. (అహ్‌సనుల్ బయాన్)

ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ఆరాధించాలని, ప్రార్థించాలని ఆయన్నే స్మరించాలని ముస్లిములను అల్లాహ్ ఆదేశించాడు. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం: అల్లాహ్ (త) దాసులపై విధించిన బాధ్యతలకు ఒక హద్దంటూ నిర్ణయించాడు. కాని దైవస్మరణకు, దైవప్రార్థనకు ఎటువంటి హద్దులు లేవు. మతిస్థిమితం లేనివాడు తప్ప మతిస్థిమితం లేనివాడిని దీన్నుండి కూడా మినహాయించడం జరిగింది.

స్వర్గంలోనికి ప్రవేశించిన విశ్వాసులను అల్లాహ్ (త) దైవదూతల శుభవార్తలు, దీవెనలు తెలియజేస్తారు. లేదా విశ్వాసులు పరస్పరం దీవించుకుంటారు. వాక్యం చివరిలో అల్లాహ్ (త) తన దాసులకు స్వర్గంలాంటి గొప్ప అనుగ్రహాన్ని తయారు చేసి ఉంచానని, ఇది ఎలాంటిదంటే దీన్ని ఏ కన్నూ చూడలేదని, దీని గురించి ఏ చెవి వినలేదని, ఏ మానవుని ఊహలోకి ఇది రాలేదనీ శుభవార్త తెలియజేశాడు.

ఆ తరువాత ప్రవక్త (స) సద్గుణాలను గూర్చి పేర్కొనడం జరిగింది. ఇవి ప్రవక్త (స) బాధ్యతలను సూచిస్తాయి. అల్లాహ్ (త) ముహమ్మద్ (స)ను సాక్షిగా చేసి పంపాడు. ఆయన్ను ధృవీకరించేవారిని, ఆయన్ని

విశ్వసించేవారిని తీర్పుదినం నాడు ఆయన వారి మంచి కొరకు సాక్ష్యం ఇస్తారు. ఇంకా ఆయన్ను తిరస్కరించిన వారి పట్ల, వారికి వ్యతిరేకంగా సాక్ష్యం ఇస్తారు. ప్రవక్త (స) విశ్వాసులను దైవకారుణ్యం, గొప్ప ప్రతిఫలం యొక్క శుభవార్త ఇవ్వటానికి, అవిశ్వాసులకు పాపాత్ములకు నరకశిక్ష నుండి హెచ్చరించడానికి పంపబడ్డారు. ప్రవక్త (స) ప్రజలను అల్లాహ్ ఆదేశం ద్వారా ఆయన ఆజ్ఞల ఆయన దైవవాణి అనుగుణంగా ప్రజలను సన్మార్గం వైపు, ఏకదైవారాధన వైపు ఆహ్వానిస్తారు. ప్రజలను సన్మార్గం వైపు దారిచూపే దీపిక వంటివారు.

ప్రవక్త (స)ను విశ్వసించిన వారికి, సత్కార్యాలు చేసినవారికి అల్లాహ్ తరపు నుండి క్షమాపణ మరియు స్వర్గం శుభవార్త ఇవ్వమని అల్లాహ్ (త) ఆదేశించాడు. అవిశ్వాసులకు, కపటాకారుల మాటలకు గురై ధార్మిక బాధ్యతలో అలసత్వం ప్రదర్శించరాదని, సత్యాన్ని ప్రకటించటంలో, ప్రజలను దైవశిక్ష నుండి హెచ్చరించటంలో ఎటువంటి వెనుకడుగు వేయరాదని గుచ్చి చెప్పడం జరిగింది. ఇంకా వారిచేష్టలకు ఆగ్రహించి వారికి నష్టం కలిగించే ప్రయత్నం చేయరాదని, ప్రతి విషయంలో అల్లాహ్‌నే నమ్ముకోవాలని ఆదేశించడం జరిగింది.

జైద్ బిన్ హారిసా మరియు జైనబ్‌ల వివాహం, విడాకుల గురించి ప్రస్తావించిన పిదప వీటికి సంబంధించిన అనేక ఆదేశాలను గురించి చర్చించటం జరిగింది. ఒక స్త్రీ వివాహమైన వెంటనే భర్త ఆమెను తాకక ముందే విడాకులు ఇస్తే ఆమె ఇద్దత్ వేచి ఉండవలసిన అవసరం లేదు. అసలు వేచి ఉండటం ఆమె గర్భంలో బిడ్డ ఉన్నదా లేదా? తెలుసుకోవటానికే. ఒకవేళ ఆమె మహర్ నిర్ణయించబడి ఉంటే ఆమెకు సగం మహర్ లభిస్తుంది. అంతేకాక మరికొంత ధనం ఆమెకు ఇవ్వడం మంచిది. ఒకవేళ మహర్ నిర్ణయించబడకుండా ఉంటే భర్త తన స్థోమతకు తగ్గట్టు ఆమెకు కొంత ఇవ్వాలి. ఎటువంటి ఆటంకం లేకుండా ఆమెకు ఆమె ఇంటికి పంపటం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

నీ భార్యల్లో నీవు మహర్ చెల్లించిన స్త్రీలు నీకు ధర్మసమ్మతం అని అల్లాహ్ (త) తన ప్రవక్తను ఆదేశించాడు. అజ్ర్ అంటే మహర్ ప్రవక్త (స) సతీమణులందరికీ ఒక్కొక్కరికీ 500 దిర్హములు మహర్ నిర్ణయించడం జరిగింది.

ఇబ్నె అబ్బాస్(ర) : ప్రవక్త (స) భార్యల్లో తన్నుతాను సమర్పించుకున్న స్త్రీ ఎవరూ లేరు. (ఇబ్నెజరీర్). అంటే ప్రవక్త (స) ఈవిధంగా ఎవరినీ స్వీకరించలేదు. అయితే ఇది కేవలం ప్రవక్త (స)కే సొంతం, ఇతరులెవ్వరికీ ఈ అనుమతి లేదు. అదే విధంగా ప్రవక్త (స) తప్ప ఇతరులు నలుగురు భార్యలకన్నా అధికంగా ఉంచరాదు.

అంటే ప్రవక్త(స) తన సతీమణుల కొరకు వంతులు నిర్ణయించవలసిన అవసరం లేదు. తన ఇష్టప్రకారం నిర్ణయించుకోవచ్చు. కాని ప్రవక్త (స) అందరితో సమానంగా వ్యవహరించేవారు. ప్రవక్త సతీమణులు ప్రవక్త (స) న్యాయం ధర్మం పట్ల, ఆయన ఉపకారం పట్ల ఆయన్ని కొనియాడేవారు. ఆయన పట్ల తృప్తిగా ఉండేవారు. మీరు మీ హృదయాల్లో ఆలోచిస్తున్నది అంతా అల్లాహ్‌కు తెలుసునని, అయితే మనోభావాన్ని తొలగించటం సాధ్యం కాదని పేర్కొనడం జరిగింది.

ప్రవక్త (స) సతీమణులందరూ ప్రవక్త (స) చెంతనే ఉండాలని కోరుకునేవారు. ఆయన్ని వదలటానికి ఎంతమాత్రం ఇష్టపడేవారుకాదు. దీనికి ఫలితంగా అల్లాహ్ (త) వారి స్థానంలో మరెవరినీ చేర్చరాదని తన ప్రవక్త (స)ను వారించాడు. వారు ఎలా ఉన్నా సరే. బానిస స్త్రీలయితే వేరే విషయం అని పేర్కొనడం జరిగింది. ఆ తరువాత ప్రవక్త (స)కు ఇతర స్త్రీలతో వివాహం చేసుకునే అనుమతి లభించింది. కాని ప్రవక్త (స) ఏ స్త్రీని వివాహం చేసుకోలేదు. ఈ విధంగా ప్రవక్త (స) తన సతీమణులకు ఉపకారం చేశారు.

ఆయిషహ్ (ర) ఉల్లేఖనం ప్రవక్త (స)కు మరణానికి ముందు ఇతర స్త్రీలను వివాహం చేసుకునే అనుమతి లభించింది.

అబూహురైరహ్ (ర) : అజ్ఞానకాలంలో భర్తలు తమ భార్యలను మార్చుకునేవారు. అల్లాహ్ (త) ఈ వాక్యం అవతరింపజేసి దీన్నుండి వారించాడు. అంటే ఇది ప్రవక్తకు, ముస్లిములకు నిషేధించడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

## 53 - 73. వాక్యాల అనువాదం:

53 విశ్వాసులైన ప్రజలారా! దైవప్రవక్త ఇళ్లల్లోకి అనుమతి లేకుండా ప్రవేశించకండి. భోజన సమయానికై కాచుకుని కూర్చోకండి. కాని మిమ్మల్ని భోజనానికి పిలిస్తే, తప్పకుండా వెళ్ళండి, అయితే భోజనం చేసిన వెంటనే, బయటికి వెళ్లిపోండి. అనవసరంగా మాట్లాడుకుంటూ ఉండిపోకండి. మీ ఈ చేష్టలు ప్రవక్తకు కష్టం కలిగిస్తాయి. అయినా ఆయన, మొగమాటం వల్ల ఏమీ అనరు. అల్లాహ్ సత్యం పలకటానికి మొగమాట పడడు. ప్రవక్త భార్యలను మీరు ఏదైనా అడగవలసి ఉంటే, తెరచాటున ఉండి అడగండి. ఇది మీ హృదయాల, వారి హృద యాల పరిశుద్ధత కొరకు ఎంతో మంచి పద్ధతి. దైవ ప్రవక్తకు కష్టం కలిగించటం మీకు ఏ మాత్రం ధర్మ సమ్మతం కాదు. ఇంకా, ఆయన తరువాత ఆయన భార్య లను వివాహం చేసుకోవటం కూడ మీకు ధర్మసమ్మతం కాదు. ఇది అల్లాహ్ దృష్టిలో మహాపాపం. 54 మీరు ఏదైనా విషయాన్ని వ్యక్తం చేసినా లేక దానిని రహస్యంగా ఉంచినా, అల్లాహ్‌కు ప్రతి విషయమూ తెలుసు. 55. దైవప్రవక్త భార్యలకు ఈ విషయంలో ఏపాపమూ అంటదు. వారి తండ్రులు, వారి కొడుకులు, వారి సోదరులు, వారి సోదరుల కొడుకులు, వారి సోదరీమణుల కుమారులు, వారితో కలుపుగోలుగా ఉండే స్త్రీలు, వారి సేవకులు, వారి ఇళ్లల్లోకి రావచ్చు. (మహిళలారా!) మీరు అల్లాహ్ పట్ల అవిధేయతకు పాల్పడకండి; అల్లాహ్ ప్రతి విషయాన్నీ గమనిస్తున్నాడు. 56. అల్లాహ్ ఆయన దూతలు దైవప్రవక్తకై 'దురూద్'ను పంపుతూ ఉంటారు. విశ్వాసులారా! మీరు కూడ ఆయనకూ దురూద్, సలామ్‌లు పంపండి. 57 అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ బాధకలిగించిన వారిని అల్లాహ్ ఇహపరాలు రెండింటి లోనూ శపించాడు; వారికి అవమానకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. 58 ఏ తప్పూ చేయకపోయినా విశ్వాసులైన స్త్రీ పురుషులకు హాని కలిగించేవారు, ఒక పెద్ద అభాండాన్ని ఒక స్పష్టమైన పాప భారాన్ని తమ తలపై మోపుకున్నట్లే. 59. ప్రవక్తా! నీ భార్యలకూ, నీ కూతుళ్లకూ, విశ్వాసుల యొక్క స్త్రీలకూ తమ దుప్పట్ల కొంగులను తమపై వేసుకోమని చెప్పు; వారు గుర్తింపబడటానికి, వేధింపబడకుండా ఉండటానికి ఇది ఎంతో సముచితమైన పద్ధతి. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. 60 ఒకవేళ కపటులూ, కలుషిత హృదయులూ మదీనా నగరంలో సంచలనం కలిగించే వదంతులను వ్యాపింపజేసేవారూ, తమ దుశ్చేష్టలను మానుకోకపోతే,

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَدْخُلُوْا بُيُوْتَ
النَّبِيِّ اِلَّآ اَنْ يُّؤْذَنَ لَكُمْ اِلٰى طَعَامٍ غَيْرَ نٰظِرِيْنَ
اِنٰىهُ وَلٰكِنْ اِذَا دُعِيْتُمْ فَادْخُلُوْا فَاِذَا طَعِمْتُمْ
فَانْتَشِرُوْا وَلَا مُسْتَاْنِسِيْنَ لِحَدِيْثٍ اِنَّ ذٰلِكُمْ كَانَ
يُؤْذِي النَّبِيَّ فَيَسْتَحْيٖ مِنْكُمْ وَاللّٰهُ لَا يَسْتَحْيٖ مِنَ
الْحَقِّ وَاِذَا سَاَلْتُمُوْهُنَّ مَتَاعًا فَسْـَٔلُوْهُنَّ مِنْ وَّرَآءِ
حِجَابٍ ذٰلِكُمْ اَطْهَرُ لِقُلُوْبِكُمْ وَقُلُوْبِهِنَّ وَمَا كَانَ
لَكُمْ اَنْ تُؤْذُوْا رَسُوْلَ اللّٰهِ وَلَآ اَنْ تَنْكِحُوْٓا اَزْوَاجَهٗ
مِنْ بَعْدِهٖٓ اَبَدًا اِنَّ ذٰلِكُمْ كَانَ عِنْدَ اللّٰهِ عَظِيْمًا ۝
اِنْ تُبْدُوْا شَيْـًٔا اَوْ تُخْفُوْهُ فَاِنَّ اللّٰهَ كَانَ بِكُلِّ شَيْءٍ
عَلِيْمًا ۝ لَا جُنَاحَ عَلَيْهِنَّ فِيْٓ اٰبَآىِٕهِنَّ وَلَآ اَبْنَآىِٕهِنَّ
وَلَآ اِخْوَانِهِنَّ وَلَآ اَبْنَآءِ اِخْوَانِهِنَّ وَلَآ اَبْنَآءِ
اَخَوٰتِهِنَّ وَلَا نِسَآىِٕهِنَّ وَلَا مَا مَلَكَتْ اَيْمَانُهُنَّ
وَاتَّقِيْنَ اللّٰهَ اِنَّ اللّٰهَ كَانَ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيْدًا ۝
اِنَّ اللّٰهَ وَمَلٰٓىِٕكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ يٰٓاَيُّهَا الَّذِيْنَ
اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا ۝ اِنَّ الَّذِيْنَ
يُؤْذُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ لَعَنَهُمُ اللّٰهُ فِي الدُّنْيَا وَ
الْاٰخِرَةِ وَاَعَدَّ لَهُمْ عَذَابًا مُّهِيْنًا ۝ وَالَّذِيْنَ
يُؤْذُوْنَ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ بِغَيْرِ مَا اكْتَسَبُوْا
فَقَدِ احْتَمَلُوْا بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ۝ يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ
لِّاَزْوَاجِكَ وَبَنٰتِكَ وَنِسَآءِ الْمُؤْمِنِيْنَ يُدْنِيْنَ عَلَيْهِنَّ
مِنْ جَلَابِيْبِهِنَّ ذٰلِكَ اَدْنٰىٓ اَنْ يُّعْرَفْنَ فَلَا يُؤْذَيْنَ
وَكَانَ اللّٰهُ غَفُوْرًا رَّحِيْمًا ۝ لَىِٕنْ لَّمْ يَنْتَهِ الْمُنٰفِقُوْنَ وَ
الَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْمُرْجِفُوْنَ فِي الْمَدِيْنَةِ
لَنُغْرِيَنَّكَ بِهِمْ ثُمَّ لَا يُجَاوِرُوْنَكَ فِيْهَآ اِلَّا قَلِيْلًا ۝

వారికి వ్యతిరేకంగా చర్య తీసుకోవటానికి, మేము మిమ్మల్ని నిలబెడతాము. తరువాత వారు ఈ నగరంలో మీతో కలసి ఉండటం అనేది కష్టసాధ్యమవు తుంది.
61 అన్ని వైపుల నుండి వారిపై శాపాలు విరుచుకుపడ తాయి. వారు ఎక్కడ కనబడితే అక్కడ పట్టుకోబడతారు. దారుణంగా చంపబడతారు.
62 ఇది అల్లాహ్ సాంప్ర దాయం; పూర్వం నుంచీ అటువంటి వారి విషయంలో అనుసరించబడుతూ వస్తున్నదే. మీరు అల్లాహ్ సాంప్ర దాయంలో ఎటువంటి మార్పునూ చూడలేరు.
63 ప్రళయఘడియ ఎప్పుడు వస్తుంది అని ప్రజలు నిన్ను అడుగుతారు. అది అల్లాహ్‌కే తెలుసు అని చెప్పు. బహుశా అది సమీపంలోనే ఉందో ఏమో, నీకేమి ఎరుక.
64 ఏది ఏమైనా, ఇది మటుకు వాస్తవం; అల్లాహ్ అవిశ్వాసు లను శపించాడు. వారి కొరకు మండే అగ్నిని సిద్ధపరచి ఉంచాడు.
65 అందులో వారు శాశ్వతంగా ఉంటారు; ఏ స్నేహితుణ్ణీ, ఏ సహాయకుణ్ణీ పొందలేరు.
66 వారి ముఖాలను నిప్పులపై అటూఇటూ త్రిప్పటం జరిగే నాడు వారు ఇలా అంటారు, "అయ్యో! మేము అల్లాహ్‌కూ, దైవప్రవక్తకూ విధేయత చూపి ఉంటే ఎంత బాగుండేది!"
67 ఇంకా ఇలా అంటారు,
68 "ఓ మా ప్రభూ! మేము మా నాయకులకూ, మా పెద్దలకూ విధేయత చూపాము. వారు మమ్మల్ని ఋజుమార్గం నుండి తప్పించారు. ఓ ప్రభూ! వారికి రెట్టింపు శిక్ష విధించు, వారిని తీవ్రంగా శపించు."
69-71. విశ్వాసు లారా! మూసాకు అశాంతికి గురిచేసిన ప్రజల మాదిరిగా అయిపోకండి. తరువాత అల్లాహ్, వారు కల్పించిన మాటల బారి నుండి అతనికి విముక్తి కలిగించాడు. అతను అల్లాహ్ దృష్టిలో ఎంతో గౌరవనీయుడు.
70 విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి, మంచివాక్కును పలకండి.
71 అప్పుడు అల్లాహ్ మీ కర్మలను సరిదిద్దు తాడు, మీ తప్పులను మన్నిస్తాడు. అల్లాహ్‌కు, అయన ప్రవక్తకూ విధేయత చూపేవారు గొప్ప సాఫల్యం పొందు తారు.
72 మేము ఈ బాధ్యతను ఆకాశాల ముందూ, భూమి ముందూ, పర్వతాలముందూ పెట్టాము. అవి దానిని మోయటానికి సిద్ధపడలేదు. దానికి భయ పడ్డాయి. కాని మానవుడు దాన్ని తనపై మోపుకున్నాడు. నిస్సందేహంగా, అతడు తనకుతాను అన్యాయం చేసు కున్న మూర్ఖుడు, దీని ఫలితం ఏమిటంటే,
73 కపటులైన స్త్రీ పురుషులనూ, విగ్రహారాధకులైన స్త్రీ పురుషులనూ అల్లాహ్ శిక్షించటం, విశ్వాసులైన స్త్రీ పురుషుల పశ్చాత్తా పాన్ని అంగీకరించటం. అల్లాహ్ మన్నించేవాడు, కరుణించేవాడూను.

مَلْعُونِينَ ۖ أَيْنَمَا ثُقِفُوا أُخِذُوا وَقُتِّلُوا تَقْتِيلًا ﴿٦١﴾
سُنَّةَ اللَّهِ فِي الَّذِينَ خَلَوْا مِنْ قَبْلُ ۖ وَلَنْ تَجِدَ لِسُنَّةِ
اللَّهِ تَبْدِيلًا ﴿٦٢﴾ يَسْأَلُكَ النَّاسُ عَنِ السَّاعَةِ ۖ قُلْ إِنَّمَا
عِلْمُهَا عِنْدَ اللَّهِ ۚ وَمَا يُدْرِيكَ لَعَلَّ السَّاعَةَ تَكُونُ
قَرِيبًا ﴿٦٣﴾ إِنَّ اللَّهَ لَعَنَ الْكَافِرِينَ وَأَعَدَّ لَهُمْ سَعِيرًا ﴿٦٤﴾
خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ لَا يَجِدُونَ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿٦٥﴾ يَوْمَ
تُقَلَّبُ وُجُوهُهُمْ فِي النَّارِ يَقُولُونَ يَا لَيْتَنَا أَطَعْنَا اللَّهَ
وَأَطَعْنَا الرَّسُولَا ﴿٦٦﴾ وَقَالُوا رَبَّنَا إِنَّا أَطَعْنَا سَادَتَنَا
وَكُبَرَاءَنَا فَأَضَلُّونَا السَّبِيلَا ﴿٦٧﴾ رَبَّنَا آتِهِمْ ضِعْفَيْنِ
مِنَ الْعَذَابِ وَالْعَنْهُمْ لَعْنًا كَبِيرًا ﴿٦٨﴾ يَا أَيُّهَا الَّذِينَ
آمَنُوا لَا تَكُونُوا كَالَّذِينَ آذَوْا مُوسَىٰ فَبَرَّأَهُ اللَّهُ
مِمَّا قَالُوا ۚ وَكَانَ عِنْدَ اللَّهِ وَجِيهًا ﴿٦٩﴾ يَا أَيُّهَا
الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا ﴿٧٠﴾
يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ
وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا ﴿٧١﴾
إِنَّا عَرَضْنَا الْأَمَانَةَ عَلَى السَّمَاوَاتِ وَالْأَرْضِ وَ
الْجِبَالِ فَأَبَيْنَ أَنْ يَحْمِلْنَهَا وَأَشْفَقْنَ مِنْهَا
وَحَمَلَهَا الْإِنْسَانُ ۖ إِنَّهُ كَانَ ظَلُومًا جَهُولًا ﴿٧٢﴾
لِيُعَذِّبَ اللَّهُ الْمُنَافِقِينَ وَالْمُنَافِقَاتِ وَالْمُشْرِكِينَ
وَالْمُشْرِكَاتِ وَيَتُوبَ اللَّهُ عَلَى الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ ۗ
وَكَانَ اللَّهُ غَفُورًا رَحِيمًا ﴿٧٣﴾

**వాక్యాల సంబంధం:** వెనుకా ముందు ఆలోచించకుండా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపాలని వెనుకటి వాక్యాల్లో ఆదేశించటం జరిగింది. ప్రజలు ఏమంటారో, సమాజం ఏమంటుందో అని ఆలోచించరాదు. ఈ వాక్యాల్లో ప్రవక్త (స) సతీమణులలో ఇతర విశ్వాస స్త్రీలకు బుర్ఖా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

**53-73 వాక్యాల వ్యాఖ్యానం:** అనస్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) జైనబ్‌తో వివాహానంతరం వలీమా విందు తర్వాత ప్రవక్త (స) లేచి నిలబడ్డారు. ఇతరులు కూడా లేచి వెళ్ళిపోయారు. కానిముగ్గురు మాత్రం కొంతసేపు కూర్చొని వెళ్ళారు. అప్పుడు నేను ప్రవక్తకు ఈ విషయాన్ని తెలియపర్చాను. అప్పుడు ప్రవక్త (స) జైనబ్ ఉన్న టెంట్‌లోనికి వెళ్ళారు. (బుఖారీ, ముస్లిం)

అంటే ప్రజలను దీన్నుండి వారించడం జరిగింది. ఆ తరువాత ప్రవక్త (స) సతీమణుల ఇళ్ళల్లో, ఇతర ముస్లిముల ఇళ్ళల్లో అడ్డుతెరలు ఏర్పాటు చేయడం జరిగింది. కొందరు అనవసరంగా ప్రవక్త (స) ఇంటికి వచ్చి చాలాసేపు కూర్చునేవారు. దానివల్ల ప్రవక్త (స)కు చాలా బాధ కలిగేది. (తైసీరుల్ ఖుర్ఆన్)

పర్దా ఆదేశాలు అవతరించబడిన తర్వాత, బంధువులతో ఎలా పర్దాపాటించాలి అనే ప్రశ్న తలెత్తింది. అందువల్ల ఈ వాక్యంలో బంధువులను గురించి పేర్కొనడం జరిగింది. పర్దా అవసరం లేని వారి గురించి సూరె నూర్-13లో పేర్కొనడం జరిగింది. ఇక్కడ దైవభీతిని పాటించమని ఆదేశించటం జరిగింది. పర్దా ఉద్దేశం దైవభీతిలోనే ఉంది. తమ మానాల్ని, పరిశుద్ధతను పరిరక్షించు కోవటానికే ఆదేశించడం జరిగింది. ఎందుకంటే పర్దా నియమాలు మిమ్మల్ని పాపకార్యాల నుండి దూరంగా ఉంచలేవు. ఆ తరువాత ప్రవక్త (స) ఔన్నత్యాన్ని గురించి ప్రస్తావించబడింది. దైవదూతలు కూడా ఆయన్ను దీవిస్తూ ఉంటారు. భూవాసులను కూడా ఆయన కారుణ్యం మరియు శాంతి కొరకు ప్రార్థించమని ఆదేశించటం జరిగింది.

ఒక హదీసులో ప్రవక్త (స) అనుచరులు సలామ్ పద్ధతి మాకు తెలుసునని దరూద్ మాకు నేర్పించమని కోరారు. అప్పుడు ప్రవక్త (స) నమాజులో చదివే దరూద్ ఇబ్రాహీమ్‌ను నేర్పారు. (బుఖారి)

వీటిని వదలి ఇతర దుఆలను పఠించటం ప్రవక్త (స) సాంప్రదాయానికి విరుద్ధం. అదేవిధంగా అజాన్‌కు ముందు పఠించటం కూడా ప్రవక్త సాంప్రదాయానికి విరుద్ధమే. దీనికి ప్రతిఫలం లభించదు. హదీసుల్లో దరూద్ గురించి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ప్రామాణిక హదీసుల ద్వారా నమాజుల్లో దీన్ని పఠించటం తప్పనిసరిగా భావించబడింది. అంటే ప్రతి తషహ్హుద్‌లో దీన్ని పఠించటం తప్పనిసరి. (అహ్‌సనుల్ బయాన్)

వ్యాఖ్యాన కర్తలు ఇలా వ్రాస్తున్నారు: "అల్లాహ్‌ను హింసించడమంటే ఆయనకు కొడుకులు ఉన్నారని భావించటం, జంతువుల విగ్రహాలు తయారు చేసి అందులో సృష్టించే గుణాలు గలవని భావించటం, ఆయన్ను వదలి ఇతరులను ఆరాధించటం. అదేవిధంగా ప్రవక్త (స)ను హింసించడమంటే ఆయన్ను తిట్టడం, ఆయన లోపాలను ఎంచటం, ఆయనగురించి ఆయన కుటుంబం గురించి చెడుగా మాట్లాడటం అని అర్థం.

తబ్‌రీ ఇబ్నె అబ్బాస్ ద్వారా ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త (స)కు సఫియ్య (ర)కు జరిగిన పెళ్ళి సందర్భంగా అసభ్యంగా ప్రవర్తించినవారి గురించి ఈ వాక్యం అవతరించబడింది. అయితే ఈ వాక్యానికి జైనబ్ సంఘటనతో దగ్గరి సంబంధం ఉందని కొందరు భావిస్తున్నారు.

విశ్వాస స్త్రీలను, పురుషులను అనవసరంగా హింసించరాదని వారించబడింది. ఏ విధంగానూ ముస్లిములను హింసించరాదు. ఒకవేళ ఎవరైనా ముస్లిం పాపానికి పాల్పడితే, అతనికి శిక్ష విధిస్తే అది మాత్రం ఒక ముస్లింను హింసించటంలోకి రాదు. అదేవిధంగా ఒక ముస్లిం ఒక ముస్లింతో ప్రతీకారం తీర్చుకుంటే ఇది కూడా హింసించటంగా పరిగణించబడదు.

ఇబ్నె అబీ హాతిమ్ ఆయిషహ్ (ర) ద్వారా ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ఒక ముస్లింని అగౌరవపర్చటం అల్లాహ్ వద్ద అన్నిటికంటే మహాపాపం."

ఒక జంతువును హింసించటం నిషిద్ధమైతే, ఒక ముస్లింని హింసించటం ధర్మసమ్మతం ఎలా కాగలదు? అని ఫుజైల్ బిన్ అయాజ్ అంటున్నారు.

ప్రవక్త (స) కాలంలో స్త్రీలు కాలకృత్యాలకు బయటకు వెళితే, కపటాకారులు వారిని బానిస స్త్రీలుగా భావించి వారిని ఎగతాళి చేసేవారు. అప్పుడు అల్లాహ్ (త) ఈ వాక్యాన్ని అవతరింపజేశాడు. ఇందులో బయటికి వెళ్ళినప్పుడు దుప్పట్లను కప్పుకోవాలని స్త్రీలను ఆదేశించటం జరిగింది. దీనివల్ల అల్లర్లు సృష్టించే కిరాతకులు వారు ఉన్నత కుటుంబాలకు చెందిన స్త్రీలని భావించి హింసించరని ఆదేశించటం జరిగింది.

ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖనం: కాలకృత్యాలకు వెళ్ళినప్పుడు దుప్పట్లు కప్పుకొని బయటకు వెళ్ళమని ముస్లిం స్త్రీలను ఆదేశించటం జరిగింది. ఈ వాక్యం అవతరించబడిన తర్వాత అన్సార్ స్త్రీలు నల్లని దుప్పట్లు ధరించి బయటకి వెళ్ళేవారు. (తబ్‌రీ) (ఇబ్నె అబీహాతిమ్)

కపటాకారుల హింసలకు, కుట్రలకు ప్రవక్త (స), ముస్లిములు చాలా ఆందోళన చెందేవారు. అల్లాహ్ (త) దీన్ని గురించి కపటాకారులను హెచ్చరించటం జరిగింది.

16. అంటే వారిని అల్లాహ్ కారుణ్యం నుండి దూరం చేయడం జరిగిందని, ప్రవక్త మరియు ముస్లిముల ఆగ్రహానికి గురి చేయడం జరిగిందని పేర్కొనడం జరిగింది. అల్లాహ్ వారిని శిక్షించుగాక.

26. ఉపద్రవాలను, కల్లోలాలు లేవనెత్తే కపటాకారుల పట్ల ఎల్లప్పుడూ అల్లాహ్ ఈ విధంగానే ప్రవర్తించటం జరిగింది.

46, 56, 66 వాక్యాల్లో అవిశ్వాసుల పర్యవసానాన్ని గుర్తు చేయటం జరిగింది. వారు ప్రవక్త (స)ను, తీర్పుదినాన్ని తిరస్కరించేవారు. అల్లాహ్ (త) వీరిని తన కారుణ్యానికి దూరం చేశాడు. ఇంకా వారి కొరకు నరకాగ్నిని తయారు చేసి ఉంచాడు. వారు అందులోకి ప్రవేశించి ఎల్లప్పుడూ అందులోనే ఉంటారు. అక్కడ వారికి సహాయకులెవరూ ఉండరు. నరకంలో వారి ముఖాలను కాల్చటం జరుగుతుంది. అప్పుడు వారు ఏడుస్తూ ఉంటారు. విచారిస్తూ ఉంటారు. అప్పుడు వారు ఇహలోకంలో ప్రవక (స)ను అనుసరించి ఉంటే ఎంత బాగుండు అని దుఃఖిస్తూ, చింతిస్తూ ఉంటారు.

అంతేకాక అల్లాహ్‌ను మా నాయకులు విగ్రహారాధన ద్వారా, అవిశ్వాసం ద్వారా మమ్మల్ని మార్గభ్రష్టత్వానికి గురి చేశారని, అందువల్ల వారికి రెట్టింపు శిక్ష విధించమని, వారిని శపించమని ప్రార్థిస్తారు.

ఇమామ్ షౌకానీ ఇలా వ్రాస్తున్నారు: "అంధానుసరణను ఖండించటానికి ఈ వాక్యం వజ్రాయుధం వంటిది. ఇందులో ఇటువంటి వారికి గొప్ప గుణపాఠం ఉంది. ఇటువంటి వారు ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త సాంప్రదాయాలకు దూరంగా ఉండేవారిని అనుసరిస్తారు. ఇంకా వక్రమార్గాన్ని సన్మార్గంగా భావిస్తారు.

53. ఈ వాక్యంలో ముస్లిములు బనీ ఇస్రాయీల్‌లా ప్రవర్తించరాదని అల్లాహ్ (త) హెచ్చరించాడు. వీరు మూసాలో లోపాలను వెదికేవారు. కాని అల్లాహ్ (త) మూసా (అ)లో ఎటువంటి లోపంలేదని చూపాడు. అంటే ఓ ముస్లిములారా! మీరూ మీ ప్రవక్తకు హాని తలపెట్టకండి. జైద్ బిన్ హారిసా మరియు జైనబ్‌ల విడాకులు మరియు ప్రవక్త (స) మరియు జైనబ్‌ల వివాహ సందర్భంగా కొందరు కపటాకారులు, విశ్వాస బలహీనులు ప్రవక్త (స) పట్ల అసభ్యంగా ప్రవర్తించారు.

బనీ ఇస్రాయీల్ మూసా (అ)ను వేధించిన సంఘటనను ఇమామ్ బుఖారీ అబూహురైర (ర) ద్వారా ఉల్లేఖించారు: మూసా (అ) చాలా సిగ్గుపడేవారు. తన శరీరాన్ని ఎప్పుడు కప్పి ఉంచేవారు. మూసా (అ) శరీరంపై

ఏదో లోపం ఉందని. అందువల్లే మూసా (అ) తన శరీరాన్ని ఎవరికంట పడకుండా జాగ్రత్తపడుతున్నారని బనీ ఇస్రాయీల్ ప్రజలకు అనుమానం కలిగింది. ఒకరోజు మూసా (అ) స్నానం చేయటానికి వెళ్ళినప్పుడు తన బట్టలను ఒక బండ రాతిపై పెట్టారు. ఆ బండరాయి అల్లాహ్ ఆదేశంపై బట్టలు తీసుకుని పారిపోసాగింది. మూసా (అ) దాని వెంట పరిగెత్తుతూ ఉన్నారు. చివరికి బనీ ఇస్రాయీల్‌కు చెందిన ఒక వర్గం వద్దకు చేరుకున్నారు. ప్రజలు మూసా (అ) శరీరాన్ని ఎటువంటి లోపం లేనిదిగా చూచారు.

వ్యాఖ్యాన కర్తలు ఇలా రాస్తున్నారు: "ఈ వాక్యంలో ఈ సంఘటన గురించే సూచించడం జరిగింది. బనీ ఇస్రాయీల్ ప్రజలు మూసా (అ)ను అనేక కష్టాలకు గురిచేశారు. అతనిలో లోపాలు వెదికారు.

అతని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. అతనిపై అభాండాలు మోపారు. తౌరాతు చదివితే ఈ విషయాలన్ని తెలుస్తాయి. దైవసందేశ ప్రచార మార్గంలో మూసా (అ) కష్టాలను, నష్టాలను భరించారు.

జైద్ బిన్ హారిసా మరియు జైనబ్ బిన్‌తె జహష్‌ల సంఘటనను సూచిస్తూ అల్లాహ్ (త) ముస్లిములకు రెండు విషయాలనుగూర్చి హితబోధ చేశాడు. అల్లాహ్ విచారణకు, శిక్షకు భయపడుతూ ఉండాలి, విధులను నిర్వర్తించాలి, నిషిద్ధాలకు దూరంగా ఉండాలి. రెండవ విషయం ఏమిటంటే ఎల్లప్పుడూ సత్యాన్ని, న్యాయాన్ని, వాస్తవాన్ని పలకాలి. వీటివల్ల లాభం ఏమిటంటే అల్లాహ్ వారి సత్కార్యాలను స్వీకరిస్తాడు. ఇంకా వారి పాపాలను క్షమించి వేస్తాడు. ఎందుకంటే సత్కార్యాలు పాపాలను తొలగిస్తాయి. చివరగా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపేవారికి ఆదేశాలను పాలించేవారికి, నిషిద్ధాలకు దూరంగా ఉండేవారికి గొప్ప సాఫల్యం లభిస్తుందని, వారికి ఎటువంటి భయమూ ఉండదని వారి మనోకాంక్షలన్నీ తీరుతాయని, నరకం నుండి విముక్తి లభిస్తుందని, శాశ్వత స్వర్గసుఖాలు లభిస్తాయని గొప్ప శుభవార్త ఇవ్వబడింది.

73. పైన పేర్కొన్న విపత్కర పరిణామాలన్నిటినీ పేర్కొనటం జరిగింది. కొందరు విశ్వసిస్తారని, మరికొందరు విశ్వసించరని. అవిశ్వాసాన్ని, విగ్రహారాధనను అనుసరిస్తారని, చేసిన వాగ్దానాన్ని భంగపరుస్తారని, వారందరినీ అల్లాహ్(త) శిక్షిస్తాడని, విశ్వసించేవారిని ఒకవేళ వారి వల్ల పాపాలు జరిగినా, వారు పశ్చాత్తాపం చెందితే అల్లాహ్ (త) వారి పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడని పేర్కొనడం జరిగింది.

# సూరహ్ సబా పరిచయం

సూరహ్ సబా మక్కాలో అవతరించింది. ఇందులో 54 వాక్యాలు ఉన్నాయి. 6 రుకూలు ఉన్నాయి. అవిశ్వాసులు ప్రవక్త (స) సందేశ ప్రచారంపై, పరలోక జీవితంపై, ప్రవక్త (స) దైవదౌత్యంపై అనేక రకాలుగా అభాండాలు, అపనిందలు వేసేవారు. వారి అభ్యంతరాలన్నిటికీ ఇందులో సమాధానాలు ఇవ్వబడ్డాయి. అనేక అభ్యంతరాలకు సాక్ష్యాధారాలతోపాటు సమాధానాలు ఇవ్వడం జరిగింది. కొన్ని చోట్ల వారిని హెచ్చరించడం జరిగింది. ఈ పరంపరలో భాగంగానే దావూద్ (అ), సులైమాన్ (అ), సబాల వృత్తాంతాన్ని పేర్కొనటం జరిగింది. ఇవి మీకు తెలిసిన చరిత్ర సాక్ష్యాలే అని గుర్తు చేయడం జరిగింది.

దావూద్, సులైమాన్‌లకు అల్లాహ్ గొప్పగొప్ప శక్తులను ప్రసాదించాడు. ఇంకా గొప్పగొప్ప వైభవాల్ని ప్రసాదించాడు. ఇటువంటివి అంతకు ముందు ఎవరికీ లభించలేదు. ఇవన్నీ పొంది కూడా వారు అహంకారాన్ని, అహంభావాన్ని అనుసరించలేదు. అల్లాహ్ పట్ల కృతజ్ఞులుగా మెలిగేవారు.

## 1-14 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1 కేవలం అల్లాహ్‌యే స్తోత్రానికి అర్హుడు. ఆయన ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువుకూ స్వామి. పరలోకంలో కూడా ఆయనే స్తోత్రానికి అర్హుడు. ఆయన వివేచనకలవాడు, అన్నీ తెలిసినవాడు. 2 భూమిలోకి ప్రవేశించేదీ, దానినుండి వెలికి వచ్చేదీ, ఆకాశం నుండి దిగేదీ, దానిలోకి ఎక్కేదీ, అంతా ఆయనకు తెలుసు. ఆయన కరుణించేవాడు, క్షమించే వాడూను. 3 ఏదీ, తీర్పుదినం ఇంకా మా మీదకు రావటం లేదే? అని అవిశ్వాసులు అంటారు. వారితో ఇలా అను, “అగోచర జ్ఞాని అయిన నా ప్రభువు సాక్షిగా! అది మీ పైకి తప్పకుండా వస్తుంది. రవ్వంత వస్తువైనా సరే ఆయనకు ఆకాశాలలో రహస్యంగా లేదు, భూమిపైనా గోప్యంగా లేదు. రవ్వకంటే పెద్దదైనా సరే దానికంటే చిన్నదైనా సరే అంతా ఒక స్పష్టమైన గ్రంథంలో రాయబడి ఉన్నది.” 4విశ్వసించి, సత్కా ర్యాలు చేసిన వారికి అల్లాహ్ మంచి ప్రతిఫలం ఇవ్వ టానికి ఈ ప్రళయం వస్తుంది, వారికి క్షమాభిక్ష లభి స్తుంది, గౌరవప్రదమైన ఉపాధి సిద్ధిస్తుంది. 5మా వాక్యాలను అగౌరవపరచ టానికి విశ్వప్రయత్నాలు చేసిన వారికి తీవ్రమైన, వ్యధాభరితమైన శిక్షపడుతుంది. 6 ప్రవక్తా! నీ ప్రభువు తరపునుండి ఏదైతే నీపై అవత రించిందో, అది పూర్తిగా సత్యమనీ, శక్తిమం తుడూ, స్తవనీ యుడూ అయిన దేవుని మార్గం చూపు తుందనీ జ్ఞానులు బాగా గ్రహిస్తారు. 7 అవిశ్వాసులు ప్రజలతో ఇలా అంటారు, ‘మీ శరీరంలోని అణువణువు చెల్లాచెదురై పోయినప్పుడు మీరు మరల సృష్టించ బడతారని తెలియజేసే వ్యక్తిని మీకు చూపించమంటారా? ఈ వ్యక్తి అల్లాహ్ పేరుపై అబద్ధాలు కల్పిస్తున్నాడో లేక ఇతనికి పిచ్చి ఏమైనా పట్టిందో తెలియటం లేదు.” 8 కాదు. వాస్తవానికి పరలోకాన్ని విశ్వసించనివారే శిక్షకు గురి అయ్యేవారు, వారే ఘోరంగా మార్గం తప్పినవారు. 9 వారిని ముందునుంచీ, వెనుకనుంచీ చుట్టుముట్టి ఉన్న భూమ్యాకాశాలను వారు ఎన్నడూ చూడలేదా? మేము కోరితే వారిని భూమిలోకి కూరుకుపోయేలా చేయగలము లేదా ఆకాశఖండాలను కొన్నింటిని వారి మీద పడవేయ గలము. నిస్సందేహంగా దేవుని వైపునకు మరలే ప్రతి దాసుని కొరకు ఇందులో ఒక సూచన ఉన్నది. 10 మేము దావూద్‌కు మా తరపునుండి గొప్ప అనుగ్రహాన్ని ప్రసా దించాము. (మేము ఇలా ఆజ్ఞాపించాము) పర్వతాలారా! ఇతనితో కలిసి కీర్తన చేయండి. ఇలాంటి ఆజ్ఞనే మేము



آياتها (٥٤) سُورَةُ سَبَإٍ مَكِّيَّةٌ (٣٤) (٥٨) ركوعاتها (٦)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الْحَمْدُ لِلَّهِ الَّذِي لَهُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ وَلَهُ
الْحَمْدُ فِي الْآخِرَةِ ۚ وَهُوَ الْحَكِيمُ الْخَبِيرُ ۝ يَعْلَمُ مَا يَلِجُ
فِي الْأَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَاءِ وَمَا
يَعْرُجُ فِيهَا ۚ وَهُوَ الرَّحِيمُ الْغَفُورُ ۝ وَقَالَ الَّذِينَ
كَفَرُوا لَا تَأْتِينَا السَّاعَةُ ۖ قُلْ بَلَىٰ وَرَبِّي لَتَأْتِيَنَّكُمْ
عَالِمِ الْغَيْبِ ۖ لَا يَعْزُبُ عَنْهُ مِثْقَالُ ذَرَّةٍ فِي السَّمَاوَاتِ
وَلَا فِي الْأَرْضِ وَلَا أَصْغَرُ مِنْ ذَٰلِكَ وَلَا أَكْبَرُ إِلَّا فِي
كِتَابٍ مُبِينٍ ۝ لِيَجْزِيَ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ ۚ
أُولَٰئِكَ لَهُمْ مَغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ۝ وَالَّذِينَ سَعَوْا فِي
آيَاتِنَا مُعَاجِزِينَ أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ مِنْ رِجْزٍ أَلِيمٌ ۝
وَيَرَى الَّذِينَ أُوتُوا الْعِلْمَ الَّذِي أُنْزِلَ إِلَيْكَ
مِنْ رَبِّكَ هُوَ الْحَقَّ وَيَهْدِي إِلَىٰ صِرَاطِ الْعَزِيزِ
الْحَمِيدِ ۝ وَقَالَ الَّذِينَ كَفَرُوا هَلْ نَدُلُّكُمْ عَلَىٰ
رَجُلٍ يُنَبِّئُكُمْ إِذَا مُزِّقْتُمْ كُلَّ مُمَزَّقٍ إِنَّكُمْ لَفِي
خَلْقٍ جَدِيدٍ ۝ أَفْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَمْ بِهِ جِنَّةٌ ۗ
بَلِ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ فِي الْعَذَابِ وَالضَّلَالِ
الْبَعِيدِ ۝ أَفَلَمْ يَرَوْا إِلَىٰ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ
مِنَ السَّمَاءِ وَالْأَرْضِ ۚ إِنْ نَشَأْ نَخْسِفْ بِهِمُ الْأَرْضَ
أَوْ نُسْقِطْ عَلَيْهِمْ كِسَفًا مِنَ السَّمَاءِ ۚ إِنَّ فِي ذَٰلِكَ
لَآيَةً لِكُلِّ عَبْدٍ مُنِيبٍ ۝ وَلَقَدْ آتَيْنَا دَاوُودَ مِنَّا
فَضْلًا ۖ يَا جِبَالُ أَوِّبِي مَعَهُ وَالطَّيْرَ ۖ وَأَلَنَّا لَهُ

పక్షులకు కూడా ఇచ్చాము. మేము ఇనుమును అతని కొరకు సుతి మెత్తనిగా చేశాము. 11 ఇలా ఆదేశిస్తూ, 'కవచాలు తయారు చెయ్యి, వాటి వలయాలను సరిగ్గా లెక్క ప్రకారం పేర్చు.'' (దావూద్ ప్రజలారా!) మంచి పనులు చెయ్యండి. మీరు చేస్తున్నదల్లా నేను చూస్తు న్నాను. 12 మేము సులేమాన్‌కు గాలిని వశపరచాము. అది ఉదయం పూట ఒకనెల రోజుల ప్రయాణాన్ని పూర్తి చేయగలిగేది. సాయంకాలం పూట కూడా ఒక నెల రోజుల ప్రయాణాన్ని చేయగలిగేది. మేము ఆయనకు కొరకు కరిగిన రాగి ఊటను ప్రవహింపజేశాము. తమ ప్రభువు ఆదేశానుసారం అతని సన్నిధిలో సేవలు చేసే జిన్నాతు లను మేము అతనికి సహాయకులుగా చేశాము. వారిలో మా ఆజ్ఞను ఉల్లంఘించిన వాడికి మేము జ్వలించే అగ్నిని రుచి చూపేవారము. 13 వారు అతనికి అతను కోరినవన్నీ చేసేవారు, ఎత్తయిన కట్టడాలు, చిత్రాలు, కోనేరులవంటి పెద్దపళ్లాలు, తమస్థానం నుండి కదలని భారీ గిన్నెలు- దావూద్ ప్రజలారా! కృతజ్ఞతతో పనిచేయండి, నా దాసు లలో కృతజ్ఞతలు తెలిపేవారు అతి తక్కువే. 14. ఆ తరువాత సులేమాన్‌పై మేము మరణ నిర్ణయాన్ని అమలు జరిపినప్పుడు, జిన్నాతులకు అతని మరణం గురించి తెలియజేసిన వస్తువు అతని చేతి కర్రను తింటూ ఉన్న చీడపురుగు తప్ప మరొకటేదీకాదు, ఈ విధంగా సులేమాన్ పడిపోగా, తమకు అగోచర విషయాలు తెలిసి ఉంటే ఈ అవమానకరమైన ఈ బాధకు గురి అయి ఉండే వారముకాము అని జిన్నాతులకు స్పష్టంగా తెలిసి పోయింది.

الْحَدِيدَ ۝ أَنِ اعْمَلْ سَابِغَاتٍ وَقَدِّرْ فِي السَّرْدِ ۖ وَاعْمَلُوا
صَالِحًا ۖ إِنِّي بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝ وَلِسُلَيْمَانَ الرِّيحَ
غُدُوُّهَا شَهْرٌ وَرَوَاحُهَا شَهْرٌ ۖ وَأَسَلْنَا لَهُ عَيْنَ
الْقِطْرِ ۖ وَمِنَ الْجِنِّ مَنْ يَعْمَلُ بَيْنَ يَدَيْهِ بِإِذْنِ رَبِّهِ ۖ
وَمَنْ يَزِغْ مِنْهُمْ عَنْ أَمْرِنَا نُذِقْهُ مِنْ عَذَابِ السَّعِيرِ ۝
يَعْمَلُونَ لَهُ مَا يَشَاءُ مِنْ مَحَارِيبَ وَتَمَاثِيلَ وَجِفَانٍ
كَالْجَوَابِ وَقُدُورٍ رَاسِيَاتٍ ۚ اعْمَلُوا آلَ دَاوُودَ شُكْرًا ۚ
وَقَلِيلٌ مِنْ عِبَادِيَ الشَّكُورُ ۝ فَلَمَّا قَضَيْنَا عَلَيْهِ
الْمَوْتَ مَا دَلَّهُمْ عَلَىٰ مَوْتِهِ إِلَّا دَابَّةُ الْأَرْضِ تَأْكُلُ
مِنْسَأَتَهُ ۖ فَلَمَّا خَرَّ تَبَيَّنَتِ الْجِنُّ أَنْ لَوْ كَانُوا يَعْلَمُونَ
الْغَيْبَ مَا لَبِثُوا فِي الْعَذَابِ الْمُهِينِ ۝

---

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో అల్లాహ్‌యే ఈ విశ్వానికి సృష్టికర్త అని, పాలకుడని పేర్కొనడం జరిగింది. ఆయనకు విశ్వంలోని ప్రతి ఒక్క రవ్వ గురించి కూడా తెలుసు. ఎవరు మంచివారు, మరెవరు చెడ్డవారు అనేది అల్లాహ్‌కే తెలుసు. అందువల్ల పరలోకంలో మంచివారికి స్వర్గం లభిస్తుంది, చెడ్డవారికి నరకం దక్కుతుంది. తీర్పుదినం రాదని ప్రగల్భాలు పలుకుతున్న వారు అసత్యం పలుకుతున్నారు. మరికొందరు ఇతరుల సిఫారసు ద్వారా తప్పించుకుంటామని భావిస్తున్నారు. వీరిదీ దురాలోచనే. ఒక వ్యక్తి చెడ్డవాడని, అవిశ్వాసి అని, విగ్రహారాధకుడని అల్లాహ్‌కు తెలుసు. మరెలా శిక్ష నుండి తప్పించుకోగలడు.

**1-14 వాక్యాల వ్యాఖ్యానం:** 1- స్తోత్రం, గౌరవం అల్లాహ్ కొరకే అల్లాహ్‌యే గౌరవోన్నతుడు. ఇహపరాల్లో పొగడ్తలు, ప్రశంసలు ఆయనకే చెందుతాయి. భూమ్యాకాశాల్లో ఆయన్నే స్మరించడం జరుగుతూ ఉంటుంది. ప్రాణులకు ఆయనే అనుగ్రహాలు, కానుకలు, ఉపకారాలు ప్రసాదించాడు. ఇదంతా ఆయన అనుగ్రహం వల్లే జరుగుతుంది. ఆయనే విశ్వానికంతటికీ స్వామి. యజమాని, అందరి పాలకుడు ఆయనే. ఖసస్: 7-82లో కూడా ఈ విషయాన్నే గుర్తుచేయటం జరిగింది. విశ్వంలోని సర్వాధికారాలన్నీ ఆయనకే చెందుతాయి. అల్లాహ్‌యే అగోచర జ్ఞానం గలవాడు. మానవుడు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ తన దాసుల పట్ల ఎంతో

కరుణామయుడు. అందువల్లే విశ్వాసులు పాపకార్యాలు చేసిన తరువాత కూడా పశ్చాత్తాపం చెందితే వారిని వెంటనే క్షమిస్తాడు. అయితే విశ్వాసులు ఆయన్నే నమ్ముకుంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అవిశ్వాసులకు మరణానంతరం ప్రజలు ఎలా సజీవపరచబడుదురు అనే విషయంపై నమ్మకం కలిగేది కాదు. అల్లాహ్‌కు భూమిలో ఉన్న ప్రతి వస్తువు గురించి తెలుసు. ఏ పదార్థం ఎక్కడున్నా అల్లాహ్ ఆదేశాన్ననుసరించే పనిచేస్తుంది. అదే విధంగా క్రిందికి వెళ్ళే ఆత్మలు, పైకి వచ్చే ఆత్మలు అన్ని అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉన్నాయి. మరి సందేహం ఎక్కడుంది? (తైసీరుల్ ఖుర్ఆన్)

పరలోక తిరస్కారం: ఖుర్ఆన్‌లో మూడు చోట్ల ప్రమాణం చేసి ప్రళయం తప్పకుండా రానున్నదని స్పష్టపర్చబడింది. (యూనుస్-53), (అల్ఆరాఫ్: 7-64), అదే విధంగా మరోచోట కూడా పేర్కొనడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

దావూద్ (అ)కు ప్రత్యేక అనుగ్రహాలు దైవదౌత్యం, జబూర్ ప్రసాదించబడ్డాయని పేర్కొనబడింది. దావూద్ (అ) అల్లాహ్‌ను స్మరించేటప్పుడు కొండలు, పిచ్చుకలు ఆయనతోపాటు అల్లాహ్‌ను కీర్తించేవి. మరో విశేషం ఏమిటంటే అల్లాహ్ (త) ఇనుమును దావూద్ చేతిలో క్రొవ్వుగా మార్చివేశాడు. ఆయన దానితో రకరకాల ఆయుధాలు, యుద్ధసామగ్రి తయారు చేసేవారు. ఇంకా ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థించేవారు. అల్లాహ్ (త) అందరినీ కనిపెట్టి ఉన్నాడు. తీర్పు దినం నాడు విచారణ జరిపి తగిన ప్రతిఫలం ప్రసాదిస్తాడు. అల్లాహ్ (త) సులైమాన్ కొరకు గాలిని నియమించాడు. ఆయన గాలిలో ప్రయాణం చేసేవారు. ఒక దినంలో రెండు నెలల ప్రయాణం చేసేవారు. అతని కొరకు ఇత్తడి ఊట ప్రభవింపజేయడం జరిగింది. దానితో అతడు రకరకాల వస్తుసామగ్రి తయారు చేసేవారు. జిన్నులు అతనికి విధేయులై ఉండేవారు. అతని సూచనల మేరకు కార్యాలు నెరవేర్చేవారు. అంతేకాక సులైమాన్‌కు అవిధేయత చూపిన వారికి తీర్పుదినం నాడు కఠిన శిక్షకు గురిచేస్తామని హెచ్చరించడం జరిగింది.

ఆ తరువాత మేము సులైమాన్‌పై, కృతజ్ఞత చూపమని ఎల్లప్పుడూ అల్లాహ్ ఆరాధనలో నిమగ్నమయి ఉండమని నమాజ్ స్థాపించమని, జకాత్ చెల్లించమని, ఆదేశాలను, నిషిద్ధాలను దృష్టిలో ఉంచమని ఆదేశించామని అల్లాహ్ (త) పేర్కొన్నాడు.

వ్యాఖ్యానకర్తలు ఇలా పేర్కొన్నారు: 'అల్లాహ్ (త) అనుగ్రహాలకు, ఉపకారాలకు కృతజ్ఞతగా సత్కార్యాలు చేయాలని ఆదేశించడం జరిగింది. అల్లాహ్‌కు కృతజ్ఞులై ఉండాలి. కృతజ్ఞతలు ఆచరణల ద్వారా తెలుపుకోవాలి. కేవలం నోటితో పలికితేచాలదు. అయితే చాలా కొద్దిమంది మాత్రమే కృతజ్ఞులై ఉంటారు.

ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం: సులైమాన్ (అ)కు అతని మరణ సమయం ఆసన్నమయినదని తెలియపర్చబడింది. అప్పుడు సులైమాన్ (అ), "ఓ నా ప్రభూ! నా మరణవార్త జిన్నులకు తెలియనివ్వకు. అప్పుడు ప్రజలు జిన్నులకు అగోచర జ్ఞానం లేదని తెలుసుకుంటారు" అని ప్రార్థించారు. ఆ తరువాత సులైమాన్ (అ) తన చేతి కర్ర సహాయంతో నమాజ్ చదవసాగారు. ఆ స్థితిలోనే అతనికి మరణం సంభవించింది. జిన్నులు తమ పని తాము చేస్తూ ఉన్నారు. చాలా కాలం వరకు జిన్నులకు సులైమాన్ మరణవార్త తెలిరాలేదు. అల్లాహ్ ఆదేశంపై ఒక చీడపురుగు అతని చేతికర్రను క్రింది నుండి తినేసింది. ఆ వెంటనే సులైమాన్ (అ) మృతదేహం క్రిందపడిపోయింది. అప్పుడు సులైమాన్ (అ) మరణించారని జిన్నులకు తెలిసింది. అప్పుడు, 'ఒకవేళ మాకు అగోచర జ్ఞానమే గనుక ఉంటే మేము ఈ నరకయాతనలో ఉండేవారం కాము' అని పరస్పరం తెలుపుకున్నారు. ఇదంతా ఎందుకు జరిగిందంటే సులైమాన్ (అ) కాలంలో జిన్నులకు అగోచర జ్ఞానం ఉందని ప్రజలు భావించేవారు. ఈ వాక్యాల ద్వారా దీన్ని ఖండించటం జరిగింది.

పై వాక్యంలో అల్లాహ్‌కు కృతజ్ఞులైన దాసులనుగూర్చి ప్రతిఫలంగా వారిపై కురిపించిన అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించటం జరిగింది. ఇప్పుడు అల్లాహ్ (త) తన ప్రత్యేక అనుగ్రహాలను కురిపించిన జాతిని గురించి పేర్కొనడం జరిగింది. కాని వారు **అవిశ్వాసానికి, కృతఘ్నతకు పాల్పడ్డారు.** ఫలితంగా వారి నుండి అనుగ్రహాలన్నిటినీ వెనక్కి తీసుకోవటం జరిగింది. వారిని అవమానకరమైన **బలహీనస్థితికి** చేర్చటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

## 15-33 వాక్యాల అనువాదం:

15 సబాకొరకు స్వయంగా వారి స్వస్థలంలోనే ఒక సూచన ఉండేది; కుడిప్రక్కా, ఎడమప్రక్కా రెండు వైపులా రెండు తోటలు; మీ ప్రభువు ప్రసాదించిన దానిని తినండి. **ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉండండి;** దేశమేమో మంచిది, పవిత్రమైనది. ప్రభువేమో మన్నించేవాడు, 16 అయినప్పటికీ వారు విముఖత చూపారు. చివరకు మేము వారిపైకి కట్టలుతెంచే వరదను పంపాము, వారి పూర్వపు రెండుతోటల స్థానంలో మరో రెండు తోటలను వారికి ఇచ్చాము. వాటిలో చేదుపండ్లు; ఝావుక వృక్షాలు ఉండేవి, కొన్ని రేగిచెట్లు కూడా ఉండేవి. 17 ఇది వారి అవిశ్వాసానికి మేము వారికిచ్చిన ప్రతిఫలం. కృతఘ్నుడైన మానవుడికి తప్ప ఇటువంటి ప్రతిఫలాన్ని మేము మరెవ్వరికీ ప్రసాదించాము. 18 మేము వారికీ, మేము శుభాలు ప్రసాదించిన పట్టణాలకూ మధ్య స్పష్టంగా కనిపించే జనపదాలు స్థాపించాము. వాటిలో ప్రయాణ దూరాలను ఒక అంచనా ప్రకారం ఏర్పాటు చేశాము. "ఈ మార్గాలలో రేయింబవళ్లు సురక్షితంగా ప్రయాణం చేయండి" 19 కాని వారు, "మా ప్రభూ! మా ప్రయాణ దూరాలను పొడిగించు" అని అన్నారు. వారు తమకు తామే అన్యాయం చేసుకున్నారు. చివరకు మేము వారిని ఒక గాథగా మిగిల్చాము, చెల్లాచెదరు చేసి వేశాము. నిశ్చయంగా ఇందులో సహనశీలుడూ, కృతజ్ఞుడూ అయిన ప్రతి వ్యక్తికీ సూచనలు ఉన్నాయి. 20 వారి విషయంలో షైతాన్ తన అనుమానం నిజమైనదని తెలుసుకున్నాడు. వారు అతడినే అనుసరించారు, విశ్వాసులైన ఒక చిన్నవర్గం వారు తప్ప. 20 షైతానుకు వారిపై ఎలాంటి అధికారమూ లభించిఉండలేదు. కాని ఇదంతా ఎందుకు జరిగిందంటే, పరలోకాన్ని విశ్వసించినవాడని, దానిని గురించి సంశయపడినవాడిని మేము చూడ గోరాము. నీ ప్రభువు ప్రతి విషయాన్నీ కనిపెట్టి ఉన్నాడు. 22 (ప్రవక్తా! ఈ ముష్రిక్కులతో) ఇలా అను, 'అల్లాహ్‌ను కాదని మీరు ఆరాధ్యులుగా భావించిన వారిని పిలిచి చూడండి. వారు ఆకాశాలలోగాని, భూమిలోగాని,

لقد كان

لِسَبَإٍ فِي مَسْكَنِهِمْ آيَةٌ جَنَّتَانِ عَنْ يَمِينٍ وَشِمَالٍ ۖ
كُلُوا مِنْ رِزْقِ رَبِّكُمْ وَاشْكُرُوا لَهُ ۚ بَلْدَةٌ طَيِّبَةٌ وَ
رَبٌّ غَفُورٌ ۝١٥ فَأَعْرَضُوا فَأَرْسَلْنَا عَلَيْهِمْ سَيْلَ الْعَرِمِ
وَبَدَّلْنَاهُمْ بِجَنَّتَيْهِمْ جَنَّتَيْنِ ذَوَاتَيْ أُكُلٍ خَمْطٍ وَ
أَثْلٍ وَشَيْءٍ مِنْ سِدْرٍ قَلِيلٍ ۝١٦ ذَٰلِكَ جَزَيْنَاهُمْ بِمَا كَفَرُوا ۖ
وَهَلْ نُجَازِي إِلَّا الْكَفُورَ ۝١٧ وَجَعَلْنَا بَيْنَهُمْ وَبَيْنَ
الْقُرَى الَّتِي بَارَكْنَا فِيهَا قُرًى ظَاهِرَةً وَقَدَّرْنَا فِيهَا
السَّيْرَ ۖ سِيرُوا فِيهَا لَيَالِيَ وَأَيَّامًا آمِنِينَ ۝١٨ فَقَالُوا
رَبَّنَا بَاعِدْ بَيْنَ أَسْفَارِنَا وَظَلَمُوا أَنْفُسَهُمْ فَجَعَلْنَاهُمْ
أَحَادِيثَ وَمَزَّقْنَاهُمْ كُلَّ مُمَزَّقٍ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ
لِكُلِّ صَبَّارٍ شَكُورٍ ۝١٩ وَلَقَدْ صَدَّقَ عَلَيْهِمْ إِبْلِيسُ
ظَنَّهُ فَاتَّبَعُوهُ إِلَّا فَرِيقًا مِنَ الْمُؤْمِنِينَ ۝٢٠ وَمَا كَانَ
لَهُ عَلَيْهِمْ مِنْ سُلْطَانٍ إِلَّا لِنَعْلَمَ مَنْ يُؤْمِنُ بِالْآخِرَةِ
مِمَّنْ هُوَ مِنْهَا فِي شَكٍّ ۗ وَرَبُّكَ عَلَىٰ كُلِّ شَيْءٍ حَفِيظٌ ۝٢١
قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُمْ مِنْ دُونِ اللَّهِ ۖ لَا يَمْلِكُونَ
مِثْقَالَ ذَرَّةٍ فِي السَّمَاوَاتِ وَلَا فِي الْأَرْضِ وَمَا لَهُمْ

రవ్వంత వస్తువుకు కూడా యజమానులుకారు. ఇంకా వారు భూమ్యాకాశాల ఆధిపత్యంలో భాగస్వాములుకారు. వారిలో ఎవ్వడూ అల్లాహ్‌కు సహాయకుడూకాడు, 23 అల్లాహ్ ఏ వ్యక్తి విషయంలో సిఫారసుకు అనుమతి ఇచ్చాడో, ఆ వ్యక్తికి తప్ప మరెవ్వరికి ఏ సిఫారసూ అల్లాహ్ సమక్షంలో లాభదాయకం కాదు, చివరకు ప్రజల హృదయాలనుండి భయం తొలగిపోయినప్పుడు, వారు (సిఫారసు చేసే వారిని) 'మీ ప్రభువు ఏమని సమాధానం పలికాడు?' అని అడుగుతారు. వారు, 'సరైన సమాధానమే పలికాడు, ఆయన మహిమాన్వితుడు, మహోన్నతుడూను' అని చెబుతారు. 24 (ప్రవక్తా!) వారిని లా అడుగు, "ఆకాశాల నుండి, భూమి నుండీ మీకు ఉపాధిని ఎవడు ఇస్తున్నాడు?" ఇలా అను, "అల్లాహ్‌యే. ఇప్పుడు నిశ్చయంగా మేమో, మీరో ఎవరో ఒకరు మాత్రమే సన్మార్గంలో ఉన్నాము లేదా స్పష్టమైన మార్గభ్రష్టత్వంలో పడి ఉన్నాము." ఇంకా వారితో ఇలా అను, మేము చేసిన తప్పులను గురించి మిమ్మల్ని ఏమాత్రం ప్రశ్నించటం జరగదు, మీరు చేస్తూ ఉన్న దానిని గురించి మమ్మల్నీ అడగటం జరగదు." ఇలా అను, "మన ప్రభువు మనల్ని సమావేశపరుస్తాడు; తరువాత మన మధ్య సరైన తీర్పు చేస్తాడు. ఆయన సమస్తజ్ఞాని అయిన న్యాయాధిపతి." 27 వారితో ఇలా అను, "ఆయనకు భాగస్వాములుగా మీరు కలిపిన ఆ శక్తులేవో నాకూ కొంచెం చూపించండి." ఎంతమాత్రం కాదు అల్లాహ్ మాత్రమే శక్తిమంతుడు వివేకవంతుడూను. 28. ఓ ప్రవక్తా! మేము నిన్ను సర్వమానవులకు శుభవార్తను ఇచ్చేవాడుగా, హెచ్చరిక చేసేవాడుగా నియమించి పంపాము. కాని చాలా మంది మానవులు దీనిని ఎరుగరు. 29 వారు నీతో ఇలా అంటారు, "నీవు నిజాయితీపరుడవే అయితే, ఆ (ప్రళయ) వాగ్దానం ఎప్పుడు నెరవేరుతుంది?" 30 ఇలా అను, 'మీ కొరకు ఆ దినపు గడువు నిర్ణయమయ్యే ఉన్నది. దాని రాకను మీరు ఒకగంట ఆలస్యమూ చేయలేరు, ఒక గంట ముందూ చేయలేరు." 31 ఈ అవిశ్వాసులు ఇలా అంటున్నారు, "మేము ఈ ఖుర్ఆన్‌ను ఎన్నటికీ విశ్వసించము. దీనికి పూర్వం వచ్చిన ఏ గ్రంథాన్నీ అంగీకరించము." ఈ దుర్మార్గులు తమ ప్రభువు సమక్షంలో నిలబడినప్పటి స్థితిని నీవు చూస్తే ఎంత బాగుండును! అప్పుడు వారు ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటూ ఉంటారు. ప్రపంచంలో అణగద్రొక్కబడిన వారు పెద్దలమనుకున్న వారితో, 'మీరు లేకపోయి

فِيهِمَا مِن شِرْكٍ وَمَا لَهُ مِنْهُم مِّن ظَهِيرٍ ۝ وَلَا تَنفَعُ
الشَّفَاعَةُ عِندَهُ إِلَّا لِمَنْ أَذِنَ لَهُ حَتَّىٰ إِذَا فُزِّعَ عَن
قُلُوبِهِمْ قَالُوا مَاذَا قَالَ رَبُّكُمْ قَالُوا الْحَقَّ وَهُوَ الْعَلِيُّ
الْكَبِيرُ ۝ قُلْ مَن يَرْزُقُكُم مِّنَ السَّمَاوَاتِ وَالْأَرْضِ قُلِ
اللَّهُ وَإِنَّا أَوْ إِيَّاكُمْ لَعَلَىٰ هُدًى أَوْ فِي ضَلَالٍ مُّبِينٍ ۝
قُل لَّا تُسْأَلُونَ عَمَّا أَجْرَمْنَا وَلَا نُسْأَلُ عَمَّا تَعْمَلُونَ ۝
قُلْ يَجْمَعُ بَيْنَنَا رَبُّنَا ثُمَّ يَفْتَحُ بَيْنَنَا بِالْحَقِّ وَهُوَ الْفَتَّاحُ
الْعَلِيمُ ۝ قُلْ أَرُونِيَ الَّذِينَ أَلْحَقْتُم بِهِ شُرَكَاءَ كَلَّا
بَلْ هُوَ اللَّهُ الْعَزِيزُ الْحَكِيمُ ۝ وَمَا أَرْسَلْنَاكَ إِلَّا كَافَّةً
لِّلنَّاسِ بَشِيرًا وَنَذِيرًا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ۝
وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ۝
قُل لَّكُم مِّيعَادُ يَوْمٍ لَّا تَسْتَأْخِرُونَ عَنْهُ سَاعَةً وَلَا
تَسْتَقْدِمُونَ ۝ وَقَالَ الَّذِينَ كَفَرُوا لَن نُّؤْمِنَ بِهَٰذَا
الْقُرْآنِ وَلَا بِالَّذِي بَيْنَ يَدَيْهِ وَلَوْ تَرَىٰ إِذِ الظَّالِمُونَ
مَوْقُوفُونَ عِندَ رَبِّهِمْ يَرْجِعُ بَعْضُهُمْ إِلَىٰ بَعْضٍ
الْقَوْلَ يَقُولُ الَّذِينَ اسْتُضْعِفُوا لِلَّذِينَ اسْتَكْبَرُوا

لَوْلَآ اَنْتُمْ لَكُنَّا مُؤْمِنِيْنَ ﴿٣١﴾ قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْا
لِلَّذِيْنَ اسْتُضْعِفُوْٓا اَنَحْنُ صَدَدْنٰكُمْ عَنِ الْهُدٰى
بَعْدَ اِذْ جَآءَكُمْ بَلْ كُنْتُمْ مُّجْرِمِيْنَ ﴿٣٢﴾ وَقَالَ الَّذِيْنَ
اسْتُضْعِفُوْا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْا بَلْ مَكْرُ الَّيْلِ وَالنَّهَارِ
اِذْ تَاْمُرُوْنَنَآ اَنْ نَّكْفُرَ بِاللّٰهِ وَنَجْعَلَ لَهٗٓ اَنْدَادًا ۭ وَ
اَسَرُّوا النَّدَامَةَ لَمَّا رَاَوُا الْعَذَابَ ۭ وَجَعَلْنَا الْاَغْلٰلَ
فِيْٓ اَعْنَاقِ الَّذِيْنَ كَفَرُوْا ۭ هَلْ يُجْزَوْنَ اِلَّا مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿٣٣﴾

నట్లయితే మేము విశ్వాసులమై ఉండేవారము" అని అంటారు. 32 ఆ పెద్దలమనుకున్న వారు, అణగద్రొక్క బడిన వారికి ఇలా జవాబు ఇస్తారు, "మీ వద్దకు వచ్చిన సన్మార్గాన్ని అవలంబించకుండా మేము మిమ్మల్ని ఆపామా? లేదు. మీ అంతట మీరే అపరాధులు, అహంకారులు. 33 ఆ బలహీనులు ఇలా అంటారు, "కాదు, ఇది మీరు అహోరాత్రులు పన్నిన కుట్ర. అల్లాహ్‌ను తిరస్కరించండి అనీ ఇతరులను భాగస్వాములు చెయ్యండి అనీ మీరు మాకు బోధించారు." చివరకు వారు శిక్షను చూసినప్పుడు, తమ మనస్సులలో పశ్చాత్తాప పడతారు. మేము ఈ అవిశ్వాసుల మెడలకు రాతిబండలు వేస్తాము. ప్రజలకు వారి కర్మలు ఎలాంటివో అలాంటి ప్రతిఫలమే దొరుకుతుంది. దానికి భిన్నమైన ప్రతిఫలాన్ని వారికి ఇవ్వటం సాధ్యమా?

**వాక్యాల సంబంధం :** వెనుకటి వాక్యాల్లో దావూద్ (అ)కు, సులైమాన్ (అ)కు గొప్పరాజ్యాన్ని, జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రసాదించటం జరిగిందని పేర్కొనబడింది. వారు అల్లాహ్ అనుగ్రహాలను పొంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దీనికారణంగా వారిపై అల్లాహ్ శుభాలు కురుస్తూ ఉన్నాయి. ఈ వాక్యాల్లో సబా నగరం వారికి కూడా అనుగ్రహాలను ప్రసాదించటం జరిగిందని, పంటలు, పొలాలు, వనాలు, తోటలు సస్యశ్యామలమైన దేశం ప్రసాదించటం జరిగిందని, కాని వాటిని పొంది వారు అవిధేయతకు పాల్పడ్డారని, ఫలితంగా వారిని దైవశిక్షకు గురిచేయడం జరిగింది. ఇప్పుడు ఈ రెండు ఉదాహరణలను మక్కా అవిశ్వాసుల ముందు ఉంచడం జరిగింది. వీరు ఏమార్గాన్నయినా అనుసరించగలరు. విశ్వసించటం, తిరస్కరించటం వారి చేతుల్లోనే ఉందని పేర్కొనడం జరిగింది.

**15-33 వాక్యాల వ్యాఖ్యానం:** సబా ఒక జాతి పేరు. ఈ జాతిని సబా అనే పేరుగల రాణి ఏలుతూ ఉండేది. వారు సులైమాన్ కాలంలో ఇస్లాం స్వీకరించారు. ఈనాడు దీన్ని యమన్ అంటారు. ఇది సస్యశ్యామలమైన దేశం. ఈ దేశం వ్యాపార కేంద్రంగా ఉండేది. ఈ దేశంలో మానవ అభివృద్ధికి కావలసిన వనరులన్నీ ఉండేవి. నగరానికి రెండు వైపుల కొండలు పర్వతాలు ఉండేవి. ఫలితంగా నీరు నదుల ద్వారా, కాలువల ద్వారా నగరంలోకి వచ్చేది. ఈ దేశంలో తోటలు వనాలు ఎప్పుడూ నిండుగా ఉండేవి. ఎటుచూసినా పచ్చనిచెట్లు కనబడేవి.

(ఫత్‌హుల్‌ఖదీర్) (అహ్‌సనుల్‌బయాన్)

అల్లాహ్ (త) వారికి లెక్కలేనన్ని అనుగ్రహాలను ప్రసాదించాడు. మీ ప్రభువు ప్రసాదించిన ఆహారాన్ని తిని, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సత్కార్యాలు చేస్తూ ఉండమని, పాపాలకు దూరంగా ఉండమని ఆదేశించాడు. కాని వారు కృతజ్ఞులుగా మెలిగేబదులు కృతఘ్నుతకు పాల్పడ్డారు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలకు అవిధేయత చూపారు. ఫలితంగా వారు నిర్మించిన ఆనకట్టలను అల్లాహ్ నాశనం చేశాడు. వర్షపునీరు నగరంలోనికి ప్రవేశించింది. ఇళ్ళన్నీ మునిగిపోయాయి. నగర వ్యవస్థ అంతా అస్తవ్యస్థం అయిపోయింది. ప్రజలు అక్కడి నుండి పారిపోయారు. కష్టాలకు, నష్టాలకు గురయ్యారు.

17. వారి కృతఘ్నుతకు బదులుగా వారిని ఈ విధంగా శిక్షించటం జరిగిందని, అల్లాహ్ (త)కు కృతజ్ఞతలు చూపని వారి నుండి అల్లాహ్ (త) తన అనుగ్రహాలను వెనక్కి తీసుకుంటాడని, కష్టాలకు నష్టాలకు గురిచేస్తాడని హెచ్చరించడం జరిగింది.

మొదట అల్లాహ్ (త) సబా జాతికి ప్రసాదించిన అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించాడు. ఆ తరువాత వారి అవిశ్వాసం వల్ల వారిని ఆపదలకు, కష్టాలకు గురిచేయటాన్ని ప్రస్తావించాడు. ఇప్పుడు వారి పట్టణాలనుగురించి ప్రస్తావిస్తున్నాడు. అల్లాహ్ (త) వీరికి సౌకర్యాలన్ని కల్పించాడు. ప్రతి వస్తువు వీరికి అందుబాటులో ఉండేది. ఈ కాలంలో యమన్ మరియు షామ్‌లలో 4,700 పట్టణాలు ఉండేవని ప్రతీతి. అల్లాహ్‌కు వీరి ప్రవర్తన ఏమాత్రం నచ్చలేదు. వీరి పట్టణాలను శిథిలాలుగా మార్చివేశాడు. వారి వాస్తవాలను కథలుగా మార్చివేశాడు. ఈ సంఘటనల్లో, విశ్వాసులకొరకు ఎన్నో గుణపాఠాలు, హితబోధలు ఉన్నాయని అల్లాహ్ (త) ఆదేశించాడు . (తైసీరుర్రహ్మాన్)

అంటే షైతాను మానవుల్ని ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా ప్రేరేపిస్తాడు. ప్రజలను ఏమాత్రం బలవంతం చేయడు. వారిని నిశ్శహాయతకు గురిచేయడు. అయితే ప్రజలను మోసం చేసి తీరని కోరికలను కల్పిస్తాడు. ఈ విధంగా మానవుల్ని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. ప్రజలు వాడి అసత్యవాగ్దానాలను నమ్మి వాడి మోసాలకు గురిఅవుతారు.

అల్లాహ్ (త) ప్రజల్ని షైతాన్‌కు గురిచేసే వివేకాన్ని తెలుపుతున్నాడు. దీనివల్ల విశ్వాసి ఎవరో అవిశ్వాసి ఎవరో పుణ్యాత్ములెవరో, పాపాత్ములెవరో తేలిపోతుంది. ప్రతి వస్తువుకూ అల్లాహ్‌యే రక్షకుడని, అయితే అల్లాహ్ రక్షణ ఉండి కూడా చాలా మంది మార్గభ్రష్టత్వానికి గురిఅవుతారని, కాని విశ్వాసి మాత్రం అల్లాహ్ రక్షణ పొంది షైతాన్ కుట్రలకు గురికాడని తెలపటం జరిగింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

ఇబ్లీస్ ఆదమ్ సంతానంలోని చాలా మందిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. నేను అన్ని వైపుల నుండి మానవులను ప్రేరేపిస్తానని, వారిని పాపాత్ములుగా తీర్చిదిద్దుతానని, వారిలో చాలా మంది కృతఘ్నుతకు పాల్పడతారని ఛాలెంజ్‌చేశాడు. (అల్ ఆరఫ్: 61-71) (అహ్‌సనుల్ బయాన్)

అల్లాహ్ అనుమతి లేకుండా ఎవరూ సిఫారసు చేయలేరు. తీర్పుదినం నాడు అల్లాహ్ అనుమతి లేకుండా ఎవరూ తమ పెదవిని కూడా కదపలేరు. దీని గురించి (అల్ బఖరహ్: 2-55) (నజ్మ్-26), (12-82)లలో పేర్కొనడం జరిగింది. అల్లాహ్ (త) అనుమతి ఇచ్చిన వారే సిఫారసు చేయగలరు. ఎవరి కొరకు అనుమతి ఇస్తే వారికొరకే సిఫారసు చేయడం జరుగుతుంది. తీర్పుదినం నాడు మానవులు, జిన్నులు, దైవదూతలు భయంతో వణికిపోతూ ఉంటారు.

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "నేను సజ్దాలో పడిపోతాను. అల్లాహ్ కోరినంత వరకు సజ్దాలోనే ఉంటాను. ఆ తరువాత ఓ ముహమ్మద్! తల ఎత్తు నీ విన్నపం స్వీకరించబడుతుంది. ఏమి కావాలో అడుగు. ఇవ్వబడు తుంది. సిఫారసు చేయి సిఫారసు స్వీకరించబడుతుంది అని పలకబడుతుంది. ఆ తరువాత దైవదూతల నుండి భయం క్రమంగా పోతూఉంటుంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

## 34-54 వాక్యాల అనువాదం:

34 మేము హెచ్చరిక చేసే వానిని ఏదైన ఆ పట్టణానికి పంపినప్పుడు, ఆ పట్టణంలోని సంపన్నులు, "నీవు తీసుకొనివచ్చిన సందేశాన్ని మేము విశ్వసించము" అని అనకుండా ఉండటం అనేది ఎన్నడూ జరగలేదు. 35 వారు ఎల్లప్పుడు ఇలానే అన్నారు, "మేము నీకంటే ఎక్కువ సంపదనూ, ఎక్కువ సంతానాన్నీ కలిగి ఉన్నాము. మేము ఎంతమాత్రం శిక్షింపబడేవారముకాము." 36 ప్రవక్తా! వారితో ఇలా అను, "నా ప్రభువు తనకు ఇష్టమైన వారికి విస్తారంగా ఉపాధిని ప్రసాదిస్తాడు, తనకు ఇష్టమైన వారికి

وَمَآ اَرْسَلْنَا فِىْ قَرْيَةٍ مِّنْ نَّذِيْرٍ اِلَّا قَالَ
مُتْرَفُوْهَآ اِنَّا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ كٰفِرُوْنَ ۝ وَقَالُوْا نَحْنُ
اَكْثَرُ اَمْوَالًا وَّاَوْلَادًا وَّمَا نَحْنُ بِمُعَذَّبِيْنَ ۝ قُلْ اِنَّ رَبِّىْ
يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ
لَا يَعْلَمُوْنَ ۝ وَمَآ اَمْوَالُكُمْ وَلَآ اَوْلَادُكُمْ بِالَّتِىْ

ఆచితూచి ఇస్తాడు. కాని చాలా మంది దీని యదార్థాన్ని గ్రహించరు." 37 మిమ్మల్ని మాకు దగ్గర చేసేది, మీ సంపదకానీ, మీ సంతానంకానీ కాదు, విశ్వసించి సత్కార్యాలు చేసేవారు మాత్రమే మాకు దగ్గరవుతారు. ఇటువంటి వారికే తాము చేసినదానికి రెట్టింపు ప్రతిఫలం లభించేది, వారు ఎత్తయిన భవనాలలో సురక్షితంగా ఉంటారు, 38 ఇక మా వాక్యాలను చులకన పరచటానికి నిరంతరం ప్రయత్నం చేసేవారు, వారు యాతనకు గురి అవుతారు. 39. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "నా ప్రభువు తన దాసులలో తన కిష్టమైన వారికి విస్తృతమైన ఉపాధిని ఇస్తాడు. తన కిష్టమైన వారికి ఆచితూచి ఇస్తాడు. మీరు దేనిని ఖర్చు చేసినప్పటికీ దాని స్థానంలో ఆయనే మీకు మరింత ఇస్తాడు, ఉపాధి ఇచ్చే వారందరికంటే ఆయనే శ్రేష్ఠుడైన ఉపాధి ప్రదాత. 40 ఆయన మానవులందరినీ సమావేశపరచే రోజున దైవదూతలను, "వీరు మిమ్మల్నే ఆరాధిస్తూ ఉండేవారా?" అని అడుగుతాడు. 41 అప్పుడు వారు ఇలా జవాబు చెబుతారు, "నీవు పరిశుద్ధుడవు. మా సంబంధం నీతోనేగాని వీరితో మాత్రం కాదు, అసలు వీరు మమ్మల్ని కాదు, జిన్నాతులను ఆరాధించేవారు, వీరిలో చాలా మంది వారినే విశ్వసించారు." అప్పుడు మేము ఇలా అంటాము; 42 ఈ రోజున మీలో ఎవరూ ఎవరికీ లాభాన్ని కానీ, నష్టాన్ని కానీ కలిగించలేరు. మేము దుర్మార్గులతో, 'ఇక రుచి చూడండి మీరు తిరస్కరిస్తూ ఉండే నరకబాధను' అని అంటాము. 43 స్పష్టమైన మా వాక్యాలను వారికి వినిపించినప్పుడు, వారు, "ఈ వ్యక్తి మీ తాతముత్తాతలు ఆరాధించిన ఆరాధ్యుల నుండి మిమ్మల్ని దూరం చేయాలని కోరుతున్నాడు" అని అంటారు. ఇంకా, "ఇది (ఖుర్ఆన్) కేవలం కల్పితమైన అబద్ధం మాత్రమే" అని అంటారు. ఈ అవిశ్వాసుల ముందుకు సత్యం వచ్చినప్పుడు, వారు ఇది స్పష్టమైన మంత్రజాలమే అని అన్నారు, 44 వాస్తవానికి మేము వారికి ఇది వరకు కూడా ఏ గ్రంథాన్నీ వారు చదివేందుకు ఇవ్వలేదు, నీకు పూర్వం వారివైపునకు హెచ్చరిక చేసేవారినెవరినీ పంపలేదు, 45 వారికి పూర్వం గతించినవారు ఇదే విధంగా తిరస్కరించారు, మేము వారికి ఇచ్చిన దానిలో పదోవంతుకు కూడా వీరు చేరలేదు, కాని వారు నా ప్రవక్తలను నిరాకరించినప్పుడు, చూడండి నేను వారికి విధించిన శిక్ష ఎంత కఠినంగా ఉండేదో. 46 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను మీకు ఒక విషయాన్ని బోధిస్తున్నాను. అల్లాహ్ కోసం, మీరు ఒక్క రొక్కరూ ఇద్దరిద్దరూ కలిసి మీ మేధను



تقربكم عندنا زلفى الا من امن وعمل صالحا فاولئك
لهم جزاء الضعف بما عملوا وهم في الغرفت امنون ﴿٣٧﴾
والذين يسعون في ايتنا معجزين اولئك في العذاب
محضرون ﴿٣٨﴾ قل ان ربي يبسط الرزق لمن يشاء
من عباده ويقدر له وما انفقتم من شيء فهو
يخلفه وهو خير الرزقين ﴿٣٩﴾ ويوم يحشرهم جميعا
ثم يقول للملئكة اهؤلاء اياكم كانوا يعبدون ﴿٤٠﴾
قالوا سبحنك انت ولينا من دونهم بل كانوا
يعبدون الجن اكثرهم بهم مؤمنون ﴿٤١﴾ فاليوم لا
يملك بعضكم لبعض نفعا ولا ضرا ونقول للذين
ظلموا ذوقوا عذاب النار التي كنتم بها تكذبون ﴿٤٢﴾
واذا تتلى عليهم ايتنا بينت قالوا ما هذا الا رجل
يريد ان يصدكم عما كان يعبد اباؤكم وقالوا
ما هذا الا افك مفترى وقال الذين كفروا للحق
لما جاءهم ان هذا الا سحر مبين ﴿٤٣﴾ وما اتينهم
من كتب يدرسونها وما ارسلنا اليهم قبلك من
نذير ﴿٤٤﴾ وكذب الذين من قبلهم وما بلغوا معشار
ما اتينهم فكذبوا رسلي فكيف كان نكير ﴿٤٥﴾ قل انما
اعظكم بواحدة ان تقوموا لله مثنى وفرادى ثم
تتفكروا ما بصاحبكم من جنة ان هو الا نذير لكم

بَيْنَ يَدَيْ عَذَابٍ شَدِيْدٍ ۞ قُلْ مَا سَاَلْتُكُمْ مِّنْ اَجْرٍ
فَهُوَ لَكُمْ ۚ اِنْ اَجْرِيَ اِلَّا عَلَى اللّٰهِ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ
شَهِيْدٌ ۞ قُلْ اِنَّ رَبِّيْ يَقْذِفُ بِالْحَقِّ ۚ عَلَّامُ الْغُيُوْبِ ۞
قُلْ جَآءَ الْحَقُّ وَمَا يُبْدِئُ الْبَاطِلُ وَمَا يُعِيْدُ ۞ قُلْ اِنْ
ضَلَلْتُ فَاِنَّمَآ اَضِلُّ عَلٰى نَفْسِيْ ۚ وَاِنِ اهْتَدَيْتُ فَبِمَا
يُوْحِيْٓ اِلَيَّ رَبِّيْ ۚ اِنَّهٗ سَمِيْعٌ قَرِيْبٌ ۞ وَلَوْ تَرٰٓى اِذْ فَزِعُوْا
فَلَا فَوْتَ وَاُخِذُوْا مِنْ مَّكَانٍ قَرِيْبٍ ۞ وَّقَالُوْٓا اٰمَنَّا
بِهٖ ۚ وَاَنّٰى لَهُمُ التَّنَاوُشُ مِنْ مَّكَانٍ بَعِيْدٍ ۞ وَّقَدْ
كَفَرُوْا بِهٖ مِنْ قَبْلُ ۚ وَيَقْذِفُوْنَ بِالْغَيْبِ مِنْ مَّكَانٍ
بَعِيْدٍ ۞ وَحِيْلَ بَيْنَهُمْ وَبَيْنَ مَا يَشْتَهُوْنَ كَمَا فُعِلَ
بِاَشْيَاعِهِمْ مِّنْ قَبْلُ ۚ اِنَّهُمْ كَانُوْا فِيْ شَكٍّ مُّرِيْبٍ ۞

ఉపయోగించి ఆలోచించండి, అసలు మీ సహచరుని మాటలలో పిచ్చితనం ఏముందో అని? అతను, ఒక తీవ్రమైన శిక్షరావటానికి ముందు మీకు హెచ్చరిక చేసేవాడు మాత్రమే' 47 వారితో ఇలా అను, "ఒకవేళ నేను మీనుండి ప్రతిఫలమేదైనా కోరి ఉంటే, దానిని మీరే ఉంచుకోండి, ఇక నా ప్రతిఫలం అది అల్లాహ్ బాధ్యత, ఆయన సర్వసాక్షి." 48 వారితో ఇలా అను, "నా ప్రభువు (నాకు) సత్యస్ఫూర్తిని పంపుతున్నాడు. ఆయన గుప్తము లైన యథార్థాలను అన్నింటినీ ఎరిగినవాడు." 49 ఇలా అను, "సత్యం వచ్చేసింది ఇక అసత్యం ఏమి చేసినా నెగ్గజాలదు." 50 ఇలా అను, "ఒకవేళ నేను మార్గభ్రష్టుడ నైతే, నా మార్గభ్రష్టత్వపు పాపం నా మీదనే ఉంటుంది. ఒకవేళ నేను సన్మార్గంపై ఉంటే, నా ప్రభువు నాపై అవతరింపజేసే వహీ ఆధారంగానే ఉన్నాను. ఆయన అన్నీ వింటాడు, ఆయన దగ్గరలోనే ఉన్నాడు." 51 నీవు ఆ సమయంలో వారిని చూస్తే ఎంతో బాగుండు. అప్పుడు వారు భయకంపితులై తిరుగుతూ ఉంటారు, ఎటూ తప్పించుకునిపోలేరు. దగ్గరనుండే పట్టుకోబడ తారు, 52 అప్పుడు వారు, "మేము దానిని విశ్వ సించాము" అని అంటారు. వాస్తవానికి దూరమైపోయిన వస్తువు ఇప్పుడెలా చేతికందుతుంది. 53 ఇదివరకు వారు అవిశ్వాసానికి పాల్పడి ఉన్నారు; నిజం తెలును కోకుండానే, దూరం నుంచే ఊహాపోహలు చేశారు- 54 అప్పుడు వారు తాము ఎక్కువగా కోరుకునే దానికి దూరం చేయబడతారు; వారివంటి వారి పూర్వీకులు దూరం చేయ బడినట్లు. వారు, వక్రమార్గం పట్టించే పెద్ద సందేహంలో పడిపోయారు.

**వాక్యాల సంబంధం:** గత వాక్యాల్లో సబాజాతిని కృతఘ్నత వల్ల, సత్యాన్ని వ్యతిరేకించటం వల్ల నాశనం చేయడం జరిగిందని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు తమ అధిక సంతానం, అధిక ధన సంపదల వల్ల సత్యతిరస్కారానికి పాల్పడ్డారని, అల్లాహ్ (త) సబాజాతి గురించి ప్రస్తావించి, ఓ అవిశ్వాసులారా! సబాజాతి వద్ద ధనసంపదలు, అధికారం అధికంగా ఉన్నప్పటికీ వారు నాశనం అయ్యారని మీకూ ఇదే గతి పడుతుందని హెచ్చరించడం జరిగింది. చివరికి విశ్వాసులే సాఫల్యం పొందుతారని ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది.

**34-54 వాక్యాల వ్యాఖ్యానం:** 34. ఈ వాక్యంలో ప్రవక్త (స)ను తన బాధ్యతను నిశ్చింతగా నెరవేర్చమని, వ్యతిరేకుల చర్యలకు ప్రభావితులు కారాదని, మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే మేము పంపిన ప్రవక్తలందరినీ వారి ప్రజలు, ధనబలంతో, అంగబలంతో తిరస్కరించారని, బలహీనులే విశ్వసించారనీ, ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. నూహ్‌జాతి గురించి (అష్షుఅరా-111) (హూద్-27) (అల్‌ఆరాఫ్-75,76) (అల్ అన్‌ఆమ్-53) మొదలైన జాతులు తమ ప్రవక్తలను తిరస్కరించారు. అదే విధంగా మేము కొందరిని కొందరి ద్వారా పరీక్షిస్తాము అని పేర్కొనడం జరిగింది.

అధిక ధన సంపద, సంతానం మత్తులో పడి ప్రవక్తలను తిరస్కరించారు. అసలు వారు ప్రవక్తలను తిరస్కరించటానికి మూల కారణం వారి వద్ద అధిక ధనం, సంతానం ఉండటమే. వారు దీన్ని అల్లాహ్ తమను ప్రేమించడం వల్లనే జరుగుతుందని భావించేవారు. ఇహలోకంలో మమ్మల్ని ప్రేమించేవాడు, అనుగ్రహాలను ప్రసాదించేవాడు, పరలోకంలో కూడా మమ్మల్ని ప్రేమిస్తాడు, ప్రసాదిస్తాడు అని ధీమా వ్యక్తం చేసేవారు. స్వయంగా అల్లాహ్ దీన్ని ఖండించాడు. (మూమినూన్: 55,56)ని చూడండి.

ధనసంపదలు, సంతానం స్నేహితులు, శత్రువు అందరికీ లభిస్తాయి. అల్లాహ్ (త) తన వివేకం ద్వారా కొందరిని ధనవంతులుగా, మరికొందరినీ పేదవారుగా చేస్తాడు. అయితే దీని గురించి చాలా మంది ఆలోచించరు. ధనసంపదలు సంతానం ప్రసాదించటం అల్లాహ్ ప్రేమకు తార్కాణం కాదు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఇక్కడ లభించటం, లభించక పోవటం అన్ని పరీక్షించటానికే. ఇక్కడ పరీక్షించటం జరుగుతుంది. అక్కడ ఫలితం ఇవ్వబడుతుంది.

**అబూహురైరహ్(ర) ఉల్లేఖన:** ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. అల్లాహ్ (త) ఆహారం అందరికీ ప్రసాదిస్తాడు. దానికి ఇష్టాఇష్టాలతో పనిలేదు. ప్రతిరోజు ఇద్దరు దైవదూతలు అవతరిస్తూ ఉంటారు. వారిలో ఒకరు ఖర్చు చేసేవానికి ప్రతిఫలం ప్రసాదించాలనీ, మరొకరు పిసినారి ధనాన్ని నాశనం చేయమని ప్రార్థిస్తూ ఉంటారు. (బుఖారీ)

అనస్ (ర) ఉల్లేఖన: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఎవరు పుష్కలమైన ఆహారాన్ని, అధిక ఆయుష్షును కోరుకుంటారో, వారు తమ బంధువుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. (బుఖారీ) (అహ్సనుల్ బయాన్)

పరలోకంలో విశ్వాసుల స్థితిని తెలిసిన తర్వాత ఇప్పుడు అవిశ్వాసుల స్థితిని ప్రస్తావించటం జరిగింది. అంటే మా వాక్యాలను తిరస్కరించే వారు, వాటిని గురించి ప్రజల్లో అనుమానాలను సృష్టించేవారు మా నుండి తప్పించుకుంటారని భావిస్తున్నారు. అలా ఎంతమాత్రం జరుగదు. వారి కొరకు వ్యధాభరితమైన నరకశిక్ష తయారు చేయబడివుంది. దాన్నుండి వారు ఎంతామాత్రం విముక్తి పొందలేరు.

36. అంటే అల్లాహ్ దాసులు దైవమార్గంలో ఎంత ఖర్చు చేసినా అల్లాహ్ (త) వారికి ఇంకా ప్రసాదిస్తూ ఉంటాడు. ఇంకా తీర్పుదినం నాడు మంచి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

అబూహురైర (ర) ఉల్లేఖన: ఒక హదీసు ఖుదుసీలో అల్లాహ్ (త) ఇలా ఆదేశిస్తున్నాడు. "ఓ ఆదమ్ పుత్రుడా ఖర్చు చేయి, నీపై ఖర్చు చేయడం జరుగుతుంది. (బుఖారీ, ముస్లిం)

అంటే తీర్పుదినం నాడు మానవులను, జిన్నులను తీర్పు మైదానంలోనికి సమీకరింటచడం జరుగుతుంది. ఇంకా అవిశ్వాసులను, విగ్రహారాధకులను చీవాట్లు పెట్టటం జరుగుతుంది. అప్పుడు దైవదూతలను ఇలా ప్రశ్నించటం జరుగుతుంది. "దైవదూతలారా! నాలా మీరు ఆరాధ్యులా, వారు మిమ్మల్ని ఆరాధించేవారా?" అప్పుడు దైవదూతలు వెంటనే అల్లాహ్ తప్ప ఆరాధనకు ఇతరులెవ్వరూ అర్హులుకారని చాటి చెప్పటం, అల్లాహ్ గొప్పతనాన్ని కొనియాడటం, ఇంకా నీవే మా ఆరాధ్యుడవు, మేము నీ దాసులం అని విన్నవించుకోవటం జరుగుతుంది. అసలు వీరు షైతాన్ను, ఇబ్లీసును ఆరాధించేవారని వీరిలో చాలా మంది వారినే అనుసరించేవారని చెప్పటం జరుగుతుంది.

వ్యాఖ్యానకర్త అబుస్సఊద్ ఇలా రాస్తున్నారు: "తీర్పు దినం నాడు దైవదూతలు తాము ఎంతమాత్రం దైవాలు కాలేమని స్పష్టపరుస్తారు. అప్పుడు అల్లాహ్ (త) అందరినీ ఉద్దేశించి మీలో ఎవరూ ఎవరికీ ఎటువంటి లాభనష్టాలు చేకూర్చలేరని ఆదేశిస్తాడు. ఇంకా అవిశ్వాసులనుద్దేశించి మీరు ఇహలోకంలో తిరస్కరిస్తూ వస్తున్న దానిని ఇప్పుడు నరకంలో అనుభవిస్తూ ఉండండి అని చీవాట్లు పెడతాడు. (తైసీరుర్రహ్మాన్)

ప్రపంచంలో ఎవరూ ఎటువంటి ప్రతిఫలం లేకుండా ఏదీ చేయరు. అబూసయీద్ ఖుద్రీ ఇలా అంటున్నారు: ప్రవక్త (స) అనుచరులు కొందరు ఒక తెగ వారి వద్దకు వెళ్ళారు. వారు వారికి ఆతిథ్యం ఇవ్వటాన్ని నిరాకరించారు. అనుకోకుండా వారి నాయకునికి తేలు కుట్టింది. వారు ప్రవక్త (స) అనుచరుల వద్దకు వచ్చి , మీరేదైనా చికిత్స చేస్తారా అని అడిగారు. అవునని వారు సమాధానం మిస్తూ దానికి తగిన పారితోషికం చెల్లించు కోవాలని అన్నారు. ప్రవక్త (స) అనుచరులు (అబూసయీద్) సూరహ్ ఫాతిహా పఠించి అతనిపై ఊదారు. కొన్ని దినాల్లోనే వారి నాయకుడు స్వస్థత పొందాడు. వారికి ఇవ్వబడిన పారితోషికం (మేకలు) తీసుకొని ప్రవక్త (స) వద్దకు వచ్చారు. కొందరు దీన్ని గురించి ఇంకా సందేహంలోనే ఉన్నారు. దీన్ని గురించి ప్రవక్త (స)ను విన్నవించుకోగా చిరునవ్వు నవ్వి నీకు సూరే ఫాతిహా మంత్రం ఎలా తెలుసు అని అడిగారు. ఆ ఇవ్వబడిన మేకలు తీసుకోమని అందులో నావంతు కూడా కలపమని అన్నారు.

ఒక హదీసులో ప్రవక్త (స) "పారితోషికం తీసుకోవటానికి అన్నిటికంటే అధికంగా తగినది అల్లాహ్ గ్రంథమే" అని అన్నారు. (బుఖారి) (తైసీరుర్రహ్మాన్)

# సూరహ్ ఫాతిర్ పరిచయం

సూరహ్ ఫాతిర్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 45 వాక్యాలు, 5 రుకూలు ఉన్నాయి. ఇందులో ప్రవక్త (స) సందేశ ప్రచారానికి వ్యతిరేకంగా మక్కా అవిశ్వాసులు నిర్వహిస్తున్న కార్యకలాపాలను ఖండిస్తూ, వారిని హెచ్చరించడం జరిగింది. ప్రవక్త (స) ఆహ్వానిస్తూ నా మార్గాన్ని అనుసరిస్తే లాభం మీదే అని హితబోధ చేయబడింది. మీరు ప్రవక్త (స)కు వ్యతిరేకంగా పన్నుతున్న కుట్రలు, పన్నాగాలు మీకే వ్యతిరేకంగా పరిణమిస్తాయని, నష్టం మీకే కలుగుతుందని పేర్కొనడం జరిగింది. అతన్ని తిరస్కరిస్తే మీకే నష్టం కలుగుతుంది. ప్రవక్త (స) మిమ్మల్ని దేన్ని గురించి హితబోధ చేస్తున్నాడో కొంచెం ఆలోచించండి. మిమ్మల్ని విచారించడం జరుగుతుంది. ఇహలోకం తర్వాత పరలోకం తప్పకుండా ఉంది. అక్కడ మానవుడు తాను చేసిన ప్రతి విషయాన్ని చూసుకుంటాడు. మీరు ఇక్కడ రాత్రిపగలును చూస్తున్నారు. ఆ అల్లాహ్ మిమ్మల్ని ఒక్క వీర్యపు బిందువు ద్వారా సృష్టించాడు. వీటిని గురించి మీ బుద్ధిజ్ఞానాలు సాక్ష్యం ఇవ్వటం లేదా? మంచి వాళ్ళు, చెడ్డవాళ్ళు ఎలా సమానం కాగలరు. మీరు ప్రవక్త (స)ను ఏ మాత్రం నష్టపరచలేరని, మీకే నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని ఆయనపై కేవలం హితబోధ చేసే బాధ్యత ఒక్కటే ఉందని విశదపర్చబడింది.

## 1-14 వాక్యాల అనువాదం:

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

1 అల్లాహ్ మాత్రమే స్తుతింపదగినవాడు. ఆయన ఆకాశాలనూ, భూమినీ సృష్టించాడు. ఆయన దైవదూతలను సందేశహరులుగా నియమిస్తాడు. వారికి రెండేసి, మూడేసి, నాలుగేసి రెక్కలు ఉంటాయి. ఆయన తన సృష్టి స్వరూపాన్ని తన ఇష్టప్రకారం పెంచుతాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. 2 అల్లాహ్ ప్రజల కొరకు ఏకారుణ్య ద్వారాన్ని తెరిచినా, దానిని అడ్డుకునే వాడెవ్వడూ లేడు. ఆయన మూసివేసిన దానిని అల్లాహ్ తరువాత మళ్ళీ తెరిచేవాడూ ఎవ్వడూ లేడు. ఆయన శక్తిమంతుడు, వివేచనాపరుడు. 3 ఓ మానవు


(٣٥) سُورَةُ فَاطِرٍ مَكِّيَّةٌ (٤٣)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الْحَمْدُ لِلَّهِ فَاطِرِ السَّمَاوَاتِ وَالْأَرْضِ جَاعِلِ الْمَلَائِكَةِ
رُسُلًا أُولِي أَجْنِحَةٍ مَّثْنَىٰ وَثُلَاثَ وَرُبَاعَ ۚ يَزِيدُ فِي الْخَلْقِ
مَا يَشَاءُ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ① مَّا يَفْتَحِ اللَّهُ
لِلنَّاسِ مِن رَّحْمَةٍ فَلَا مُمْسِكَ لَهَا ۖ وَمَا يُمْسِكْ
فَلَا مُرْسِلَ لَهُ مِن بَعْدِهِ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ②
يَا أَيُّهَا النَّاسُ اذْكُرُوا نِعْمَتَ اللَّهِ عَلَيْكُمْ ۚ هَلْ مِنْ

లారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారాలను జ్ఞాపకం ఉంచుకోండి. అల్లాహ్‌కాక, భూమ్యాకాశాల నుండి మీకు ఉపాధినిచ్చే మరొక సృష్టికర్త కూడా ఎవరూనా ఉన్నాడా- ఆయన తప్ప మరొక ఆరాధ్యుడెవ్వడూ లేడు. అసలు మీరు ఎవరి వల్ల మోసపోతున్నారు? 4 ఇప్పుడు ఒకవేళ వారు నిన్ను తిరస్కరిస్తున్నారు అంటే ఇది కొత్త విషయ మేమీ కాదు. నీకు పూర్వం కూడా చాలా మంది దైవ ప్రవక్తలు తిరస్కరించబడ్డారు. వ్యవహారాలన్నీ చివరకు అల్లాహ్ వైపునకే మరలుతాయి. 5 ఓ మానవులారా! నిస్సందేహంగా అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. కనుక ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసానికి గురిచేయ కూడదు. ఆ మహావంచకుడు కూడా మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసగించగలగకూడదు. 6 నిస్సందేహంగా షైతాను మీకు శత్రువు. కనుక మీరు కూడా వాడిని శత్రువుగానే భావించండి. వాడు, తన అనుచరులు నరక వాసులలో చేరిపోవాలని వారిని తన మార్గం వైపునకు పిలుస్తున్నాడు.7 అవిశ్వాసానికి పాల్పడే వారికి కఠినశిక్ష పడుతుంది. విశ్వసించి సత్కార్యాలు చేసేవారికి క్షమాభిక్ష, గొప్ప ప్రతిఫలం లభిస్తాయి. 8 ఎవరికి దుష్కార్యం అందంగా కనిపించేలా చేయబడిందో మరియు అతడు దానిని మేలైనదిగా భావిస్తున్నాడో ఆవ్యక్తి మార్గ భ్రష్టత్వా నికి అసలు హద్దు అంటూ ఏమైనా ఉందా? యథార్థం ఏమిటంటే, అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. తానుకోరిన వారికి రుజుమార్గం చూపుతాడు. కనుక ఓ ప్రవక్తా అనవసరంగా నీ ప్రాణం ఈ ప్రజల కోసం దుఃఖానికి, బాధకూ గురిఅయి హరించిపోకూడదు. వారు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 9 వాయువులను పంపేవాడు అల్లాహ్‌యే. తరువాత అవి మేఘాన్ని లేపుతాయి, ఆ తరువాత మేము దానిని ఒక బంజరు నేల వైపునకు తీసుకుపోతాము, దానిద్వారా చచ్చిపడి వున్న ఆ నేలనే బ్రతికిస్తాము, మరణించిన మానవులు బ్రతికి లేవటం కూడా ఇలాగే జరుగుతుంది. 10. అల్లాహ్ మాత్రమే గౌరవానికి పూర్తిగా అర్హుడనే విషయాన్ని, గౌరవాభిలాషి అయిన ప్రతివాడూ తెలుసు వాలి. ఆయన వద్దకు చేరే వస్తువు పరిశుద్ధ వాక్కు మాత్రమే, సత్కార్యం దానిని పైకి ఎక్కిస్తుంది. ఇక కుతంత్రాలు చేసే వారికి కఠిన శిక్ష పడుతుంది. వారి కుతంత్రం దానంతట అదే నాశనమైపోతుంది. 11 అల్లాహ్ మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. తరువాత ఇంద్రియ బిందువుతో, ఆ తరువాత మిమ్మల్ని జంటలుగా చేశాడు.



خَالِقٍ غَيْرُ اللّٰهِ يَرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ ۚ لَآ اِلٰهَ
اِلَّا هُوَ ۖ فَاَنّٰى تُؤْفَكُوْنَ ۝ وَاِنْ يُّكَذِّبُوْكَ فَقَدْ
كُذِّبَتْ رُسُلٌ مِّنْ قَبْلِكَ ۚ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ۝
يٰۤاَيُّهَا النَّاسُ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ فَلَا تَغُرَّنَّكُمُ الْحَيٰوةُ
الدُّنْيَا ۥ وَلَا يَغُرَّنَّكُمْ بِاللّٰهِ الْغَرُوْرُ ۝ اِنَّ الشَّيْطٰنَ
لَكُمْ عَدُوٌّ فَاتَّخِذُوْهُ عَدُوًّا ۚ اِنَّمَا يَدْعُوْا حِزْبَهٗ لِيَكُوْنُوْا
مِنْ اَصْحٰبِ السَّعِيْرِ ۝ اَلَّذِيْنَ كَفَرُوْا لَهُمْ عَذَابٌ
شَدِيْدٌ ۥ وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ مَّغْفِرَةٌ وَّ
اَجْرٌ كَبِيْرٌ ۝ اَفَمَنْ زُيِّنَ لَهٗ سُوْٓءُ عَمَلِهٖ فَرَاٰهُ حَسَنًا ۥ
فَاِنَّ اللّٰهَ يُضِلُّ مَنْ يَّشَآءُ وَيَهْدِيْ مَنْ يَّشَآءُ ۖ
فَلَا تَذْهَبْ نَفْسُكَ عَلَيْهِمْ حَسَرٰتٍ ۥ اِنَّ اللّٰهَ عَلِيْمٌ
بِمَا يَصْنَعُوْنَ ۝ وَاللّٰهُ الَّذِيْٓ اَرْسَلَ الرِّيٰحَ فَتُثِيْرُ
سَحَابًا فَسُقْنٰهُ اِلٰى بَلَدٍ مَّيِّتٍ فَاَحْيَيْنَا بِهِ الْاَرْضَ
بَعْدَ مَوْتِهَا ۥ كَذٰلِكَ النُّشُوْرُ ۝ مَنْ كَانَ يُرِيْدُ
الْعِزَّةَ فَلِلّٰهِ الْعِزَّةُ جَمِيْعًا ۥ اِلَيْهِ يَصْعَدُ الْكَلِمُ
الطَّيِّبُ وَالْعَمَلُ الصَّالِحُ يَرْفَعُهٗ ۚ وَالَّذِيْنَ يَمْكُرُوْنَ
السَّيِّاٰتِ لَهُمْ عَذَابٌ شَدِيْدٌ ۥ وَمَكْرُ اُولٰٓئِكَ هُوَ
يَبُوْرُ ۝ وَاللّٰهُ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ
جَعَلَكُمْ اَزْوَاجًا ۥ وَمَا تَحْمِلُ مِنْ اُنْثٰى وَلَا تَضَعُ اِلَّا

అల్లాహ్‌కు తెలియకుండా ఏ స్త్రీ అయినా గర్భం దాల్చనూ
లేదు, ప్రసవించనూలేదు. వయసు పెరుగుతున్న
వాడెవడూ ఆయువును పొందలేడు. ఎవరి ఆయువు
లోనూ తగ్గింపు అనేది జరగదు, గ్రంథంలో వ్రాయబడి
వున్న దాని ప్రకారం తప్ప. ఇది అల్లాహ్‌కు చాలా
సులభమైన పని. 12 రెండు సముద్రాలు సమానంకావు;
ఒకటేమో తియ్యనిది, దప్పికను తీర్చేది, త్రాగటానికి
మధురమైనది. రెండోదేమో గొంతుమండించే ఉప్పునీటిది.
కాని రెండింటి నుంచీ మీరు స్వచ్ఛమైన తాజా మాంసాన్ని
పొందుతారు. ధరించ టానికి అలం కరణ సామగ్రిని వెలికి
తీసుకుంటారు. మీరు చూస్తూనే ఉన్నారు. ఈ నీటిలోనే
పడవలు దాని గుండె లను చీల్చుకుంటూ పోతూ
ఉంటాయి. మీరు అల్లాహ్ అను గ్రహాన్ని అన్వేషిం
చేందుకు తద్వారా ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకు.
13 ఆయన పగలు లోనికి రాత్రినీ, రాత్రిలోనికి పగలునూ
ప్రవేశింపజేస్తున్నాడు. సూర్యచంద్రులను ఆయన నియమ
బద్ధులుగా చేసి ఉంచాడు. ఇదంతా ఒక నిర్ణీత వ్యవధి
వరకుసాగిపోతోంది. ఆ అల్లాహ్‌యే మీ ప్రభువు.
సామ్రాజ్యాధికారం ఆయనదే. ఆయనను కాదని మీరు
పిలిచే ఇతరులు కనీసం ఒక గడ్డిపోచకు కూడా యజ
మానులు కారు. 14 వారిని వేడుకుంటే, వారు మీ
ప్రార్థనలను వినలేరు. ఒకవేళ విన్నా, వాటికి ఎటువంటి
సమాధానమూ మీకు ఇవ్వలేరు. మీరు కల్పించిన
దైవత్వపు భాగస్వామ్యాన్ని వారు ప్రళయం నాడు తిరస్క
రిస్తారు. సత్యాన్ని గురించిన ఈ సరైన సమాచారాన్ని
తెలిసినవాడు తప్ప మరొక డెవ్వడూ మీకు అందజేయ
లేడు.

بِعِلْمِهِ ۚ وَمَا يُعَمَّرُ مِن مُّعَمَّرٍ وَلَا يُنقَصُ مِنْ عُمُرِهِ
إِلَّا فِي كِتَابٍ ۚ إِنَّ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ (11) وَمَا
يَسْتَوِي الْبَحْرَانِ هَٰذَا عَذْبٌ فُرَاتٌ سَائِغٌ شَرَابُهُ
وَهَٰذَا مِلْحٌ أُجَاجٌ ۖ وَمِن كُلٍّ تَأْكُلُونَ لَحْمًا طَرِيًّا وَ
تَسْتَخْرِجُونَ حِلْيَةً تَلْبَسُونَهَا ۖ وَتَرَى الْفُلْكَ فِيهِ
مَوَاخِرَ لِتَبْتَغُوا مِن فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ (12)
يُولِجُ اللَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي اللَّيْلِ وَ
سَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ كُلٌّ يَجْرِي لِأَجَلٍ مُّسَمًّى ۚ
ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ لَهُ الْمُلْكُ ۚ وَالَّذِينَ تَدْعُونَ
مِن دُونِهِ مَا يَمْلِكُونَ مِن قِطْمِيرٍ (13) إِن تَدْعُوهُمْ
لَا يَسْمَعُوا دُعَاءَكُمْ وَلَوْ سَمِعُوا مَا اسْتَجَابُوا لَكُمْ ۖ
وَيَوْمَ الْقِيَامَةِ يَكْفُرُونَ بِشِرْكِكُمْ ۚ وَلَا يُنَبِّئُكَ
مِثْلُ خَبِيرٍ (14)

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో భూమ్యాకాశాలనూ వాటి మధ్య ఉన్న వాటిని సృష్టించిన వాడు అల్లాహ్‌యే అని, ఆయన కొంత మంది దైవదూతలకు రెండు రెక్కలు, మరికొందరికి మూడు రెక్కలు, మరికొందరికి ఇంకా అధిక రెక్కలు ప్రసాదించాడని. అల్లాహ్ (త) సర్వసమర్థుడు అని విశదపర్చబడింది.

అవిశ్వాసులు దైవదూతలు అల్లాహ్ కుమార్తెలని, వారు ఏమి తలచుకుంటే అది చేయగలరని, వీరిలో కూడా దైవత్వం ఉందని, వీరి వద్ద కూడా శక్తులు ఉన్నాయని భావించేవారు. దైవదూతలు అల్లాహ్‌దాసులని, ఆయన సృష్టితాలని, ఇతర సృష్టితాల్లా వీరు నిస్సహాయులని, వీరిని ఆరాధించటం, వేడుకోవడం అపరాధమని, ఆరాధన కేవలం అల్లాహ్‌కే చెందుతుందని, ఎవరికైనా అల్లాహ్ ఇవ్వాలనుకుంటే ఎవరూ ఆపలేరని, ఆపాలనుకుంటే ఎవరూ ఇవ్వలేరని విశదపర్చ బడింది.

**1-14 వాక్యాల వ్యాఖ్యానం:** ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం: "నాకు ఫాతిర్ అంటే సరిగా తెలిసి ఉండేదికాదు. ఒకసారి ఇద్దరు గ్రామీణులను ఒక నుయ్యి గురించి వాదులాడుతూ ఉండగా చూశాను. వారిలో ఒకరు మొదట నేను త్రవ్వాను అని అన్నాడు. అప్పుడు నాకు తెలిసింది ఫాతిర్ అంటే మొట్టమొదట సృష్టించిన వాడు అని

అర్థం. అంటే అల్లాహ్ (త) మొట్టమొదట ఎటువంటి నమూనా లేకుండా భూమ్యాకాశాలను, సృష్టితాలను సృష్టించాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఒకసారి నేను జిబ్రయీల్ (అ)ను అతని అసలు రూపంలో చూశాను. అతనికి 100 రెక్కలు ఉన్నాయి. ఆకాశమంతా రెక్కలతో నిండి ఉంది. (బుఖారి)

వర్షాన్ని, ఆహారాన్ని దైవకారుణ్యంగా భావించవచ్చు. (తైసీరుల్ ఖుర్ఆన్)

ఖుర్ఆన్లోని అనేక వాక్యాల్లో భూమి మృతి చెందటాన్ని, తరువాత వర్షం ద్వారా సజీవ కావటాన్ని అదే విధంగా మానవులను మరల లేపబడటాన్ని నిరూపించబడింది. మనం చూస్తూ ఉంటాం భూమి పూర్తిగా ఎండి పోతుంది. అందులో ఒక పచ్చని మొక్క కూడా ఉండదు. ఆ తరువాత అల్లాహ్ (త) వర్షాన్ని కురిపిస్తాడు. అందులో చలనం ఏర్పడుతుంది. అప్పుడు రైతు అందులో విత్తనాలు నాటుతాడు. కొన్ని దినాల్లోనే మొక్కలు రెపరెపలాడుతూ ఉంటాయి.

ఉభయలోకాల్లో గౌరవం పొందే ఏకైక మార్గం దైవవిధేయత ఒక్కటే. ఎందుకంటే అల్లాహ్యే ఉభయలోకాల యజమాని. గౌరవమర్యాదలు అన్ని అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. అల్లాహ్ తాను కోరిన వారికి గౌరవం ప్రసాదిస్తాడు. తానుకోరిన వారికి అవమానం పాలుచేస్తాడు. ఖుర్ఆన్లో దీని గురించి అనేక వాక్యాలు ఉన్నాయి. (ఉదాహరణకు నిసా-139, యూనుస్-56). (తైసీరుర్రహ్మాన్)

ఇమామ్ షౌకానీ ఇలా రాస్తున్నారు: దాసుడు అల్లాహ్ను ప్రార్థించినప్పుడు అతని ప్రార్థనను అల్లాహ్ స్వీకరిస్తాడు. దానికి మంచి ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు.

అల్లాహ్ (త) రెండు రకాల సముద్రాలను సృష్టించాడు. అల్లాహ్ (త) తన తిరుగులేని శక్తులతో ఎన్నో ఆశ్చర్యకరమైన వస్తువులను సృష్టించాడు. వీటిలో రెండు రకాల సముద్రాలు కూడా ఉన్నాయి. వీటిని గురించి సూచించడం జరిగింది. వీటిలో ఒకటి ఉప్పునీరు, మరొకటి మంచినీరు కలిగి ఉన్నాయి. వాటి నుండి మనం చేపలను, రొయ్యలను తింటాము. ఇంకా వాటి నుండి విలువైన ఆభరణాలను తయారుచేస్తాము. (రహ్మాన్-22) మనం సముద్రాలపై ప్రయాణం చేస్తాము. వాటి ద్వారా ఉపాధిని పొందుతున్నాము. మానవులు తాము పొందు తున్న అనుగ్రహాలన్ని అల్లాహ్వే అని గ్రహించాలి. ఆయనకు కృతజ్ఞులై జీవితం గడపాలి. అల్లాహ్ తప్ప ఇతరు లెవ్వరూ దేన్ని సృష్టించలేరు. దేన్ని ప్రసాదించలేరు. ప్రార్థనలను ఆలకించనూ లేరు.

అంటే మీ విగ్రహాలు ప్రాణం లేనివి. అందువల్ల మీ పిలుపుకు సమాధానం ఇవ్వలేవు. ఒకవేళ విన్నా స్వీకరించనూ లేవు. మీ కోరికలు తీర్చలేవు. ప్రాణం లేనివి ఎలా పనికి రాగలవు.

మీరు పూజిస్తున్న ఈ విగ్రహాలే తీర్పుదినం నాడు మీ పట్ల అయిష్టాన్ని వ్యక్తం చేస్తాయి. అంటే ఇలాంటి వాటిని పూజిస్తున్న మీరు ఎంతటి మార్గ విహీనతకు గురయ్యారు. ప్రళయం వరకు వారు వినలేరు. మీ కోరికలూ తీరవు. తీర్పుదినం నాడు మీరు పూజిస్తున్న ఈ విగ్రహాలే మీకు శత్రువులై కూర్చుంటాయి. మీ ఆరాధనను తిరస్కరిస్తాయి. ఈ వివరాలన్ని అల్లాహ్ (త) మీకు ఇస్తున్నాడు. అల్లాహ్ (త) పలుకుల్లో ఎలాంటి సందేహాలు గాని, అనుమానాలుగాని లేవు. (తఫ్సీర్ఇబ్నెకసీర్)

## 15-31 వాక్యాల అనువాదం:

15 ఓ మానవులారా! అల్లాహ్ అవసరం కలవారు మీరే. అల్లాహ్ సర్వసంపన్నుడు. స్వయంగానే స్తుతిపాత్రుడు. 16 ఆయన కోరితే, మిమ్మల్ని తొలగించి, మరో సృష్టిని మీ స్థానంలో తీసుకురాగలడు. 17 అలా చేయటం అల్లాహ్‌కు ఏ మాత్రమూ కష్టం కాదు. 18 బరువు మోసే వాడెవ్వడూ ఇతరుల బరువును మోయడు, బరువును మోసే ఆత్మ ఏదైనా తన బరువును మోయమని ఇతరులను పిలిచినప్పుడు, దాని బరువు యొక్క రవ్వంత భాగాన్నయినా ఎత్తుకోవటానికి ఎవ్వడూ ముందుకురాడు, అతడు ఎంత సమీప బంధువైనా సరే. చూడకపోయినప్పటికీ తమ ప్రభువునకు భయపడే వారినీ, నమాజును స్థాపించే వారిని మాత్రమే నీవు హెచ్చరించగలవు. ఏ వ్యక్తి అయినా తన మేలు కొరకే పరిశుద్ధతను అవలంబిస్తాడు, అల్లాహ్ వైపునకే అందరూ మరలవలసి ఉన్నది. 19 గుడ్డివాడూ, కళ్ళున్నవాడూ సమానులు కాలేరు. 20 చీకట్లూ, వెలుగూ, ఒకటి కావు. 21 చల్లని నీడా, ఎండవేడి ఒకే విధంగా ఉండవు. 22 బ్రతికి ఉన్న వారూ, చనిపోయిన వారూ సమానులు కాలేరు. అల్లాహ్ తనకు ఇష్టమైన వారికి వినిపింపజేస్తాడు. కాని ప్రవక్తా సమాధులలో ఖననమైన వారికి నీవు వినిపించలేవు. 23 నీవు కేవలం హెచ్చరిక చేసే వాడవు మాత్రమే. 24 మేము నిన్ను సత్యంతో పంపాము. శుభవార్త ఇచ్చే వానిగా, భయపెట్టేవానిగా జేసి. హెచ్చరిక చేసే వాడెవ్వడూ రాని జాతి ఏదీ లేదు. 25 ఒకవేళ ఇప్పుడు ఈ ప్రజలు నిన్ను తిరస్కరిస్తున్నారంటే, వీరికి పూర్వం గతించినవారు కూడా తిరస్కరించారు. వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన ప్రమాణాలనూ, గ్రంథాలనూ, కాంతిమంతమైన మార్గదర్శక సూత్రాలు ఇచ్చే ఉద్గ్రంథాన్ని తీసుకు వచ్చారు. 26 తరువాత విశ్వసించని వారిని నేను పట్టుకున్నాను; చూడండి, నా శిక్ష ఎంత కఠినమైనదో. 27 ఆకాశం నుండి అల్లాహ్ వర్షం కురిపించటాన్ని నీవు చూడటం లేదా? తరువాత దాని ద్వారా మేము రకరకాల రంగు రంగుల పండ్లను ఉత్పత్తి చేస్తాము. కొండలలో కూడా తెల్లని, ఎర్రని, కారునలుపు చారలు కనిపిస్తాయి, వాటి రంగులు వేర్వేరుగా ఉంటాయి. 28 ఈ విధంగానే మానవుల, జంతువుల, పశువుల రంగులు కూడా భిన్నమైనవే. యథార్థ మేమిటంటే, అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే ఆయనకు భయపడతారు. నిస్సందేహంగా అల్లాహ్ శక్తిమంతుడు, మన్నించేవాడూను. 29. అల్లాహ్ గ్రంథాన్ని పఠించేవారు, నమాజును స్థాపించేవారూ, మేము వారికి ఇచ్చిన ఉపాధి నుండి బహిరంగంగానూ, రహస్యం

يٰۤاَيُّهَا النَّاسُ اَنْتُمُ الْفُقَرَآءُ اِلَى
اللّٰهِ ۚ وَاللّٰهُ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ۝ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ وَ
يَاْتِ بِخَلْقٍ جَدِيْدٍ ۝ وَمَا ذٰلِكَ عَلَى اللّٰهِ بِعَزِيْزٍ ۝
وَلَا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى ۚ وَاِنْ تَدْعُ مُثْقَلَةٌ
اِلٰى حِمْلِهَا لَا يُحْمَلْ مِنْهُ شَيْءٌ وَّلَوْ كَانَ ذَا قُرْبٰى ۚ
اِنَّمَا تُنْذِرُ الَّذِيْنَ يَخْشَوْنَ رَبَّهُمْ بِالْغَيْبِ وَاَقَامُوا
الصَّلٰوةَ ۚ وَمَنْ تَزَكّٰى فَاِنَّمَا يَتَزَكّٰى لِنَفْسِهٖ ۚ وَاِلَى
اللّٰهِ الْمَصِيْرُ ۝ وَمَا يَسْتَوِى الْاَعْمٰى وَالْبَصِيْرُ ۝
وَلَا الظُّلُمٰتُ وَلَا النُّوْرُ ۝ وَلَا الظِّلُّ وَلَا الْحَرُوْرُ ۝
وَمَا يَسْتَوِى الْاَحْيَآءُ وَلَا الْاَمْوَاتُ ۚ اِنَّ اللّٰهَ يُسْمِعُ
مَنْ يَّشَآءُ ۚ وَمَآ اَنْتَ بِمُسْمِعٍ مَّنْ فِى الْقُبُوْرِ ۝ اِنْ اَنْتَ
اِلَّا نَذِيْرٌ ۝ اِنَّآ اَرْسَلْنٰكَ بِالْحَقِّ بَشِيْرًا وَّنَذِيْرًا ۚ وَاِنْ
مِّنْ اُمَّةٍ اِلَّا خَلَا فِيْهَا نَذِيْرٌ ۝ وَاِنْ يُّكَذِّبُوْكَ فَقَدْ
كَذَّبَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۚ جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ
وَبِالزُّبُرِ وَبِالْكِتٰبِ الْمُنِيْرِ ۝ ثُمَّ اَخَذْتُ الَّذِيْنَ
كَفَرُوْا فَكَيْفَ كَانَ نَكِيْرِ ۝ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ اَنْزَلَ
مِنَ السَّمَآءِ مَآءً ۚ فَاَخْرَجْنَا بِهٖ ثَمَرٰتٍ مُّخْتَلِفًا
اَلْوَانُهَا ۚ وَمِنَ الْجِبَالِ جُدَدٌ ۢ بِيْضٌ وَّحُمْرٌ مُّخْتَلِفٌ
اَلْوَانُهَا وَغَرَابِيْبُ سُوْدٌ ۝ وَمِنَ النَّاسِ وَالدَّوَآبِّ
وَالْاَنْعَامِ مُخْتَلِفٌ اَلْوَانُهٗ كَذٰلِكَ ۚ اِنَّمَا يَخْشَى اللّٰهَ
مِنْ عِبَادِهِ الْعُلَمٰٓؤُا ۚ اِنَّ اللّٰهَ عَزِيْزٌ غَفُوْرٌ ۝ اِنَّ

الَّذِينَ يَتْلُونَ كِتٰبَ اللّٰهِ وَاَقَامُوا الصَّلٰوةَ وَ اَنْفَقُوْا
مِمَّا رَزَقْنٰهُمْ سِرًّا وَّعَلَانِيَةً يَّرْجُوْنَ تِجَارَةً لَّنْ
تَبُوْرَ ﴿٢٩﴾ لِيُوَفِّيَهُمْ اُجُوْرَهُمْ وَيَزِيْدَهُمْ مِّنْ فَضْلِهٖ ؕ
اِنَّهٗ غَفُوْرٌ شَكُوْرٌ ﴿٣٠﴾ وَالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ مِنَ
الْكِتٰبِ هُوَ الْحَقُّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ ؕ اِنَّ اللّٰهَ
بِعِبَادِهٖ لَخَبِيْرٌۢ بَصِيْرٌ ﴿٣١﴾

గానూ ఖర్చుచేసేవారూ ఖచ్చితంగా ఏమాత్రం నష్టంరాని వ్యాపారాన్ని కోరుకుంటున్నారు. 30 అల్లాహ్ వారి ప్రతిఫలాలను పూర్తిగా వారికి ఇవ్వాలని, అదనంగా తన అనుగ్రహం నుండి ఇంకా వారికి ప్రసాదించాలని. నిస్సంశయంగా అల్లాహ్ క్షమించేవాడూ, విలువనిచ్చే వాడూను. 31 ఓ ప్రవక్తా! మేము దైవవాణి ద్వారా నీ వైపు నకు పంపిన గ్రంథమే సత్యమైనది, దానికి పూర్వం వచ్చిన గ్రంథాలను ధ్రువీకరించేది. నిస్సందేహంగా అల్లాహ్ (త)కు తన దాసుల స్థితి బాగా తెలుసు, ప్రతిదానిపై ఆయన దృష్టి ఉంది.

**వాక్యాల సంబంధం:** సర్వశక్తుల అధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఆయన ప్రతి పని చేయగల సమర్థుడు అని వెనుకటి వాక్యాల్లో విశదపర్చబడింది.

ఈ వాక్యాల్లో అల్లాహ్ సాన్నిహిత్యం పొందటానికి పుణ్యాత్ములను ఆరాధించటం, విగ్రహాలను ఆరాధించటం, వాటికి మొక్కుబడులు సమర్పించడం, వారి ద్వారా అల్లాహ్‌ను సంతోషపరచగలం అని భావించడం మహాపాపం అని హెచ్చరించబడింది. అల్లాహ్‌ను సంతృప్తిపరచటానికి విశ్వసించి, సత్కార్యాలు చేయాలి. ధన సంపదలు, ఆయుష్షు, వ్యాపారం, అభివృద్ధి మొదలైన అనేక విషయాలు కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. మరెవరి చేతుల్లో లేవు.

**15-31 వాక్యాల వ్యాఖ్యానం:** ప్రతి వ్యక్తి అక్కరగలవాడు. అల్లాహ్ (త) అక్కరలేనివాడు. విశ్వంలోని ప్రతి వస్తువు అల్లాహ్‌పైనే ఆధారపడి ఉంది. సృష్టితాలన్ని ప్రతి విషయంలోనూ అల్లాహ్‌పైనే ఆధారపడి ఉన్నాయి. అల్లాహ్ (త) ఏ విధంగానూ, ఎవరిమీద ఆధారపడి లేడు. అల్లాహ్‌కు సాటికాని, సమానులు గాని ఎవరూ లేరు. అంటే అల్లాహ్ (త) మిమ్మల్ని నాశనం చేసి మీ స్థానంలో ఇతరులను తీసుకురాగలడు. ఇది ఆయనకు ఏమాత్రం కష్టతరం కాదు.

అంటే తీర్పు దినం నాడు ఎవరూ ఎవరికీ ఎటువంటి సహాయమూ చేయలేరు. ప్రతి ఒక్కడు తన బరువును మోస్తూ ఉంటాడు. తండ్రిగానీ, కొడుకుగానీ, తల్లిగానీ, సోదరుడుగానీ, సోదరిగానీ, తమతమ సమస్యల్లో చిక్కుకొని ఉంటారు. అవిశ్వాసి ముస్లిమ్‌పై చేసిన ఉపకారాలను గుర్తుచేసి సహాయం కోరుతాడు. ఇక్కడ ప్రతి ఒక్కరికీ వేర్వేరు సమస్యలు ఉంటాయి. కాని పరలోకంలో ప్రతి ఒక్కరిదీ ఒకే సమస్య ఉంటుంది.

(తైసీరుర్రహ్మాన్)

విశ్వాసి అవిశ్వాసి సమానులు కాలేరు. పుణ్యాత్ములు పాపాత్ములు సమానం కాలేరు. అంధులు, కళ్ళు ఉన్నవారు సమానులు కాలేరు. రాత్రి పగలు సమానం కాలేవు. చీకటి వెలుగులు సమానం కాలేవు. ఎండ, నీడ సమానం కాలేవు. అదే విధంగా ముస్లిం, ముస్లిమేతరులు సమానులు కాలేరు. (అన్అమ్-221) ప్రతి వ్యక్తి ఈ విషయాల్ని గుర్తుంచుకోవాలి.

అంటే ప్రవక్త (స) బాధ్యత కేవలం దైవసందేశ ప్రచారం ఒక్కటే. విశ్వాస భాగ్యం ప్రసాదించటం అల్లాహ్ పని. అల్లాహ్ తానుకోరిన వారికి విశ్వాసభాగ్యం ప్రసాదిస్తాడు. తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. అదే విధంగా ముహమ్మద్ (స) శుభవార్త నిచ్చేవారు, హెచ్చరించేవారూను. అంటే తనను విశ్వసించే వారికి శుభవార్తలు తెలుపుతారు, పాపాత్ములలో నరకశిక్ష పట్ల దైవాగ్రహం పట్ల హెచ్చరిస్తారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

ఇందులో ప్రవక్త (స) యొక్క దైవదౌత్యం గురించి ప్రకటన ఉంది. అల్లాహ్ (త) ప్రవక్త(స)ను రుజుమార్గం, సత్యధర్మం ఇచ్చి పంపాడు. దీనిద్వారా ప్రవక్త (స) విశ్వాసులకు శుభవార్త, అవిశ్వాసులకు హెచ్చరిక చేస్తారు.

అదే విధంగా ప్రవక్త (స) మొదటి ప్రవక్త కాదు. ఈయన అంతిమ ప్రవక్త. ఇతనికి ముందు ఎంతో మంది ప్రవక్తలు ప్రభవించారు. ప్రతి జాతి వద్దకు ప్రవక్తను పంపటం జరిగింది. వచ్చిన ప్రవక్తలందరూ ప్రజలను దైవశిక్ష పట్ల హెచ్చరించారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అటువంటప్పుడు మక్కా అవిశ్వాసులు ఆశ్చర్యం ఎందుకు వ్యక్తం చేస్తున్నారు? అని ప్రశ్నించడం జరుగుతుంది.

52. మక్కా అవిశ్వాసులు మిమ్మల్ని తిరస్కరించినా, మీ సందేశాన్ని స్వీకరించాక పోయినా మీరు ఏమాత్రం పట్టించుకోకండని. ధైర్యం కోల్పోకండని, ఇది తరతరాలుగా జరుగుతూ వస్తుందని, అయితే వీరందరినీ విచారించటం జరుగుతుందని, శిక్షించటం జరుగుతుందని ప్రవక్త (స)ను ఓదార్చడం జరిగింది.

82. ఈ వాక్యం ద్వారా ధర్మజ్ఞాన ప్రాముఖ్యత విశదమవుతుంది. దైవభీతిని జనింపజేసేదే అసలైన జ్ఞానం. జ్ఞానం అనేది మానవునిలో పరికించే గుణాన్ని, ఆలోచనా శక్తిని పెంచుతుంది. ఫలితంగా దైవప్రీతి, దైవభీతి హృదయాల్లో చోటుచేసుకుంటుంది. అల్లాహ్ (త) ప్రతి వస్తువును మానవ సేవలో నియమించాడు. సర్వశక్తివంతుడైన అల్లాహ్ (త) శక్తి హీనుడైన మానవున్ని తన దయాకారుణ్యాల ద్వారా లాభం చేకూర్చుతాడు. ఏ మాత్రం అగ్రహం చెందకుండా మానవునికి హాని తలపెట్టడు.

అబూహురైరహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: ఒక వ్యక్తి ఒక కుక్కను చూశాడు. అది దాహంతో నేలను నాకుతూ ఉండేది. ఆ వ్యక్తి తన పాదరక్షను తీసి అందులో నీటిని నింపి తెచ్చి దానికి త్రాపించాడు. దాని దాహం తీరింది. అల్లాహ్‌కు అతని ఈ ఆచరణ నచ్చి అతన్ని స్వర్గంలోనికి పంపివేశాడు.

అబూహురైరహ్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: ఒక వ్యక్తి వెళ్తున్నాడు. దారిలో ఒక ముళ్ళ కొమ్మ చూసి దాన్ని దారి నుండి తొలగించాడు. అల్లాహ్‌కు ఈ పని చాలా నచ్చింది. అల్లాహ్ (త) అతన్ని క్షమించి వేశాడు. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

---

## 32-45 వాక్యాల అనువాదం:

32 తరువాత మేము మా దాసులలో నుండి మేము ఎన్నుకున్న వారినే ఈ గ్రంథానికి వారసులుగా చేశాము. ఇప్పుడు వారిలో ఒకడు తన ఆత్మకు అన్యాయం చేసుకుంటున్నాడు. మరొకడు, మధ్యస్థంగా ఉంటున్నాడు, ఇంకొకడు అల్లాహ్ అనుమతితో పుణ్యకార్యాలలో ముందడుగు వేస్తున్నాడు. ఇదే మహాఅనుగ్రహం. 33 శాశ్వతంగా ఉండే ఉద్యాన వనాలలోకి వారు ప్రవేశిస్తారు. అక్కడ వారిని సువర్ణ కంకణాలతో, ముత్యాలతో అలంకరించటం జరుగుతుంది. అక్కడ వారు పట్టు వస్త్రాలు ధరిస్తారు. 34 ఇంకా ఇలా అంటారు, "అల్లాహ్‌కు కృతజ్ఞతలు. ఆయన మా దుఃఖాన్ని తొలగించాడు. నిశ్చయంగా మా ప్రభువు క్షమించేవాడూ, విలువ నిచ్చేవాడూను. 35 ఆయన మమ్మల్ని తన అనుగ్రహం వల్ల శాశ్వత నివాస స్థలంలో నివసింపజేశాడు. ఇక ఇక్కడ మాకు ఏ కష్టమూ ఉండదు, ఏ అలసటా కలుగదు." 36 అవిశ్వాసానికి పాల్పడిన వారికి నరకాగ్ని ఉంది. వారు చనిపోవాలనే తీర్పు ఇవ్వబడదు, వారి నరక యాతనను ఏ మాత్రం తగ్గించటమూ జరుగదు. ఇలా మేము అవిశ్వాసానికి

ثُمَّ أَوْرَثْنَا الْكِتٰبَ الَّذِيْنَ
اصْطَفَيْنَا مِنْ عِبَادِنَا ۚ فَمِنْهُمْ ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ وَمِنْهُمْ
مُّقْتَصِدٌ ۚ وَمِنْهُمْ سَابِقٌ بِالْخَيْرٰتِ بِإِذْنِ اللّٰهِ ۭ ذٰلِكَ
هُوَ الْفَضْلُ الْكَبِيْرُ ۝ جَنّٰتُ عَدْنٍ يَّدْخُلُوْنَهَا
يُحَلَّوْنَ فِيْهَا مِنْ أَسَاوِرَ مِنْ ذَهَبٍ وَّلُؤْلُؤًا ۚ وَلِبَاسُهُمْ
فِيْهَا حَرِيْرٌ ۝ وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْٓ أَذْهَبَ عَنَّا
الْحَزَنَ ۭ إِنَّ رَبَّنَا لَغَفُوْرٌ شَكُوْرٌ ۝ الَّذِيْٓ أَحَلَّنَا
دَارَ الْمُقَامَةِ مِنْ فَضْلِهٖ ۚ لَا يَمَسُّنَا فِيْهَا نَصَبٌ وَّلَا
يَمَسُّنَا فِيْهَا لُغُوْبٌ ۝ وَالَّذِيْنَ كَفَرُوْا لَهُمْ نَارُ جَهَنَّمَ ۚ
لَا يُقْضٰى عَلَيْهِمْ فَيَمُوْتُوْا وَلَا يُخَفَّفُ عَنْهُمْ مِّنْ

పాల్పడే ప్రతి వ్యక్తికీ ప్రతిఫలం ఇస్తాము. 37 వారు అక్కడ పెడబొబ్బలు పెడుతూ ఇలా అంటారు, "ఓ మా ప్రభూ! మమ్మల్ని ఇక్కడ నుండి బయటకు తియ్యి, మేము పూర్వం చేసిన పాపాలకు భిన్నంగా మంచి పనులు చేయటానికి." 37 గుణపాఠం నేర్చుకోదలచిన వాడు గుణపాఠం నేర్చుకోవటానికి సరిపడిన ఆయుష్షును మేము మీకు ఇవ్వలేదా? మీ వద్దకు హెచ్చరిక చేసేవాడు కూడా వచ్చి ఉన్నాడు కదా! ఇక రుచి చూడండి (యాతనను). దుర్మార్గులకు ఇక్కడ సహాయం చేసే వాడెవ్వడూ లేడు.

38 నిస్సందేహంగా అల్లాహ్ ఆకాశాలలోనూ, భూమిలోనూ అగోచరాలలో ఉన్న ప్రతి దానిని ఎరుగును. గుండెలలో దాగివున్న రహస్యాలను సయితం ఆయన ఎరుగును. 39 మిమ్మల్ని భూమిపై ఖలీఫాలుగా చేసినవాడు ఆయనేగా! ఇక ఎవడైనా అవిశ్వాసానికి పాల్పడితే, అతని అవిశ్వాసం సంకటమై అతని మీదనే ఉంటుంది. అవిశ్వాసుల అవిశ్వాసం వారి ప్రభువు యొక్క ఆగ్రహాన్ని వారిపై అధికం చేస్తుందే తప్ప వారికి ఏ వృద్ధినీ కలిగించదు. అవిశ్వాసులకు నష్టంలో పెరుగుదల తప్ప అభివృద్ధి ఏమీ ఉండదు. 40 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "అల్లాహ్‌ను కాదని మీరు వేడుకునే మీభాగస్వాములను మీరు ఎప్పుడైనా చూశారా? వారు భూమిపై సృష్టించింది ఏమిటో నాకు చూపండి? లేక ఆకాశాలలో వారికున్న భాగస్వామ్యం ఏమిటి?" (ఒకవేళ వారు చూప లేకపోతే, ఇలా అడుగు) మేము వారికి ఏదైనా పత్రాన్ని రాసి ఇచ్చామా, దాని ఆధారంగా వారు (తమ ఈ షిర్క్ విషయంలో) స్పష్టమైన ఒక ప్రమాణం కలిగి ఉండటానికి? లేదు. అయితే ఈ దుర్మార్గులు ఒకరినొకరు కేవలం కుయుక్తులతో మోసగించుకుంటూ పోతున్నారు. 41 యధార్థమేమిటంటే ఆకాశాలనూ, భూమిని తొలగి పోకుండా ఆపి ఉంచినవాడు అల్లాహ్‌యే. ఒకవేళ అవి తొలగిపోతే, అల్లాహ్ తరువాత వాటిని నిలిపి ఉంచేవాడు మరొకడెవడూ లేడు. నిస్సందేహంగా అల్లాహ్ సహన శీలుడు, క్షమించేవాడూను. 42 ఒకవేళ హెచ్చరించే వాడు తమ వద్దకు వచ్చి ఉన్నట్లయితే, తాము ప్రపంచం లోని ప్రతి జాతికంటే మిక్కిలి సన్మార్గగాములమై ఉండే వారము అని వారు కఠోరమైన ప్రమాణాలు చేసి అంటూ ఉండే వారు. కాని హెచ్చరిక చేసేవాడు వారివద్దకు వచ్చి నప్పుడు, అతని ఆగమనం వారిలో సత్యం నుండి పలాయనాన్ని తప్ప మరి దేనినీ అధికం చేయలేక పోయింది. 43 వారు భూమిపై మరింత దురహంకారంతో తిరుగసాగారు, దుష్టపన్నాగాలు పన్నసాగారు. వాస్తవానికి దుష్ట పన్నాగాలు

عَذَابِهَا ۚ كَذٰلِكَ نَجْزِىْ كُلَّ كَفُوْرٍ ﴿٣٦﴾ وَهُمْ يَصْطَرِخُوْنَ
فِيْهَا ۚ رَبَّنَآ اَخْرِجْنَا نَعْمَلْ صَالِحًا غَيْرَ الَّذِىْ كُنَّا
نَعْمَلُ ۚ اَوَلَمْ نُعَمِّرْكُمْ مَّا يَتَذَكَّرُ فِيْهِ مَنْ تَذَكَّرَ وَ
جَآءَكُمُ النَّذِيْرُ ۚ فَذُوْقُوْا فَمَا لِلظّٰلِمِيْنَ مِنْ نَّصِيْرٍ ﴿٣٧﴾
اِنَّ اللّٰهَ عٰلِمُ غَيْبِ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ اِنَّهٗ عَلِيْمٌ
بِذَاتِ الصُّدُوْرِ ﴿٣٨﴾ هُوَ الَّذِىْ جَعَلَكُمْ خَلٰٓئِفَ فِى
الْاَرْضِ ۚ فَمَنْ كَفَرَ فَعَلَيْهِ كُفْرُهٗ ۚ وَلَا يَزِيْدُ الْكٰفِرِيْنَ
كُفْرُهُمْ عِنْدَ رَبِّهِمْ اِلَّا مَقْتًا ۚ وَلَا يَزِيْدُ الْكٰفِرِيْنَ
كُفْرُهُمْ اِلَّا خَسَارًا ﴿٣٩﴾ قُلْ اَرَءَيْتُمْ شُرَكَآءَكُمُ الَّذِيْنَ
تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ۚ اَرُوْنِىْ مَاذَا خَلَقُوْا مِنَ
الْاَرْضِ اَمْ لَهُمْ شِرْكٌ فِى السَّمٰوٰتِ ۚ اَمْ اٰتَيْنٰهُمْ كِتٰبًا
فَهُمْ عَلٰى بَيِّنَتٍ مِّنْهُ ۚ بَلْ اِنْ يَّعِدُ الظّٰلِمُوْنَ بَعْضُهُمْ
بَعْضًا اِلَّا غُرُوْرًا ﴿٤٠﴾ اِنَّ اللّٰهَ يُمْسِكُ السَّمٰوٰتِ وَالْاَرْضَ
اَنْ تَزُوْلَا ۚ وَلَئِنْ زَالَتَآ اِنْ اَمْسَكَهُمَا مِنْ اَحَدٍ مِّنْ
بَعْدِهٖ ۚ اِنَّهٗ كَانَ حَلِيْمًا غَفُوْرًا ﴿٤١﴾ وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ
اَيْمَانِهِمْ لَئِنْ جَآءَهُمْ نَذِيْرٌ لَّيَكُوْنُنَّ اَهْدٰى مِنْ اِحْدَى
الْاُمَمِ ۚ فَلَمَّا جَآءَهُمْ نَذِيْرٌ مَّا زَادَهُمْ اِلَّا نُفُوْرًا ﴿٤٢﴾
اسْتِكْبَارًا فِى الْاَرْضِ وَمَكْرَ السَّيِّئِ ۚ وَلَا يَحِيْقُ الْمَكْرُ
السَّيِّئُ اِلَّا بِاَهْلِهٖ ۚ فَهَلْ يَنْظُرُوْنَ اِلَّا سُنَّتَ الْاَوَّلِيْنَ ۚ

فَلَنْ تَجِدَ لِسُنَّتِ اللّٰهِ تَبْدِيْلًا ۚ وَلَنْ تَجِدَ لِسُنَّتِ اللّٰهِ
تَحْوِيْلًا ﴿٤٣﴾ اَوَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ
كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ وَكَانُوْٓا اَشَدَّ مِنْهُمْ
قُوَّةً ۭ وَمَا كَانَ اللّٰهُ لِيُعْجِزَهٗ مِنْ شَيْءٍ فِي السَّمٰوٰتِ وَلَا
فِي الْاَرْضِ ۭ اِنَّهٗ كَانَ عَلِيْمًا قَدِيْرًا ﴿٤٤﴾ وَلَوْ يُؤَاخِذُ
اللّٰهُ النَّاسَ بِمَا كَسَبُوْا مَا تَرَكَ عَلٰي ظَهْرِهَا مِنْ
دَاۗبَّةٍ وَّلٰكِنْ يُّؤَخِّرُهُمْ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ۚ فَاِذَا
جَاۗءَ اَجَلُهُمْ فَاِنَّ اللّٰهَ كَانَ بِعِبَادِهٖ بَصِيْرًا ﴿٤٥﴾

వాటిని పన్నే వారినే ముంచివేస్తాము. ఇక పూర్వపు జాతుల పట్ల అల్లాహ్ అవలంబించిన విధానాన్నే వారిపట్ల కూడా అవలంబించాలని వారు నిరీక్షిస్తున్నారా? అలా అయితే, నీవు అల్లాహ్ విధానంలో మార్పును ఎంతమాత్రం చూడలేవు. అల్లాహ్ సంప్ర దాయాన్ని దాని నిర్ణీత మార్గం నుండి ఏ శక్తీ మరల్చటాన్ని కూడా నీవు ఎన్నటికీ చూడ లేవు. 44 వారు భూమిపై ఎన్నడూ సంచరించి ఉండ లేదా- వారికి పూర్వం గతించిన మరియు వారికంటే అత్యంత బలవంతులైన ప్రజలు ఎదుర్కొన్న పరిణామం ఎలాంటిదో వారికి కనిపిం చేందుకు? అల్లాహ్‌ను అశక్తుడుగా చేసే వస్తువు ఏదీ ఆకాశాలలోనూ లేదు, భూమిపైనా లేదు. ఆయన సర్వమూ ఎరిగినవాడు, సర్వమూ చేయగల సమర్థుడు. 45 ఒకవేళ ఆయన ప్రజలను వారు చేసిన అకృత్యాలకు గాను పట్టుకుంటే, భూమిపై ఏ ప్రాణినీ సజీవంగా వదలిపెట్టేవాడు కాడు. కాని ఆయన వారికి ఒక నిర్ణీత కాలం వరకు గడువు ఇస్తున్నాడు. తరువాత వారి నిర్ణీత వ్యవధి పూర్తి అయి నప్పుడు, అల్లాహ్‌యే స్వయంగా తన దాసులను చూసు కుంటాడు.

---

**వాక్యాల సంబంధం:** ఇప్పుడు ఈ వాక్యాల్లో ఎలాంటి వ్యక్తులు విశ్వసిస్తారు, మరెలాంటి వ్యక్తులు తిరస్కరిస్తారు అనేది తెలుపబడింది. ఈ ప్రపంచంలో కళ్ళున్నవాళ్ళు ఉన్నారు. అంధులూ ఉన్నారు. ఈ ప్రపంచంలో సారవంతమైన నేల ఉంది. బంజరు భూమి కూడా ఉంది.

ఈ ఖుర్‌ఆన్ వెలుగు, కాంతి, వెలుతురు వంటిది. కళ్ళు ఉన్నవారు కాంతి ద్వారా లాభం పొందగలరు. వెలుగులో కేవలం కళ్ళు ఉన్నవాళ్లే చూడగలరు. అంధులు వెలుగువల్ల లాభం పొందలేరు. అదే విధంగా సారవంతమైన నేల కొంచం వర్షంపడినా పచ్చని పైరుతో రెపరెపలాడుతూ ఉంటుంది. బంజరు భూమిలో మాత్రం ఈ ప్రత్యేకత ఉండదు. ఖుర్‌ఆన్ వర్షం వంటిది. సారవంతంగా ఉన్న హృదయాలు దీనివల్ల లాభం పొందుతాయి. బంజరు భూముల్లా ఉన్న హృదయాలు ఖుర్‌ఆన్ బోధనల నుండి లాభం పొందలేరు.

**32-45 వాక్యాల వ్యాఖ్యానం:** అల్ కితాబ్ అంటే ఖుర్‌ఆన్ అని అర్థం. మొట్టమొదటి వారసులు ప్రవక్త (స) అనుచరులు. వారికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. అబూసయీద్ ఖుద్రీ ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మూడు రకాలకు చెందిన వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. మొట్టమొదటి వర్గం వారు ఎటువంటి విచారణ లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తారు. అత్యాచారులు విచారణ తర్వాత శిక్ష అనుభవించి స్వర్గంలో ప్రవేశిస్తారు. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

తీర్పుదినం నాడు అల్లాహ్ (త) వీరందరిపై తన కారుణ్యాన్ని కురిపిస్తాడు, ఇంకా అందరినీ స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారు బంగారు నగలు, ముత్యాల అభరణాలు, పట్టు వస్త్రాలు ధరిస్తారు. అందరూ కలసి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటారు. వారికి ఎటువంటి చింతన కాని, విచారంగాని ఉండదు. మా ప్రభువు క్షమించేవాడని, తగిన ప్రతిపలం ప్రసాదించేవాడని స్తుతిస్తూ ఉంటారు. అంటే వారిలోని పాపాత్ములను క్షమించి వారి పుణ్యకార్యాలు కొంచెమైనా సరే వాటిని స్వీకరించి అందరినీ స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.

అంటే పట్టు, బంగారం అంతిమ ప్రవక్త (స) యొక్క సంఘంపై నిషేధించటం జరిగింది. అయితే స్వర్గంలో వీటన్నిటినీ పొందుతారు. హుజైఫా ఇలా ఉల్లేఖిస్తున్నారు: "ప్రవక్త(స) ఇలా ప్రవచించారు: "వెండి బంగారాలను

ధరించకండి, తినకండి, పట్టువస్త్రాలు ధరించకండి. కంకణాలు ధరించకండి. ఇవి ఇహలోకంలో వీరి కోసం, పరలోకంలో మీకోసం ఉన్నాయి. (బుఖారి, ముస్లిం)

ఆ తరువాత స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే అని, ఆయన్నే తన అనుగ్రహం ద్వారా శాశ్వతంగా ఉండే స్వర్గాన్ని మనకు ప్రసాదించాడని, అక్కడ మనము ఎటువంటి అలసటకు, ఆందోళనకు గురికామని పేర్కొనడం జరిగింది.

ఆ తరువాత అవిశ్వాసుల, తిరస్కారుల విపత్కర పర్యవసానాల ప్రస్తావన పేర్కొనబడింది. అల్లాహ్‌ను, ఆయన వాక్యాలను, తీర్పుదినాన్ని తిరస్కరించేవారిని నరకంలో వేయడం జరుగుతుందని, అక్కడ వారికి చావు సంభవించదని, ఒక్క నిమిషానికైనా వారిని విడిచిపెట్టటం జరగదని, అవిధేయులకు మేము ఈ విధంగానే శిక్షిస్తామని హెచ్చరించటం జరిగింది.

37. ఈ వాక్యంలో నరకవాసులను వ్యధాభరితమైన శిక్షకు గురి చేయటం జరుగుతుందని, వారు హాహాకారాలు చేస్తూ ఏడుస్తూ, ఓ ప్రభూ మమ్మల్ని మరల భూలోకానికి పంపించు. మేము సత్కార్యాలు చేసి వస్తాం అని మొరపెట్టుకుంటారని. అప్పుడు అల్లాహ్ (త) మీకు అంత పెద్ద ఆయుష్షు ఇచ్చినా, మీరు ఆలోచించనూ లేదు. సన్మార్గాన్ని అవలంభించనూలేదు. మీ వద్దకు ప్రవక్తలను పంపాము. గ్రంథాలు అవతరింపజేశాము. కాని మీరు మీ మార్గాన్నే అనుసరించారు. ఇప్పుడు మీకు ఎటువంటి సహాయమూ లభించదు అని వారిని అసహ్యించు కుంటాడని హెచ్చరించబడింది.

అల్లాహ్ (త) తీర్పుదినం వరకు మానవులను సృష్టిస్తూ ఉంటాడు. వారిలో సంబంధాలను ఏర్పాటు చేశాడు. వారిలో ఒకరి తర్వాత మరొకరు దైవానుగ్రహాలను పొందుతూ ఉంటారు. ఇవన్నీ మానవుని ఆలోచించమని, పరికించమని సూచిస్తాయి. ఏ మానవునికి శాశ్వత జీవితం ఇవ్వబడలేదు. వీరిలో ఏకదైవారాధనను అవలంభించిన వారే, అల్లాహ్‌కు విధేయత చూపిన వారే సాఫల్యం పొందుతారు. అవిశ్వాసాన్ని అవలంభించినవారు దైవకారుణ్యానికి దూరం చేయబడతారు. ప్రపంచంలో నష్టాలకు పరలోకంలో పతనానికి గురవుతారు అని హితబోధ చేయబడింది.

ఆ తరువాత మీరు పూజిస్తున్న ఆరాధ్యులు ఈ విశ్వంలోని ఏ వస్తువునైనా సృష్టించారా? ఈ కారణంగా మీరు వారిని ఆరాధనకు అర్హులని భావించడానికి ఇలా ఎన్నటికీ జరుగలేదు.

అయితే ఈ దుర్మార్గులు ఈ విగ్రహాలు అల్లాహ్ వద్ద మన కొరకు సిఫారసు చేస్తాయని, వారి ద్వారా మనం అల్లాహ్ సాన్నిధ్యం పొందుతామని పరస్పరం మోసగించుకుంటూ ఉన్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా వారు దీనికి పాల్పడ్డారు. ఇది పరమ దుర్మార్గం.

విగ్రహాల, అసత్య ఆరాధ్యుల బలహీనతలను పేర్కొన్న తర్వాత అల్లాహ్ (త) శక్తిసామర్థ్యాలను గురించి ప్రశంసించడం జరిగింది. ఆకాశం మనపై పడినా, భూమి తన పట్టుతప్పినా జనజీవనం అస్తవ్యస్తం అయిపోతుంది. ప్రతి వస్తువు వెనుక అల్లాహ్ శక్తిసామర్థ్యాలు పనిచేస్తున్నాయి. అంతేకాక ఆ అల్లాహ్ వివేక సంపన్నుడూను, క్షమించేవాడూను అని తెలియపర్చబడింది.

45. అదే విధంగా ఇహలోకంలో మానవుడు చేసే ప్రతి పాపానికి విచారిస్తూ ఉంటే, శిక్షిస్తూ ఉంటే ఈ భూమిపై ఎవరూ బ్రతికి బట్టకట్టలేరు. అందువల్లే అల్లాహ్ (త) మానవుల విచారణ నిమిత్తం తీర్పుదినాన్ని నిర్ణయించి ఉంచాడు. ఆ సమయం రాగానే అందరినీ సమీకరిస్తాడు. ప్రతి ఒక్కరికీ వారి కర్మలకు అనుగుణంగా ప్రతిఫలం ప్రసాదిస్తాడని, శిక్షిస్తాడని హెచ్చరించబడింది. అంతేకాక ఎవరు స్వర్గానికి అర్హులో, మరెవరు నరకానికి అర్హులో అల్లాహ్‌కు బాగా తెలుసనని సెలవియ్యబడింది. (తైసీరుర్రహ్మాన్)

# సూరహ్ యాసీన్ పరిచయం

సూరహ్ యాసీన్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 183 వాక్యాలు, 5 రుకూలు ఉన్నాయి. ప్రత్యేక విషయం ఏమిటంటే ముహమ్మద్ ప్రవక్త (స) దైవదౌత్యం విషయంలో తప్ప మరే విషయంలోనూ అల్లాహ్ (త) ఖుర్ఆన్‌పై ప్రమాణం చేయలేదు. ఇలా ఆయన గౌరవార్థం చేయబడింది.

అవిశ్వాసులు ప్రవక్త(స)ను నీవు దైవప్రవక్తవు కాదు అని వ్యతిరేకించేవారు. (అర్రఅద్-43). దీన్ని ఖండిస్తూ అల్లాహ్ (త) నిస్సందేహంగా నీవు అల్లాహ్ ప్రవక్తవు అని ధృవీకరించాడు. అంతేకాక నీవు సన్మార్గంపై ఉన్నావని, ఈ ఖుర్ఆన్ అల్లాహ్ తరుపున అవతరించబడిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అల్లాహ్‌యే అధిగమించగలవాడని, దీన్ని ప్రవక్త (స) పఠించి మక్కా అవిశ్వాసులను దైవశిక్ష పట్ల హెచ్చరించాలని ఆదేశించటం జరిగింది.

విషయం ఏమిటంటే ఇస్మాయీల్ (అ) తర్వాత దైవప్రవక్తగా ఎవరినీ పంపడం జరుగలేదు. అందువల్లే వారు సృష్టికర్తల, సృష్టితాల హక్కుల్ని మరచిపోయారు. ఫలితంగా ఈర్ష్యా ద్వేషాల్లో, ఉపద్రవాల్లో నిమగ్నమయి పరలోక తిరస్కారం వంటి పాపకార్యాలకు గురిఅవుతున్నారని విశదపర్చటం జరిగింది.

---

### 1-21 వాక్యాల అనువాదం:

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1 యాసీన్. 2 వివేక వంతమైన ఖుర్ఆన్ సాక్షిగా! 3 నీవు నిశ్చయంగా దైవప్రపక్తలలోని వాడవు: 4 రుజుమార్గంలో ఉన్నావు. 5 శక్తిమంతుడూ, కరుణామయుడూ అయిన వాడు అవతరింపజేసినది; 6 నీవు ఒక జాతిని హెచ్చరించేందుకు. దాని పూర్వీకులు హెచ్చరించబడని కారణంగా అశ్రద్ధకు గురిఅయి ఉన్నారు. 7 వారిలో అనేకులు శిక్షా నిర్ణయానికి అర్హులయ్యే ఉన్నారు. కనుకనే వారు విశ్వసించటం లేదు. 8 మేము వారి మెడలలో పట్టాలు వేశాము, వాటివల్ల వారు గడ్డాల వరకు బంధించబడ్డారు. అందుకని వారు తలను ఎత్తి నిలుచున్నారు.9 మేము వారి ముందూ వెనుక గోడలను నిలబెట్టి ఉంచాము. మేము వారిని కప్పివేశాము, ఇక వారికి ఏమీ తోచదు. 10 నీవు వారిని హెచ్చరించినా, హెచ్చరించకపోయినా వారికి ఒక్కటే; వారు విశ్వసించరు. 11 నీవు హితబోధను అనుసరించేవాణ్ణి మాత్రమే, కరుణామయుడైన దేవుణ్ణి చూడకుండానే భయపడేవాణ్ణి మాత్రమే హెచ్చరించ గలవు. అతనికి క్షమాభిక్ష, గొప్ప ప్రతిఫలమూ లభిస్తాయనే శుభవార్త ఇవ్వు. 12. మేము నిశ్చయంగా మృతులను బ్రతికిస్తాము. వారు చేసే పనులన్నింటినీ మేము నమోదు చేస్తూనే ఉన్నాము. వారు తమ వెనుక విడిచి వెళ్ళిన చిహ్నాలను కూడా మేము నమోదు చేస్తూ ఉన్నాము. ప్రతి విషయాన్నీ మేము ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాసిపెట్టి ఉంచాము. 13 ఉదాహరణగా వారికి ఆ పట్టణవాసుల గాధను వినిపించు; అక్కడకు దైవప్రవక్తలు వచ్చినప్పటి


سُوْرَةُ يٰسٓ مَكِّيَّةٌ (٣٦) (٤١)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰسٓ ۝ وَالْقُرْاٰنِ الْحَكِيْمِ ۝ اِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ۝ عَلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ تَنْزِيْلَ الْعَزِيْزِ الرَّحِيْمِ ۝ لِتُنْذِرَ قَوْمًا
مَّاۤ اُنْذِرَ اٰبَآؤُهُمْ فَهُمْ غٰفِلُوْنَ ۝ لَقَدْ حَقَّ الْقَوْلُ عَلٰۤى
اَكْثَرِهِمْ فَهُمْ لَا يُؤْمِنُوْنَ ۝ اِنَّا جَعَلْنَا فِيْۤ اَعْنَاقِهِمْ اَغْلٰلًا
فَهِيَ اِلَى الْاَذْقَانِ فَهُمْ مُّقْمَحُوْنَ ۝ وَجَعَلْنَا مِنْۢ بَيْنِ
اَيْدِيْهِمْ سَدًّا وَّمِنْ خَلْفِهِمْ سَدًّا فَاَغْشَيْنٰهُمْ فَهُمْ
لَا يُبْصِرُوْنَ ۝ وَسَوَآءٌ عَلَيْهِمْ ءَاَنْذَرْتَهُمْ اَمْ لَمْ تُنْذِرْهُمْ
لَا يُؤْمِنُوْنَ ۝ اِنَّمَا تُنْذِرُ مَنِ اتَّبَعَ الذِّكْرَ وَخَشِيَ الرَّحْمٰنَ

منزل

గాధను; 14 మేము వారి వద్దకు ఇద్దరు ప్రవక్తలను పంపాము. వారు ఆ ఇద్దరినీ అసత్యవాదులుగా తిరస్కరించారు. తరువాత మేము వారికి సహాయంగా మూడో ప్రవక్తను పంపాము. వారందరూ, 'మేము నీ వద్దకు దైవప్రవక్తలుగా పంపబడ్డాము'' అని అన్నారు. 15 పట్టణ వాసులు ఇలా అన్నారు, "మీరు మాలాంటి మానవులు తప్ప మరేమీ కారు. కరుణామయుడైన దేవుడు దేనిని కూడా అవతరింపజేయలేదు, మీరు కేవలం అబద్ధం పలుకుతున్నారు." 16 దైవప్రవక్తలు ఇలా అన్నారు, "మేము నిశ్చయంగా మీవద్దకు దైవప్రవక్తలుగా పంపబడిన విషయాన్ని మా ప్రభువు ఎరుగును. 17 స్పష్టంగా సందేశాన్ని అందజేయటం తప్ప మాపై మరో బాధ్యత ఏదీ లేదు. 18 పట్టణవాసులు ఇలా అన్నారు, "మేము మిమ్మల్ని ఒక దుశ్శకునంగా పరిగణిస్తున్నాము, మీరు ఈ పనిని మానుకోకపోతే, మేము మిమ్మల్ని రాళ్లతో కొట్టి చంపేస్తాము. మీరు మా తరఫునుండి అత్యంత బాధాకరమైన శిక్షను పొందుతారు." 19 దానికి దైవ ప్రవక్తలు ఇలా అన్నారు, "మీ దుశ్శకునం స్వయంగా మీ వెంటే ఉంది. మీకు హితబోధ చేయటం వల్లనేగా మీరు ఇలా మాట్లాడుతున్నారు? అసలు విషయం, మీరు హద్దులను దాటుతున్నారు. 20 ఇంతలోనే పట్టణంలోని ఒక మారుమూల ప్రాంతం నుండి ఒక వ్యక్తి పరుగెత్తు కుంటూ వచ్చి ఇలా అన్నాడు; "నా జాతి ప్రజలారా! దైవప్రవక్తలను అనుసరించండి. 21 మీ నుండి ఏ ప్రతి ఫలమూ కోరని వారిని, సత్యమార్గంలో ఉన్న వారిని అనుసరించండి.



بِالْغَيْبِ ۚ فَبَشِّرْهُ بِمَغْفِرَةٍ وَّاَجْرٍ كَرِيْمٍ ﴿١١﴾ اِنَّا نَحْنُ نُحْيِ
الْمَوْتٰى وَنَكْتُبُ مَا قَدَّمُوْا وَاٰثَارَهُمْ ۗ وَكُلَّ شَيْءٍ اَحْصَيْنٰهُ
فِيْٓ اِمَامٍ مُّبِيْنٍ ﴿١٢﴾ وَاضْرِبْ لَهُمْ مَّثَلًا اَصْحٰبَ الْقَرْيَةِ ۘ
اِذْ جَآءَهَا الْمُرْسَلُوْنَ ﴿١٣﴾ اِذْ اَرْسَلْنَآ اِلَيْهِمُ اثْنَيْنِ
فَكَذَّبُوْهُمَا فَعَزَّزْنَا بِثَالِثٍ فَقَالُوْٓا اِنَّآ اِلَيْكُمْ مُّرْسَلُوْنَ ﴿١٤﴾
قَالُوْا مَآ اَنْتُمْ اِلَّا بَشَرٌ مِّثْلُنَا ۙ وَمَآ اَنْزَلَ الرَّحْمٰنُ مِنْ
شَيْءٍ ۙ اِنْ اَنْتُمْ اِلَّا تَكْذِبُوْنَ ﴿١٥﴾ قَالُوْا رَبُّنَا يَعْلَمُ
اِنَّآ اِلَيْكُمْ لَمُرْسَلُوْنَ ﴿١٦﴾ وَمَا عَلَيْنَآ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ﴿١٧﴾
قَالُوْٓا اِنَّا تَطَيَّرْنَا بِكُمْ ۚ لَئِنْ لَّمْ تَنْتَهُوْا لَنَرْجُمَنَّكُمْ وَ
لَيَمَسَّنَّكُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ﴿١٨﴾ قَالُوْا طَآئِرُكُمْ مَّعَكُمْ ۭ
اَئِنْ ذُكِّرْتُمْ ۭ بَلْ اَنْتُمْ قَوْمٌ مُّسْرِفُوْنَ ﴿١٩﴾ وَجَآءَ مِنْ
اَقْصَا الْمَدِيْنَةِ رَجُلٌ يَّسْعٰى قَالَ يٰقَوْمِ اتَّبِعُوا الْمُرْسَلِيْنَ ﴿٢٠﴾
اتَّبِعُوْا مَنْ لَّا يَسْئَلُكُمْ اَجْرًا وَّهُمْ مُّهْتَدُوْنَ ﴿٢١﴾

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని ధృవీకరించబడింది. అందుకు వివేకపూరితమైన ఈ ఖుర్‌ఆన్ సాక్ష్యం అని స్పష్టపరచబడింది. ఏ మానవుడూ ఇలాంటి ఖుర్‌ఆన్‌ని తీసుకురాలేడు. ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథం అని, దీన్ని బోధిస్తున్నవారు అల్లాహ్ ప్రవక్త అని ధృవీకరించబడింది. ఏమరుపాటుకు గురైన వారిని మేల్కొల్పాలని, అవిశ్వాసానికి, పాపాలకు గురయిన వారిని హెచ్చరించాలని ఈ ఖుర్‌ఆన్ అవతరించ బడింది. విగ్రహారాధన నుండి, పాపాల నుండి పశ్చాత్తాపం చెంది, విశ్వసించి సత్కార్యాలు చేయాలని సలహా ఇవ్వబడింది. ఖురైష్ ప్రజలు గుణపాఠం నేర్చుకోవటానికి ఒక పట్టణవాసుల గాధను పేర్కొనటం జరిగింది. ఈ పట్టణవాసుల వైపు అల్లాహ్ (త) ఇద్దరు ప్రవక్తలను పంపాడు. అక్కడి ప్రజలు వారి మాట వినలేదు. అప్పుడు వారిద్దరినీ సమర్థించటానికి ఒక మూడవ వ్యక్తిని అల్లాహ్ (త) ఉద్భవింపజేశాడు. కాని ఆ ప్రజలు అతని మాటలను కూడా పట్టించుకోలేదు. ఈ ప్రజలను హెచ్చరించటానికి బహిర్గతం అయిన సూచనలను ప్రవక్తల అపశకునాలుగా పేర్కొన్నారు. ఈ నేరానికి వారిపై రాళ్ళు రువ్వడం జరుగుతుందని, చివరికి అల్లాహ్ (త) దైవశిక్ష ద్వారా వారినీ, వారి పట్టణాన్ని సర్వనాశనం చేయబడిందని పేర్కొనడం జరిగింది.

**1-21 వాక్యాల వ్యాఖ్యానం:** సూరహ్ యాసీన్ గురించి ధార్మిక వేత్తల్లో బేధాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు యాసీన్ అంటే ఓ మానవుడా! అని భావిస్తున్నారు. సయీద్ బిన్ జుబైర్ మొదలైన వారు ఇది ప్రవక్త (స) పేర్లలో ఒక పేరని భావిస్తున్నారు. అంటే ఓ యాసీన్! నిస్సందేహంగా నీవు దైవప్రవక్తలలో ఒకడవు. అయితే అబూబకర్

దీని అర్థం మానవుల నాయకుడుగా భావిస్తున్నారు. దీని తరువాత అల్లాహ్ (త) ఖుర్‌ఆన్‌పై ప్రమాణం చేశాడు.

**నఖ్ఖాష్ అభిప్రాయం:** "అల్లాహ్ (త) ముహమ్మద్(స) దైవదౌత్యాన్ని గురించి తప్ప మరెవరి దైవదౌత్యాన్ని గురించి కూడా ఖుర్‌ఆన్‌పై ప్రమాణం చేయలేదు" ఇలా ప్రవక్త (స) గౌరవార్థం చేయబడింది.

అవిశ్వాసులు ప్రవక్త (స)ను నీవు దైవప్రవక్తవు కావు అని వ్యతిరేకించేవారు. దీన్ని గురించి సూరే రఅద్ 34వ వాక్యంలో పేర్కొనడం జరిగింది. అయితే అల్లాహ్ (త) దీన్ని ఖండించాడు. (తైసీరుర్రహ్మాన్)

జాతి అంటే అరబ్బులు అని అర్థం. అంటే వారిలో ఇంతకు ముందు ప్రవక్తగాని, సందేశహరుడుగానీ రాలేదు. అరబ్బులకు అంటే ఇతరులకు వర్తించదు అని అర్థం కాదు.

అంటే చాలా మంది విశ్వసించరు, దీని అర్థం చాలా మంది నరకానికి పోతారు. అంటే వారు విశ్వసించరని అల్లాహ్(త) తన గ్రంథంలో రాసి ఉంచాడు. అందువల్ల వారు ఇప్పుడు అల్లాహ్‌నూ విశ్వసించనూ లేరు. ఆయన ప్రవక్తలను ధృవీకరించనూ లేరు. అంటే పుట్టుకతోనే దురదృష్టాన్ని కలిగి ఉన్నవారికి సన్మార్గం లభించటం సాధ్యం కాదు.

9- అంటే మేము వారికి నలువైపుల నుండి గోడలను నిర్మించాము. అందువల్ల వారు సత్యాన్ని చూడలేక అనుమానాలకు, అపార్థాలకు గురిఅవుతూ, తచ్చాడుతున్నారు. వారి కళ్ళపై తెరలు క్రమ్ముకున్నాయి. మరి వారు సన్మార్గం ఎలా పొందగలరు? దాన్నుండి ఎలా లాభం పొందగలరు?

ముహమ్మద్ (స) కనబడితే నేను ఇలా చేస్తాను, అలా చేస్తాను అని అబూజహల్ పలికేవాడు. అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. అల్లాహ్ మహిమ వల్ల ముహమ్మద్ (స) వారికి కనిపించేవారుకాదు. అబూజహల్ ముహమ్మద్ (స) ఎక్కడున్నారు, ఎలావున్నారు అని అడుగుతూ తిరిగేవాడు. (ఇబ్నెజరీర్)

10- వారు అవిశ్వాసాన్ని ఎన్నుకున్నారు, గనుక వారి హృదయాలపై అల్లాహ్ (త) ముద్రవేశాడు. ఇప్పుడు హితబోధలు, సలహాలు వారిని ప్రభావితం చేయలేవు. వారిని హెచ్చరించడం, హెచ్చరించకపోవడం రెండు సమానమే. (యూనుస్-69,79ని చూడండి). (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

అంటే చాలా కాలం ప్రభావం చూపే కర్మలు.

అబూ సయీద్ ఖుద్రీ ఉల్లేఖన: "సల్మా కుమారుడు మదీనాలోని ఒక వీధిలో ఉండేవారు. ఆ తరువాత అతను మస్జిదుకి దగ్గరగా వెళదామని నిర్ణయించుకున్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఆయన్ను ఉద్దేశించి ప్రవక్త (స) నీ అడుగుజాడలు కూడా వ్రాయబడుతున్నాయి. అందువల్ల నువ్వు మస్జిద్‌కి దగ్గరగా నివాసముండనవసరం లేదు" అని అన్నారు. (తిర్మిజీ)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "మనిషి మరణించటంతోనే అతని ఆచరణ అంతమవుతుంది. కాని మూడు రకాల పుణ్యాలు పొందుతూ ఉంటాడు. ప్రజలకు ఉపయోగపడుతుండే సత్కార్యాలు, ఉపయోగపడే జ్ఞానం, అతని గురించి ప్రార్థించే ఉత్తమ సంతానం. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

ఈ అవిశ్వాసులకు పూర్వీకుల గాథలను వినిపించమని, వాటి ద్వారా గుణపాఠం నేర్చుకుంటారని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. వారు తమ ప్రవక్తలను తిరస్కరించారని, ఫలితంగా దైవశిక్షకు గురయ్యారని హెచ్చరించబడింది.

41- అంటే మొదట మేము ఇద్దరు ప్రవక్తలను పంపాము. కాని ప్రజలు వారిని ధిక్కరించారు. ఆ తరువాత మేము మూడవ ప్రవక్తనూ పంపి వారిని సమర్థించాము. కాని ఆ అవిశ్వాసులు మీరు మాలాంటి మానవులే కదా! మరి మిమ్మల్నే ఎందుకు ప్రవక్తలుగా ఎన్నుకోవటం జరిగింది. మీపై దైవవాణి అవతరిస్తే, మరి

మాపై కూడా దైవవాణి అవతరించాలి. మీరు దైవప్రవక్తలే అయితే మీరు దైవదూతలు అయి ఉండాలి. మానవులు కాకూడదు అని అడ్డు ప్రశ్నలు వేస్తూ తిరస్కారానికి దిగారు. అయితే తిరస్కరించిన అనేక జాతులు ఇలాంటి వ్యర్థ ప్రశ్నలే వేసేవారు. (తగాబూన్-6ని చూడండి.)

దైవప్రవక్తలు స్పష్టమైన నిదర్శనాలు, సూచనలు తీసుకొని వచ్చేవారు. కాని అవిశ్వాసులు ఈ సామాన్య మానవుడు మాకు మార్గం చూపుతాడా? అని ఎగతాళి చేసేవారు. ప్రజలు వారి దైవదౌత్యంపై ఆశ్చర్యం వ్యక్తం చేసేవారు. చివరికి తిరస్కరించారు.

**ప్రవక్తల సమాధానం:** మీ అపశకునం మీవైపునకే త్రిప్పికొట్టటం జరుగుతుందని ప్రవక్తలు సమాధానం ఇచ్చారు. అల్‌ఆరాఫ్:131ని చూడండి. గుర్తుంచుకోండి! వారి అపశకునం అల్లాహ్ వద్దనే ఉంది. నమ్ల్-74ని చూడండి. ఇంకా ఇలా అన్నారు: "మేము మీకు హితబోధ చేశాము. దైవసందేశాన్ని అందజేశాము. దానికి ప్రతిఫలంగా మీరు ఇలాంటి మాటలు పలికారు. మమ్మల్ని హెచ్చరించారు. మేము మిమ్మల్ని హితబోధ చేస్తుంటే మీరు మమ్మల్ని అపశకునంగా భావిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. మీరు అల్లాహ్ హద్దులను అతిక్రమిస్తున్నారు, అన్యాయంగా ప్రవర్తిస్తున్నారు అని ప్రవక్తలు సమాధానం ఇచ్చారు.

☆ ☆ ☆